తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 192, పేజీలు : 10+4 వెల : 6.50





బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రాల ఎన్నికలపై ప్రచురించిన ప్రత్యేక సంచికను విడుదల చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తదితరులు

# నితీష్ ప్రమాణం

≫ కుటుంబసభ్యులు మొత్తం హాజరయ్యారు. ప్రమాణస్వీకారంచేసిన తర్వాత నితీష్‌కుమార్ మీడియాతోమాట్లాడుతూ 2024 ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిగా కొనసాగనని ప్రకటించారు. ఏంజరుగుతుందన్నది చెప్పలేనుకానీ 2024లో మాత్రం తాను సిఎంగా కొనసాగనని కుమార్ చెప్పారు. దీన్నిబట్టిచూస్తే నితీష్‌కుమార్ జాతీయ రాజకీయాలల్లోకి వెళతారని తెలుస్తోంది. 2014లో ప్రధానిమోడీ ప్రధాని అయ్యారని, 2024లో ఆయన ప్రధాని అవుతారా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. 2024లో తాను ప్రధాని అభ్యర్థిని కానేకాబోనని విపక్ష పార్టీలన్నీ ముందు ఐక్యంకావాలని కుమార్ చెప్పారు. నాటిప్రధాని వాజ్‌పాయి తమపట్ల అవ్యాజ్యమైన ప్రేమను చూపించారని తమకిచ్చిన గౌరవాన్ని ఎప్పుడూ విస్మరించలేమని ఆపరిస్థితి ఇపుడు పూర్తిగా మారిపోయిందనిఅ ఆన్నారు. బిజెపిచేసిన తప్పులేమిటని ప్రశ్నించినమీడియాతో నితీష్ మాట్లాడుతూ మీందరికీ ఏంజరిగిందో కూడా తెలుసునని, మీతో నెలన్నరరోజులుగా పరిస్థితిపై మాట్లాడలేదని మా పార్టీనాయకులు ఏంజరిగిందన్నది మీకు చెపుతారని ఆయన అన్నారు. 2020లో తాను ముఖ్యమంత్రి కావాలనికోరుకోలేదని, అన్నివైపులనుంచి ఒత్తిడి రావడంతోనే అంగీకరించానని చెప్పారు. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియుకు 70స్థానాలు వచ్చాయని, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 43స్థానాలు మాత్రమే వచ్చాయని అన్నారు. మా పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపితో తెగతెంపులుచేసుకోవాలని కోరారని వారి నిర్ణయంతోనే వెళ్లానని చెప్పారు. అంతకుముందు ప్రమాణస్వీకారంచేసే సమయంలో తేజస్వి యాదవ్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పాదాలను తాకి ఆయన ఆశీస్సులుకోరారు. గతంలో జరిగిన అన్ని అంశాలను క్షమించేసామని, 2017లో నితీష్ అనుసరించిన వైఖరిపై ఆమె స్పందిస్తూ చెప్పారు. ఇదిలా ఉంటే బిజెపని నాయకులుకేంద్ర కార్యాలయంలో బుధవారం ధర్నాకు దిగారు. నితీష్‌కుమార్ పార్టీకి నమ్మకద్రోహంచేసారని బిజెపి ఆయన్ను ఐదుసార్లు ముఖ్యమంత్రిచేసిందని, ఇపుడు ద్రోహంచేసారని పేర్కొంటూ నిరసన నినాదాలుచేసారు. బీహార్‌ప్రజలు రానున్నరోజుల్లో ఆయనకు గుణపాఠం చెపుతారని సీనియర్ బిజెపి నేత రాజ్యసభ ఎంపి సుశీల్‌కుమార్‌మోడీ అన్నారు. మోడీ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు అత్యంత సన్నిహితునిగా మెలిగారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్నపుడు ఆయన డిప్యూటి సిఎంగా పనిచేసారు. ఇక కొత్తకేబినెట్‌లో డిప్యూటి సిఎంతోపాటు లల్లూప్రసాద్‌యాదవ్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్‌యాదవ్‌కూడా కేబినెట్‌లో ఉంటారు. మొత్తం 16 మంది మంత్రులతోకేబినెట్‌ను ఏర్పాటుచేస్తారని సమాచారం. ఇతర పార్టీ నాయకులు అలోక్‌మెహతా, లలిత్‌యాదవ్, అనితాదేవి, కుమార్ సర్వజిత్, భాయి బీరేంద్ర, సురేంద్రరామ్, వీణాసింగ్ వంటివారు కూడా మంత్రిపదవులు దక్కించుకోవచ్చని ప్రచారంజరుగుతోంది. జెడియునుంచి 13 మంది నాయకులు కేబినెట్‌లోప్రమాణంచేస్తారని అంచనా. విజయ్‌చౌదరి, అశోక్‌చౌదరి, బిజేంద్ర యాదవ్, సంజయ్‌ఝా, ఉపేంద్రకుష్వాహా, శ్రావణ్‌కుమార్; జమాఖాన్‌లే ఉంటారని అంచనా. ఇక మిత్రపక్షం కాంగ్రెస్‌నుంచి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు మదన్‌మోహన్‌ఝా, అజిత్‌వర్మ, షకీల్ అహ్మద్‌ఖాన్, రాజేష్‌కుమార్‌రామ్‌లు మంత్రులుగా రావచ్చని అంచనా. హిందూస్థానీ అవామ్‌మోర్చానుంచి సంతోష్‌కుమార్ మాంఝి, మాజీ సిఎం జితన్‌రామ్ మాంజిలు కూడా మంత్రిపదవులు ఆశిస్తున్నవారిలో ఉన్నారు. ఇక సిపిఎం పార్టీ కూడా కొత్తప్రభుత్వాన్ని బయటినుంచి మద్దతివ్వాలనినిర్ణయించింది.

## హైదరాబాద్ ఇడి అదనపు డైరక్టర్‌గా దినేష్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ విభాగం అదనపు డైరక్టర్‌గా పరుచూరి దినేష్ నియమితుల య్యారు. తెలంగాణ, ఎపి పరిధితో కూడిన హైదరాబాద్ ఈడీ జోన్‌కు దినేష్ ఇకముందు నేతృత్వం వహిస్తారు. 2009 ఐఆర్‌ఎస్ బ్యాచ్‌కు చెందిన దినేష్ గత నెల 31వ తేదీన డిప్యూటేషన్‌పై ఈడీలో చేరారు. అంతకు ముందు ఆయన ఆదాయపు పన్ను శాఖ, ఎపి ట్రాన్స్‌కోలో కొంతకాలం పనిచేశారు. పనాజి రాయ్‌పూర్ జోన్‌లకు కూడా దినేష్ ఇంఛార్జిగా వ్యవహరిస్తారు. ప్రస్తుతం ముంబాయి రెండవ జోన్ జెడిగా వున్న యోగేష్ శర్మ ఢిల్లీలోని ఈడీ ప్రధానకార్యాయంలో ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు హైదరాబాద్ ఈడీ అదనపు డైరక్టర్‌గావున్న అభిషేక్ గోయల్ ముంబయి 2వ జోన్ జెడిగా నియమితులయ్యారు.

## రెగ్యులర్ బెయిలు

≫ ఈ బెయిలును పొడిగిస్తూ వచ్చింది. అయితే ఈ బెయిలును సుప్రీంకోర్టు తాజాగా రెగ్యులర్ బెయిలుగా మార్చింది. అయితే ఇదే సందర్భంగా వరవరరావుకు సుప్రీం కోర్టు కొన్ని షరతులను విధించింది. కోరేగావ్ కేసును విచారిస్తున్న ట్రయల్ కోర్టు అధికార పరిధిలోని ప్రాంతం నుంచి వెలుపలకు వెళ్లకూడదని, ఈ స్వేచ్ఛను దుర్వినియోగం చేయరాదని ఆదేశించింది. దీంతో పాటు కేసు విచారణను ప్రభావితం చేయరాదని, సాక్షులతో ఎలాంటి సంప్రదింపులు చేయ రాదని ఆదేశించింది. వరవరరావు వయస్సు 82 ఏళ్లు అవడం, అనారోగ్య సమస్యలు వుండడంతో వైద్య పరమైన కారణాల మేరకు ఈ బెయిలును మంజూరు చేస్తున్న ట్లు సుప్రీంకోర్టు పేర్కొంది. కాగా చికిత్సకు సంబంధించిన వివరాలను ఎన్ఐఎ అధికారులకు తెలియచేయాలని వరవరరావును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అంతకు ముందు రెగ్యులర్ బెయిలు కోసం వరవరరావు దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం సుదీర్ఘంగా విచారించింది. అనారోగ్య కారణాల వల్ల తనకు శాశ్వత బెయిలు ఇవ్వాలని వరవరరావు కోరగా ఇందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది అడ్డుకున్నారు. ఇరువర్గాల వాదనలు సుదీర్ఘంగా సాగిన తరువాత జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ సుధాంశు దులియాతో కూడిన ధర్మాసనం వరవరరావుకు రెగ్యులర్ బెయిలును మంజూరు చేయడంతో పాటు కేసు విచారణకు పూర్తిగా సహకరిం చాలని కోరింది.

## విధుల్లోకి ఫీల్డ్ అసిస్టెంట్లు

≫ విధుల్లోకి తీసుకోవాలంటూ చాలా రకాల ప్రయత్నాలు చేశారు. స్థానిక నేతల నుంచి మంత్రుల వరకు విజ్ఞప్తులు, వినతి పత్రాలు అందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ మంత్రి ఎర్రబెల్లి ఎర్రబెల్లి దయాకర్‌రావును సైతం పలుసార్లు కోరారు. ఈ విషయాలను మంత్రి సిఎం దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ విషయంలో అసెంబ్లీలో సైతం హామి ఇచ్చారు. ప్రభుత్వ నిబంధన ప్రకారంచేస్తామని హామి ఇవ్వడంతో పాటు అనవసర ఆందోళనలు చేయమని లిఃత పూర్వక హామి ఇచ్చారు. సిఎం దృష్టికి తీసుకుని వెళ్లడంతో సానుకూలంగా స్పందన వచ్చింది. దీంతో వారిని తిరిగి విధుల్లోకి రానున్నారు. కాగా 28నెలల కాలానికి సంబంధించిన జీతంపరిస్థితి విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. 28నెలల కాలంలో చాలా మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల మానసిక ఒత్తిడి తట్టుకోలేక మరణించారు. అయితే మరణించిన కుటుంబాల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇస్తారా? ఇవ్వరా అన్న విషయంలో స్పష్టత లేదు. ప్రధానంగా ఆందోళన సమయంలో ఆర్థికంగా చితికిపోయిన వారి విషయంలో ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది.

## బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జిగా సునీల్ బన్సాల్

≫ నేపథ్యంలో ఇప్పటికే బిజెపి ఆపరేషన్ ఆకర్ష్‌ను చేపట్టింది. ఆ నియోయజకవర్గంలో ఈనెల 21న నిర్వహించ తలపెట్టిన కేంద్ర మంత్రి అమిత్ షా బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రముఖుల చేరిక ద్వారా మరింత జోష్ పెంచాలని భావిస్తుంది. అందులో భాగంగానే టిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు చెందిన పలువురు సీనియర్ నేతలు, సినీ ప్రముఖులు, రిటైర్డ్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. కాగా ప్రస్తుత తరుణ్‌చుగ్ స్థానంలో రాష్ట్రానికి ఇంచార్జ్‌గా వస్తున్న సునీల్ బన్సాల్ హోంమంత్రి అమిత్ షాకు రైట్ హ్యాండ్‌గా వ్యవహరిస్తున్నారు. సునిల్ బన్సాల్ ప్రధాన కార్యదర్శి హోదాలో కొనసాగుతుండగా, ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శి పదోన్నతి ఇచ్చారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న బిజెపి తెలంగాణలో పట్టు పెంచుకోవడంపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే అధినాయకత్వం సునిల్‌కు బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలుస్తుంది. 1969 సెప్టెంబరు 20న రాజస్థాన్‌లో జన్మించిన సునీల్, ఏబివిపి నాయకుడిగా ప్రస్థానం మొదలు పెట్టారు. ఆ తరువాత ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా వ్యవహరించారు. 2010 నుంచి 2014 వరకు యూత్ ఎగ్జెన్స్ట్ కరప్షన్ నేషనల్ కన్వీనర్‌గా పనిచేశారు.

## మునుగోడు ముసలం

≫ తీసుకుంటారా? అంటూ మాట్లాడిన మాటలు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ ఆడియోపై సైతం ఆమె వివరణ ఇచ్చారు. కార్యకర్తలకు ధైర్యం చెప్పేందుకు అలా చెప్పానని, ఎవరినీ కించపరిచేలా మాట్లాడలేదన్నారు. ఇదంతా ప్రత్యర్థుల కుట్ర అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహంపై బుధవారం గాంధీభవన్‌లో కీలక నేతల సమావేశం నిర్వహించారు. ఏఐసిసి కార్యదర్శి బోజురాజు అధ్యక్షతన సమావేశం జరగగా పలువురు సీనియర్ నేతలు హాజరు అయ్యారు. ఈ భేటిలో మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి అంశాలు, అభ్యర్థి, అనుసరిం చాల్సి వ్యూహాలను చర్చించారు. అనంతరం మునుగోడు ఆశావాహులతో సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా కలికట్టుగా పనిచేసి అభ్యర్థి గెలుపుకోసం తీవ్రంగా కృషి చేయాలంటూ నేతలకు బోసురాజు సూచించారు. ఈనెల 16 నుంచి 20వ తేది వరకు మునుగోడులో మండలాల వారీగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమావేశాలు నిర్వహిస్తారని, ఈ సమావేశాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని బోసురాజు ఆశావాహులను ఆదేశించారు. మునుగోడు టికెట్ ఆశిస్తున్న నాయకులు పిలిచి అన్ని విషయాలపై ఆరా తీశామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా అందరు కలిసి పనిచేయాలన్నారు. ఏఐసిసి నేతలతో మరోసారి సమావేశం ఉంటుందన్నారు. అందరితో చర్చించి, సర్వేల ఆధారంగానే టికెట్ కేటాయింపులు ఉంటాయన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు కీలక నేతలతో గురువారం గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదంతా ఒకవైపు అయితే బుధవారం రాష్ట్రానికి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారల ఇంచార్జ్ మణికం ఠాగూర్ సాయంత్రం పలువురు నేతలతో చర్చించారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థి ఎంపికతో పలు అంశాలపై నగరంలో ఒక హోటల్‌లో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ సమావేశం నిర్వహించారు. అక్కడికే చల్లమల్ల కృష్ణారెడ్డి పిలిచినట్లు తెలిసింది. ఏఐసిసి సెక్రటరీతో పాటు మరికొంత మంది నేతలు సైతం అక్కడే ఉన్నట్లు సమాచారం. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ నేతలు ఆచితూచి అడుగువేయకపోతే మరోసారి హుజురాబాద్ సీన్ రిపీట్ అవుతుందని నేతలే బహిరంగంగా వ్యాఖ్యానించుకుంటున్నారు.



బుధవారం భద్రాచాలం వద్ద గోదావరి వరదను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అనుదీప్

## కట్టలు దాటిన కృష్ణ, గోదావరి

≫ చెందిన కూనవరం, చింతూరు, వి.ఆర్.పురం, వరద ప్రభావిత ప్రాంతాల నుండి అనేక మంది పుట్టిన ఊరిని, బంధాలను తెంచ్చుకుని భద్రాచలం డివిజన్‌లోని వివిధ మండలాలలో తలదాచుకుంటున్నారు. అయితే సీడబ్ల్యూసీ అధికారులు నేడు ఉదయానికి 55 అడుగులకు చేరుకుంటుందని ప్రకటించడంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి వరద 55 నుండి 60 అడుగుల వరకు రావచ్చనే సమాచారంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జిల్లా మరియు డివిజన్ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ .. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, గోదావరి ముంపుకు గురయ్యే ప్రతి గ్రామంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ముంపు గ్రామాల్లో మైకుల ద్వారా హెచ్చరిక సందేశాలు జారీ చేయాలని తెలిపారు. అవసరమైతే వరద ముంపుకు గురయ్యే గ్రామాలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి సర్వం సిద్ధంగా ఉండాలని, పునరావాస కేంద్రాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఏ చిన్న, పెద్ద యేరులను దాటకుండా గస్తీ నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. పీహెచ్‌సీలలో అత్యవసర మందులను సిద్దంగా ఉంచాలని, ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితులు ఎదురైనా వైద్యపరంగా సిద్ధంగా ఉండాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. గత వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సమర్ధవంతంగా ముంపు ప్రాంత అధికారులందరూ సమర్ధంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఏఎస్పీ రోహిత్‌రాజ్‌లతో కలిసి గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించి అధికారులకు అనేక సూచనలను చేశారు.

## శ్రీశైలంలో వరద ఉధృతి

≫ జలశయం ఇంజనీర్లు అప్రమత్తంతో క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచి 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒక్కొక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 2,77,540 క్యూసెక్కుల నీటిని సాగర్ జలశయంకు తరలిస్తున్నారు. కాగా శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో రిజర్వయర్ నీటితో తోనికిసులాడుతుంది. అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది. ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి స్పిల్ వే ద్వారా 1,91,179 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 29,964 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 1,56,766 క్యూసెక్కుల నీరు, మొత్తం 3,77,909 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ బుదువారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.9572 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,091 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

## 13న ఎంసెట్ ఫలితాలు!

≫ఇంజనీరింగ్, అగ్రికల్చర్ పరీక్షలకు సంబంధించి ప్రాథమిక కీని ప్రకటించిన అనంతరం అభ్యంతరాలను స్వీకరించిన ఎంసెట్ కమిటటీ తుది ఫలితాలను సిద్ధం చేసింది. అయితే వాటిని విశ్లేషించుకొని.. ఫలితాలను ప్రకటించడానికి నేడు జరిగే ఎంసెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఫలితాల వెల్లడి తేదిలను కూడా నిర్ణయించే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

**11-8-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష

చతుర్దశి ఉ.9-40

ఉత్తరాషాఢ ఉ.6-43; త.శ్రవణం తె.5-09

వర్జ్యం ఉ.10-27 ల 11-56

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని బంధువుల రాక ఆనందదాయకం.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. స్వగృహ కోరిక తీరుతుంది.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కన్య:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల విషయంలో జాగ్రత్త.

**తుల:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. వాహన యోగం.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**ధనుస్సు:** దంపతుల మధ్య మనస్పర్థలు. సామాన్య ధన లాభం. ప్రయాణం వాయిదా.

**మకరం:** అనుకోని ధన లాభ సూచనలున్నాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రాష్ట్రంలో తాజా కేసులు 605

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 605 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,27,383 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 38,031 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,68,81,488 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,18,552 మంది కోలుకోగా (98.93శాతం)గా ఏంది. బుధవారం 992 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 4720కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 231 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఇక ర్యాంక్‌లు

≫ కర్తవ్యాలను కూడా సమావేశంలో ఆమోదింప చేసుకున్నట్టు తెలిసింది. ఇకపై కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌ను ప్రతి 3 నెలలకు ఒకసారి నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావుతోపాటు వివిధ యూనివర్సిటీల వీసీలు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది. యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ(పరిశోధనలు) చేసే విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం కోసం అలాగే అవగాహన పెంచడం కోసం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ప్రత్యేకంగా రీసెర్చ్ సెల్‌ను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది. దీంతోపాటు ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలు తమ కాలేజీల్లో ఉన్న కోర్సులను మార్పు చేసుకోవడానికి నేరుగా ఉన్నత విద్యా మండలి కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకునే వారు. ఇకపై నేరుగా ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఇకపై ఎవరు ఉన్నత విద్యా మండలికి రావలసిన అవసరం లేకుండానే ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి.. అనుమతులు కూడా ఆన్‌లైన్‌లోనే ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని కౌన్సిల్ మీటింగ్‌లో నిర్ణయించారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 927681
2nd Prize Rs.7000/- 77932
3rd Prize Rs.3500/-
06254 10697 12829 29882 38640
49535 56309 59426 76379 91720
4th Prize Rs.200/-
0555 0988 2511 2702 3945 5031 7017
7445 7492 9391
5th Prize Rs.100/-
0374 1474 2057 2323 2402 5678 7675
8748 9053 9423
6th Prize Rs.50/-
0058 1333 3154 4818 6121 7487 9062
0092 1534 3206 4880 6202 7789 9080
0130 1556 3556 5019 6206 7867 9141
0203 1725 3582 5022 6401 7997 9164
0356 1964 3616 5124 6417 8001 9278
0370 2015 3802 5183 6427 8038 9299
0518 2138 3851 5240 6581 8312 9436
0566 2417 3913 5362 6655 8542 9534
0706 2489 4226 5425 6739 8543 9573
0713 2570 4242 5696 6775 8554 9974
0827 2639 4330 5714 6812 8668
0933 2827 4371 5893 6965 8683
1022 2955 4393 5909 7000 8716
1089 3044 4565 6083 7204 8921
1240 3111 4606 6120 7460 9058

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 137592
2nd Prize Rs.7000/- 18233
3rd Prize Rs.3500/-
00935 04484 04567 20729 23893
36435 37930 41124 70020 76605
4th Prize Rs.200/-
0134 0331 0557 2059 3765 5818 8143
8832 9493 9562
5th Prize Rs.100/-
0488 2483 2618 3647 4451 5374 5811
6300 6615 9106
6th Prize Rs.50/-
0030 1234 3498 4490 5906 7234 8881
0106 1371 3579 4577 5937 7260 8895
0156 1423 3620 4599 5974 7264 9024
0451 1586 3817 4643 6093 7339 9145
0519 1730 3841 4813 6139 7556 9369
0601 1842 3977 4854 6182 7608 9503
0604 2113 4110 4871 6224 7664 9672
0708 2516 4145 5041 6230 7688 9731
0765 2636 4213 5078 6314 7696 9755
0775 2718 4300 5098 6561 8046 9927
0918 2912 4370 5298 6623 8192
0931 3007 4379 5325 6786 8358
1145 3107 4381 5518 6940 8604
1150 3258 4406 5538 6941 8641
1169 3340 4454 5846 7200 8827

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 328932
2nd Prize Rs.7000/- 95200
3rd Prize Rs.3500/-
08759 17742 26374 29480 37641
40086 87438 92104 97225 98203
4th Prize Rs.200/-
0331 1072 1093 1252 2189 2292 2423
4751 5273 6465
5th Prize Rs.100/-
2649 4098 4227 4977 5197 5198 6961
7064 8139 8450
6th Prize Rs.50/-
0103 1690 2746 4473 5748 7715 8452
0135 1724 2781 4505 5756 7732 8706
0175 1800 2805 4567 5978 7848 8824
0290 1818 2900 4583 6224 7873 8878
0297 1941 3341 4670 6313 7899 9013
0386 1955 3441 4755 6371 7956 9014
0388 1957 3629 4772 6528 7995 9044
0531 2155 3839 4980 7158 8034 9220
0787 2171 3846 5100 7210 8087 9276
0941 2354 4032 5248 7334 8133 9443
1071 2374 4058 5429 7387 8368
1495 2396 4132 5528 7574 8379
1558 2406 4209 5542 7590 8383
1598 2438 4265 5723 7656 8394
1611 2692 4308 5746 7665 8443

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 216327
2nd Prize Rs.7000/- 86192
3rd Prize Rs.3500/-
01691 03414 04686 08262 15890
33174 35810 49034 72409 78575
4th Prize Rs.200/-
0047 0142 0909 2327 3216 3286 6800
6837 7706 8913
5th Prize Rs.100/-
0576 1050 2023 6482 6659 7943 8197
8221 8301 8674
6th Prize Rs.50/-
0120 1724 2864 4074 5952 7596 9113
0251 1958 2883 4190 6390 7620 9165
0618 1994 2891 4347 6446 7672 9195
0673 2003 3022 4434 6770 7776 9289
0790 2098 3108 4527 7029 7777 9435
0852 2115 3135 4874 7132 7900 9526
0875 2135 3151 4936 7154 7910 9576
0938 2311 3496 5075 7162 7979 9722
0945 2326 3558 5121 7182 8113 9738
1221 2403 3575 5215 7282 8160 9858
1275 2447 3616 5413 7312 8164
1302 2570 3713 5578 7346 8167
1351 2642 3972 5610 7389 8216
1512 2715 3977 5619 7395 8659
1530 2781 4047 5706 7467 9028

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 398476
2nd Prize Rs.7000/- 79784
3rd Prize Rs.3500/-
18922 25796 48588 53540 57240
68824 77042 78902 95273 99785
4th Prize Rs.200/-
0242 0613 0696 1821 4311 4432 6170
7636 9490 9722
5th Prize Rs.100/-
0756 0947 1713 2793 3174 3527 4470
5821 9325 9344
6th Prize Rs.50/-
0032 1844 3239 4438 5924 7966 9478
0304 1849 3347 4483 6160 7996 9573
0362 1886 3425 4512 6381 8081 9632
0414 1989 3452 4595 6484 8210 9757
0461 2009 3490 4643 6536 8251 9777
0722 2356 3568 4658 6709 8302 9789
0758 2401 3733 4873 6831 8323 9801
0886 2429 3848 4896 6882 8410 9803
0895 2590 3870 4975 7081 8440 9950
1379 2757 3896 5191 7154 8613 9966
1515 2798 4002 5205 7390 8742
1538 2916 4017 5277 7418 9006
1710 3032 4018 5382 7434 9055
1774 3041 4059 5420 7646 9335
1819 3180 4315 5549 7794 9466

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 867549
2nd Prize Rs.7000/- 33764
3rd Prize Rs.3500/-
16739 43117 63137 66424 68131
82117 82311 86662 93964 94476
4th Prize Rs.200/-
0619 3465 6609 7431 7473 7978 8419
8449 8715 9179
5th Prize Rs.100/-
0292 0939 1538 2848 4379 5363 9225
9546 9602 9990
6th Prize Rs.50/-
0148 1269 2197 4673 7020 8146 9109
0270 1344 2412 5188 7022 8163 9152
0328 1418 2436 5348 7147 8217 9241
0334 1572 2485 5505 7149 8240 9483
0458 1618 2589 5739 7261 8294 9521
0552 1636 2922 5917 7269 8296 9588
0573 1676 2933 6010 7307 8405 9666
0640 1718 2978 6074 7377 8526 9753
0919 1734 2992 6098 7552 8551 9774
0948 1848 3262 6371 7580 8719 9974
0968 1849 3380 6410 7908 8910
0993 1872 3784 6527 7957 8968
1047 1879 4216 6542 7981 9055
1234 2013 4395 6574 8072 9071
1254 2031 4439 6590 8103 9087

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 255133
2nd Prize Rs.7000/- 28681
3rd Prize Rs.3500/-
14272 26265 32041 39055 52357
52981 59609 63896 87704 93698
4th Prize Rs.200/-
1535 3574 3984 4158 4168 4361 5586
6941 7823 8078
5th Prize Rs.100/-
0232 3749 5224 5276 5296 5638 6783
7574 9097 9450
6th Prize Rs.50/-
0015 1625 3196 4520 6082 7702 9397
0122 1692 3356 4548 6097 7717 9411
0243 1787 3369 4816 6125 7774 9472
0332 1865 3469 4961 6174 7855 9544
0582 2140 3493 5040 6184 8381 9584
0653 2473 3680 5105 6248 8601 9702
0756 2570 3796 5205 6360 8767 9729
1022 2593 3915 5425 6470 8797 9734
1225 2622 4010 5644 6718 8806 9745
1233 2703 4051 5744 6931 8809 9799
1383 2732 4084 5746 6969 8831
1452 2790 4140 5932 6993 8984
1484 2810 4294 5934 7221 9079
1598 2952 4357 6036 7450 9360
1624 3046 4443 6040 7586 9393

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 395441
2nd Prize Rs.7000/- 13646
3rd Prize Rs.3500/-
24140 24327 25966 50237 55074
62772 67180 72844 77078 78640
4th Prize Rs.200/-
1367 1729 3887 4101 4631 5561 5574
6245 7639 8099
5th Prize Rs.100/-
0081 0289 0734 0984 3299 4444 5066
7050 7305 8235
6th Prize Rs.50/-
0006 1343 2643 3800 5361 7281 8575
0073 1463 2758 3829 5394 7365 8838
0095 1475 2826 3843 5901 7414 8970
0108 1593 3037 3859 5933 7459 9049
0204 1701 3133 3967 5972 7502 9191
0480 1702 3166 4294 6181 7513 9217
0532 1761 3252 4412 6231 7573 9489
0584 1817 3273 4451 6235 7794 9542
0731 1828 3275 4453 6317 7991 9905
0850 1851 3556 4785 6605 8375 9989
0886 2249 3579 4800 6622 8407
0917 2303 3596 4837 6726 8440
0927 2327 3677 5036 6744 8473
1053 2397 3712 5176 6815 8507
1182 2452 3796 5258 7153 8563

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 935778
2nd Prize Rs.7000/- 25326
3rd Prize Rs.3500/-
01306 11874 15953 16255 19203
22029 22302 57391 66993 79981
4th Prize Rs.200/-
1758 3245 3392 3751 4073 4963 6261
6475 7288 8702
5th Prize Rs.100/-
0321 0983 2946 3713 5043 8182 8488
9476 9575 9985
6th Prize Rs.50/-
0013 1549 2836 4164 5356 6846 9283
0018 1593 2937 4202 5457 6905 9314
0041 1630 3088 4225 5553 7050 9325
0092 1851 3419 4229 5562 7178 9349
0108 2223 3504 4392 5681 7315 9419
0345 2252 3552 4429 5832 7377 9486
0417 2321 3578 4566 5965 7464 9695
0430 2461 3624 4595 6073 7859 9752
0485 2463 3765 4752 6242 7868 9841
0656 2495 3779 4853 6382 8258 9999
0763 2533 3783 4944 6430 8261
1351 2536 3869 5109 6591 8464
1371 2538 3932 5172 6661 8791
1450 2678 4061 5260 6713 8902
1455 2819 4152 5309 6770 9107

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 382695
2nd Prize Rs.7000/- 72666
3rd Prize Rs.3500/-
14890 34183 39856 42568 59142
74403 85903 90110 95273 95537
4th Prize Rs.200/-
0869 1728 1969 3185 4803 6219 7286
8163 9071 9698
5th Prize Rs.100/-
0353 0447 1542 3046 3298 3967 4397
5334 7880 9405
6th Prize Rs.50/-
0053 1890 3462 5163 5894 7296 9425
0142 1998 3494 5332 5956 7326 9541
0276 2216 3498 5349 6332 7466 9575
0340 2266 3523 5354 6343 7612 9594
0415 2338 3539 5382 6352 7719 9643
0562 2491 3644 5427 6561 7780 9681
0738 2560 3875 5438 6677 8043 9683
1010 2595 4000 5472 6736 8173 9786
1133 2640 4132 5589 6750 8326 9897
1365 2765 4253 5643 6781 8385 9938
1463 2940 4338 5742 6910 8459
1541 3020 4413 5797 6925 8471
1556 3147 4532 5838 7065 8542
1673 3354 4666 5878 7089 8652
1812 3425 5146 5893 7268 8767

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 169834
2nd Prize Rs.7000/- 47962
3rd Prize Rs.3500/-
14125 25313 36204 47443 58611
69540 71322 71932 82816 93705
4th Prize Rs.200/-
0521 1998 2561 2833 3816 4048 6409
8436 9200 9289
5th Prize Rs.100/-
0206 0324 3598 3716 5099 5434 7289
7298 8110 9853
6th Prize Rs.50/-
0078 1919 3410 4842 6425 7458 9669
0179 2250 3432 4951 6426 7481 9748
0317 2255 3452 5055 6448 8025 9772
0425 2268 3561 5102 6490 8197 9856
0523 2305 3815 5139 6538 8270 9867
0571 2353 3883 5295 6609 8294 9902
0719 2460 4082 5494 6675 8531 9906
0763 2593 4368 5504 6683 8803 9907
1165 2735 4445 5590 6773 8804 9931
1194 2800 4527 5755 6806 8959 9956
1568 3014 4542 6038 6921 9072
1665 3123 4658 6087 6939 9238
1668 3185 4690 6228 7020 9247
1704 3258 4727 6345 7090 9507
1898 3379 4793 6375 7152 9568

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 479433
2nd Prize Rs.7000/- 68178
3rd Prize Rs.3500/-
13560 24514 24765 35455 46261
57130 68637 79842 81758 92238
4th Prize Rs.200/-
0486 0897 1699 2180 7150 7410 7662
9037 9369 9959
5th Prize Rs.100/-
1227 1611 2516 5392 6506 7515 7741
7810 8339 9457
6th Prize Rs.50/-
0016 1696 3326 4365 5885 7219 9219
0075 1709 3351 4366 5988 7921 9225
0153 2084 3422 4574 6054 7963 9252
0249 2103 3487 4577 6161 8007 9462
0351 2421 3489 4800 6270 8180 9497
0359 2686 3667 4803 6430 8185 9523
0457 2785 3683 4858 6475 8424 9709
0474 2794 3700 4949 6498 8494 9785
0560 2952 3884 4956 6511 8526 9844
0622 2969 3927 5065 6598 8616 9858
0858 3022 4043 5307 6641 8640
0876 3030 4059 5488 6660 8778
1130 3037 4166 5542 6702 8800
1560 3137 4177 5751 6709 8889
1594 3275 4225 5834 7167 9084



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 192, పేజీలు : 10+4 వెల : 6.50


కొత్త భవనంలోనే పార్లమెంటు సమావేశాలు 5లో

తైవాన్‌పై ఇక బలప్రయోగమే: చైనా

## మళ్లీ ముఖ్యమంత్రిగా నితీష్ ప్రమాణం



సిఎం పీఠంపై ఎనిమిదోసారి

డిప్యూటీ సిఎంగా తేజస్వి యాదవ్



**పాట్నా,ఆగస్టు 10:** జనతాదళ్ యు నేత నితీష్‌కుమార్ బుధవారం ముఖ్యమంత్రిగా ఎనిమిదోసారి ప్రమాణ స్వీకారంచేసారు. ఆర్జెడి అధినేత శాసనసభలో విపక్షనేత తేజస్వి యాదవ్ ఇపుడు జెడియుకు మద్దతు పలకడంతో ఆయన కూడా డిప్యూటీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. గవర్నర్ ఫఘుచౌహాన్ ఇద్దరిచేతా ప్రమాణస్వీకారంచేయించారు. అంతకుముందు 2015లో కూడా ఇద్దరూ ఇదేవిధంగా ప్రమాణ స్వీకారం చేసారు. అయితే 2017లో నితీష్‌కుమార్ తెగతెంపులుచేసుకుని బిజెపితో చేతులుకలిపారు. మిగిలిన కేబినెట్‌మంత్రులు తర్వాతప్రమాణం చేస్తారని ప్రకటించారు. ఒకటిరెండు రోజుల్లోనే మంత్రుల ప్రమాణ స్వీకారం చేస్తారని, ఈనెల 12వ తేదీనుంచి పవిత్ర మాసం ఖార్వాన్స్ ప్రారంభం అవుతున్నందున ఆకాలంలో మంత్రులప్రమాణం శాఖల కేటాయింపులుంటాయని ఆర్‌జెడినేత చెప్పారు. మహాకూటమిలోని ఏడు పార్టీల నాయకులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు తేజస్వి ≫2

## 13న ఎంసెట్ ఫలితాలు!

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి.. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీఎస్ ఎంసెట్-2022 ఫలితాలను ఈ నెల 13న విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించి నేడు(గురువారం) జేఎన్‌టీయూ హెచ్‌లో జరిగే ఎంసెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఎంసెట్-2022 ఇంజనీరింగ్ పరీక్షలు జులై 18నుంచి 20వరకు.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జులై 30,31న జరిగిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ పరీక్షకు 1,56,812 మంది హాజరు కాగా.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 80,575 మంది హాజరయ్యారు. ఇప్పటికే ≫2



## కట్టలు దాటిన కృష్ణ,గోదావరి



### శ్రీశైలంలో వరద ఉధృతి

10 క్రస్ట్‌గేట్లు తెరిచి నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు10,ప్రభాతవార్త:** నల్లమల్ల నడుమ కృష్ణమ్మ పొంగిపొర్లుతూ బిరబిరసాగూతూ నాగార్జునుడి చెంతకు పరుగులిడుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో శ్రీశైలం ≫2

### భద్రాచలం వద్ద ఉధృతంగా వరద

అనేక గ్రామాలకు తెగిపోయిన సంబంధాలు

కలెక్టర్ అనుదీప్ అత్యవసర సమావేశం

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరికను దాటి మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహిస్తుంది. బుధవారం రాత్రి 8 గంటలకు 50.7 అడుగుల నీటి ప్రవాహంతో ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో భద్రాచలం నుండి డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపహాడ్ మండలాల జాతీయ రహదారులపై వరద నీరు చేరుకున్నది. దీంతో ఆర్టీసీ బస్సులను నిలిపి వేసింది. అదేవిధంగా వరద ప్రవాహ ప్రాంతాల నుండి రాకపోకలను నిలిపివేస్తూ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికి గత నెలలో వచ్చిన గోదావరి ఉప్పెనతో సర్వం కోల్పోయిన వరద బాధితులు వెను వెంటనే రెండవ సారి గోదావరి ఉప్పొంగి చివరి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరువలో ప్రవహించడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఆందోళనలో క్షణం క్షణంభయం భయంతో గడుపుతున్నారు. ఇప్పటికే పోలవరం ముంపు మండలాలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు ≫2

## కొత్త సిజెఐ లలిత్

రాష్ట్రపతి ఆమోదం

27న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** భారత 29వ ప్రధాన్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ నియమితులయ్యారు. భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము బుధవారం ఆయన నియామకాన్ని ఆమోదిస్తూ నోటిఫికేషన్ వెలువరించారు. ఈనెల 27న ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ ఈనెల 26వ తేదీ పదవివిరమణచేస్తున్నారు. రాజ్యాంగంలోని 124వ అధికరణం సెక్షన్ 2ప్రకారం తమనకున్న అధికారాలతో జస్టిస్ ఉదయ్ ఉమేష్‌లలిత్‌ను భారత ప్రధాన న్యాయమూర్తిగా నియమించేందుకు రాష్ట్ర పతి ఆమోదం తెలిపారని న్యాయమంత్రి త్వశాఖ నోటిఫి



కేషన్ జారీచేసింది. కొత్త సిజెఐ ఈనెల 27వ తేదీ బాధ్యతలుస్వీక రించనున్నట్లు వెల్లడించింది. అయితే లలిత్‌కు కేవలం 3నెలల కంటే తక్కువకాలమే పదవీకాలం ఉంది. నవంబరు ఎనిమిదవ తేదీనాటికి ఆయన 65 ఏళ్లవయసుకు వస్తారు. దీనితో ఆయన పదవీకాలం కూడా ముగుస్తుంది.



### బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జిగా సునీల్ బన్సాల్

తరుణ్ చుగ్ స్థానంలో నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బిజెపి తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగా తెలంగాణలో బిజెపిలో సంస్థాగతంగా మార్పులు చేపట్టింది. బిజెపి అధినాయకత్వం దృష్టిసారించి కీలక మార్పులు చేసింది. రాష్ట్ర వ్యవహారల ఇంచార్జ్‌గా సునీల్‌బన్సాల్‌ను నియమించింది. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు జారీచేశారు. కాగా సునీల్‌బన్సాల్ తెలంగాణతో పాటుబెంగాల్,ఒడిశాలకు ఇంచార్జ్‌గా వ్యవహారించనున్నారు. మునుగోడు ఉప్ప ఎన్నికల ≫2

## మునుగోడు ముసలం



ఉప ఎన్నిక తెచ్చిన తంటా

అభ్యర్థి ఎంపికపై అప్పడే కాంగ్రెస్‌లో మాటల యుద్ధం

సర్వే ఆధారంగా అభ్యర్థి ఎంపిక అంటున్న ముఖ్యనేతలు

ఉదయం నుంచి రాత్రి వరకు అసమ్మతి నేతలతో చర్చలు

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్‌లో మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో అప్పుడే ముసలం మొదలైంది. మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో టికెట్ ఇచ్చే విషయంలో నేతల గొడవలకు దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేయడంతో ఆస్థానం ఖాళీఅయింది. త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి అభ్యర్థి ఎంపిక పార్టీకి తలనొప్పిగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తమకుఇవ్వాలంటే, తమకు ఇవ్వాలంటూ ఆశావాహులు గాంధీభవన్‌కు చేరుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అసమ్మతి నేతల పలువురునేతలు చర్చిస్తూనే ఉన్నారు. అయితే తమకు ఇవ్వకపోతే, ఇతర నేతలకు ఇచ్చినా మద్దతు ఇచ్చేది లేదని తెగేసి చెప్తున్నారు. టికెట్ ఆశిస్తున్న నేతలు స్రవంతి, కైలాష్‌నేత, పల్లెరవి, చల్లమల్ల కృష్ణారెడ్డిలు పోటీ పడుతున్నారు. ఇక్కడ కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డికి టికెట్ ఇచ్చే విషయంలో ఆ పార్టీ సీనియర్ నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పాల్వాయి స్రవంతి తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వచ్చిన ఆడియో కాంగ్రెస్ పార్టీలో సంచలనం రేకెత్తిస్తుంది. కృష్ణారెడ్డి టికెట్ ఇస్తే హుజురాబాద్ సీన్ రిపీట్ అవుతుందని, ఓడిపోయే వారికి రేవంత్ టికెట్ ఇచ్చి పరువు ≫2



### జానారెడ్డితో ఠాకూర్ భేటీ 7లో

## విధుల్లోకి ఫీల్డ్ అసిస్టెంట్లు

వెంటనే హాజరు కావాలని ఆదేశాలు

డిఆర్‌డిఒలకు రిపోర్టు చేయాలని ఆదేశించిన కార్యదర్శి


సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు మళ్లీ విధుల్లోకి చేరారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి చేరాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్‌డిఓలకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అప్రమత్తంగా జాగ్రత్తగా ఉద్యోగాలు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు సిఎం కెసిఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు చేస్తున్న 28 నెలల సుదీర్ఘ ఎదురుచూపులు ఫలితం దక్కింది. రాష్ట్రం వ్యాప్తంగా 2007 ఫిబ్రవరిలో 7,561 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రభుత్వం విధుల్లోకి తీసుకుంది. ప్రారంభంలో రూ. 1200 జీతంలో విధుల్లోకి చేరారు. ఆ తరువాత వారి జీతం రూ.10,000లకు పెరిగింది.. ఉపాధి హామి కూలీల మాస్టర్ రోల్స్ రాయడం, వారి పనులను పర్యవేక్షించడం వంటి పనులు చేశారు. తరువాత జాబ్ కార్డులు ఉన్నవాళ్లలో సాధ్యమైనంత ఎక్కువ మందిని ఉపాధికి వచ్చే విదంగా చూడాలని, విధుల్లో తప్పనిసరిగా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఇదే సమయంలో తమకు జీతాలు ఎస్టీఓల నుంచి ఇవ్వాలని, తమను పర్మినెంట్ చేయాలంటూ ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఆందోళన బాట పట్టారు. దీంతో ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌ను పక్కకుపెట్టింది. అప్పటి నుంచి 28 నెలలుగా తమను ≫2

## 24 గంటల్లో 16 వేలు పైగా కరోనా కేసులు

మరో 54 మంది మృతి.. మళ్లీ విస్తరిస్తున్న వైరస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రపంచదేశాలకు సమాంతరంగా భారత్‌లోనూ కరోనాకేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 16,047 మందికి కరోనాసోకి వారిలో 54 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు కూడా 3546 మంది నమోదయ్యారు. మొత్తం దేశంలో క్రియాశీలకేసులు 1,289,261 మందిరకూ ఉన్నట్లు తేలింది.అలాగే కొత్తకేసుల కంటే రికవరీలే ఎక్కువ ఉన్నాయి. గడచిన 24 గంటల్లో 19,539 మంది రికవరీ అయ్యారు. 54 మందితో కలుపుకుంటే మొత్తం 5,26,826కి మృతుల సంఖ్యపెరిగింది. కేవలం ఐదారురాష్ట్రాల్లోనే వెయ్యికిపైగా కేసులు నమోదయ్యాయి. మిగిలిన 18 రాష్ట్రాల్లో వందకుపైగాకేసులునమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించింది. కేంద్రం ఇప్పటికే ఏడురాష్ట్రాలను అప్రమత్తంచేసింది. కరోనాకేసులు ఈరాష్ట్రాల్లోపెరుగుతుండటంతో తక్షణ చర్యలుచేపట్టాలని ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్‌భూషణ్ ఆదేశాలు జారీచేసారు. మహారాష్ట్రలో 1782 మందికిసోకి ఏడుగురు చనిపోగా కేరళలో 897 మందికిసోకి ఆరుగురు చనిపోయారు. కర్ణాటకలో 1608 మందికిసోకి ఇద్దరుచనిపోయారు. తమిళనాడులో 941 మందికిసోకింది. ఉత్తరప్రదేశ్‌లో 942, పశ్చిమబెంగాల్‌లో 525, ఢిల్లీలో 2495 మందికి కరోనాసోకి ఏడుగురుచనిపోయినట్లు ఆప్‌ప్రభుత్వంప్రకటించింది. ఒడిశాలో 487, రాజస్థాన్‌లో 580, గుజరాత్‌లో 678, ఛత్తీస్‌ఘర్‌లో 255, మధ్యప్రదేశ్‌లో 112, హర్యానాలో 922,తెలంగాణలో 494, పంజాబ్‌లో 402, అస్సాంలో 565, జమ్ముకాశ్మీర్‌లో 626, హిమాచల్‌ప్రదేశ్‌లో 360, మిజోరమ్‌లో 135, పుదుచ్చేరిలో 105 చొప్పున కొత్తకేసులు నమోదయ్యాయి.ఇక క్రియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.29 శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.52శాతం కాగా మరణాలు 1.19శాతంగా ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. రోజువారి పాజిటివిటీరేటు 4.94శాతం కాగా వారం ప్రాతిపదికనచూస్తే 4.90శాతంగా ఉంది. దేశంలో కరోనా కేసులు మొత్తం 207.03 కోట్లవరకూ టీకాడోసులు వేసారు. కరోనాపరీక్షలు కూడా 87.88 కోట్లకుపెరిగాయి.



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.15 కోట్లు

మరణాలు-64.42 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 16,047

మరణాలు - 54

రాష్ట్రంలో కొత్తగా **605 కేసులు**


మృతులు జీరో

2లో

## రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ఇక ర్యాంక్‌లు

విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రీసెర్చి సెల్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** దేశంలోని విద్యా సంస్థలకు ఆయా విద్యా సంస్థల్లోని సౌకర్యాలు, పరిశోధనలు, ప్లేస్‌మెంట్స్ ఆధారంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్‌ఐఆర్‌ఎఫ్) ర్యాంకింగ్స్‌ను ఇస్తున్న విషయం తెలిసిందే. డిగ్రీ కాలేజీలు, ఫార్మసీ, ఇంజనీరింగ్ కాలేజీలు, వర్సిటీలు, లా కాలేజీలు, మేనేజ్‌మెంట్‌కాలేజీలకు ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌ను ఇస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలో ఈ ర్యాంకింగ్స్‌ను కేంద్ర విద్యా శాఖ ఇస్తుంది. ఇదే మాదిరిగా రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీలకు, ఇంజనీరింగ్ కాలేజీలకు అలాగే రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ర్యాంకింగ్స్ ఇవ్వాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఉన్నత విద్యా మండలిలో ఏర్పాటు చేయనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం 2023-24 నుంచి ర్యాంకింగ్స్‌ను ఇవ్వాలని బుధవారం జరిగిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. 2019 డిసెంబర్‌లో ఉన్నత విద్యా మండలి బోర్డు మీటింగ్ జరగగా.. తిరిగి రెండున్నరేళ్ల తరువాత బుధవారం(ఆగస్టు 10న) కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఈ రెండున్నరేళ్ల కాలంలో ఉన్నత విద్యా మండలి చేపట్టిన కార్యక్రమాలను, అలాగే నియమించిన కమిటీలను, నివేదించిన రిపోర్టులను ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ మీటింగ్‌లో ఆమోదించింది. గత రెండున్నరేళ్లుగా ఉన్నత విద్యా మండలికి సంబంధించిన ఆదాయ, వ్యయాలపై కూడా ఆమోదం తెలిపింది. భవిష్యత్ అవసరాల కోసం నిధులు, నిధుల సమీకరణతోపాటు భవిష్యత్ ≫2



## వరవరరావుకు రెగ్యులర్ బెయిలు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** విరసం నేత వరవరరావుకు ఎట్టకేలకు రెగ్యులర్ బెయిలు మంజూరయ్యింది. సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు బుధవారం ఆదేశాలు జారీచేసింది. మహారాష్ట్రలోని భీమా కొరేగావ్ కేసులో వరవరావును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) వరవరరావును మహారాష్ట్ర పోలీసులు 2018లో అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో సుదీర్ఘకాలం మహారాష్ట్రలో జైల్లో వున్న వరవరరావు కరోనా బారిన పడడంతో ముంబాయి హైకోర్టు 2021 ఫిబ్రవరి 22వ తేదీన ఆరు నెలల బెయిలు మంజూరు చేయడం విదితమే. అనంతరం ≫2

వార్త

మంచివాడు బానిసగా ఉన్నా స్వతంత్రుడే, చెడ్డవాడు రాజైనా బానిసే.

- సెయింట్ అగస్టిన్

# ర్యాగింగ్ భూతాన్ని నిరోధించలేమా?

ర్యాగింగ్‌ను నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పాలకులు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమైపోతున్నాయి.ప్రభుత్వం ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేసినా ఈ జాఢ్యం ఆగకపోగా చాపకిందనీరులా విస్తరిస్తూనే ఉంది. అయితే ఈర్యాగింగ్ కార్యకలాపాలను సాధ్యమైనంతవరకు వెలుగుచూడకుండా అటు కొన్ని యాజమాన్యాలు, ఇటు కొందరు రాజకీయ నాయకులు కూడా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ విషసంస్కృతి విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కాలేజీలు దాటి ఇంటర్మీడియేట్ స్థాయిలోకి కూడా చేరుకుంటున్నది. కొత్తగా కాలేజీలో అడుగుపెట్టిన వారికి బెరుకు, భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరు విద్యార్థులకారణంగా ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి, సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీల్లో అడుగు పెట్టే విద్యార్థులకు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలోతాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్న సంఘటనలుకూడా గతంలో ఎన్నోవెలుగు చూశాయి.పాశ్చాత్య సంస్కృతి, విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ఈ ర్యాంగింగ్‌ను సున్నితమనస్కులు తట్టుకోలేక పోతున్నారు. ఆ బాటలోనే గతంలో వరంగల్‌లో ఇద్దరు మెరిక్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ తర్వాత గాంధీ వైద్యకళాశాలలో కూడా ఒక విద్యార్థి బలవంతపు మరణానికి పాల్పడ్డాడు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపక పోతే మరిన్ని పసిప్రాణాలు బలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ దశలో కేంద్రమానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలకు ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. 1997లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1975 మార్చి 18నరాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురిచేస్తే ఆరునెలల జైలుశిక్ష, జరిమానాలు, ర్యాగింగ్‌పేర కిడ్నాప్ చేసినా లేదా ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే ఐదేళ్ల జైలుతోపాటు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకుడైనా లేదా ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవితకాలం లేదా పదేళ్ల పాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్‌చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి బయటకు పంపడమేకాక వారికి మరొకచోట అడ్మిషన్ ఇవ్వరాదని కూడా చట్టంలో పేర్కొన్నారు. చాలా రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు. మంత్రులు, అధికారవర్గాలు, ముఖ్యమంత్రి తోసహా అందరూ హెచ్చరికలు చేస్తున్నా ఈ రాక్షస క్రీడ కొనసాగుతూనే ఉన్నది. గతనెలలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది. జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ పేరుతో కొందరు సీనియర్లు అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి. బాధిత విద్యార్థి ఒకరు గత నెల 25న ఢిల్లీలోని యాంటిర్యాగింగ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశాడు. దీనిపై వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులకు ఢిల్లీ నుంచి ఆదేశాలు రావడంతో ఆ మరుసటి రోజే ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ ర్యాగింగ్ జరిగిన విషయం వాస్తవమేనని ధృవీకరిస్తూ ర్యాగింగ్ రాక్షసక్రీడలో మొత్తం ఇరవైమంది పాల్గొన్నట్లు నిర్ధారిస్తూ నివేదిక ఇచ్చింది. కమిటీ నివేదిక ఆధారంగా ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో కూడా జూనియర్‌లను వేధిస్తున్న సంఘటన వెలుగు చూసింది. ఇది ప్రిన్సిపాల్ దృష్టికి రావడంతో సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇక రకరకాల మనస్తత్వం గల మనుషులు ఉంటారు. కొందరు ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. మరికొందరు నలుగురితో కలివిడిగా పోవాలనుకుంటారు. అంతేకాదు ఎలాంటి అవమాన విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటారు. కానీ సున్నిత హృదయులు మాత్రం ఏ చిన్నసమస్య ఎదురైనా చిన్న అవమానం జరిగినా తల్లడిల్లిపోతారు. ఇవన్నీ ఆయా మనస్తత్వాలతోపాటు పెరిగిన వాతావరణాన్ని బట్టి ఉంటుంది. అందుకే ఒకరిని ర్యాగింగ్ చేశాం కదా అని మరొకరిపై ప్రయోగిస్తే స్వాభిమానంతో ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనుకాడరు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. ఈ విషయం సీనియర్లు గ్రహించలేకపోతున్నారు. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వాలు చట్టాలు చేస్తుందే కానీ త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి జరగడం లేదు. దోషులను రుజువులతో పాటు కోర్టుముందు నిలబెట్టడంలో విఫలమవుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకువచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందువల్ల న్యాయస్థానాల్లో రుజువు కాదనే ధైర్యంతోనే కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు. సమగ్రంగా చర్చించి, చట్టాన్ని మరింత సవరించి, ఈ జాఢ్యం విద్యార్థుల జీవితాలను కబళించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



## పాఠశాలల క్రమబద్ధీకరణ

ఇంటిపక్కనే పాఠశాల ఉండాలని తల్లిదండ్రులు కోరుకోకూడదని విద్యాశాఖ మంత్రి వ్యాఖ్యానించడం సమంజసంగా లేదు. పాఠశాలల క్రమబద్ధీకరణ పేరుతో ప్రస్తుతం చేపడుతున్న చర్యలపట్ల పేద,బలహీనవర్గాల్లో తీవ్రవ్యతిరేక ఎదురవుతోంది. ప్రాథమిక పాఠశాల దూరమైతే బలహీనవర్గాల పిల్లలు విద్యకు దూరమైపోతారు. అంటే తరగతుల విలీనం సామాజిక న్యాయానికి తీవ్ర విఘాతం కలిగించడమే అన్నది సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం. దూరం పెరగడం మాత్రమే గాక ఆ పాఠశాలకు చేరాలంటే వాగులు, వంకలు, రైల్వే లెవెల్ క్రాసింగులుదాటాల్సి రావడమే లేక జాతీయ రాష్ట్ర రహదారిలో వెళ్లాల్సిన పరిస్థితి వుంటేనో వారిభద్రతకు ముప్పు కలుగుతుంది. పాఠశాలఅందుబాటులో ఉండిపిల్లలకు భద్రత ఉండాలి అన్నది విద్యాహక్కులో ప్రధానసూత్రం. ప్రస్తుత క్రమబద్ధీకరణ చర్యల వలన పాఠశాల దూరమవడంతోపాటు పిల్లల భద్రతకు పెనుముప్పు ఏర్పడుతోంది. కాబట్టి బడ్జెట్, రాబడి అనే అంశం తో సంబంధం లేకుండా పాఠశాలల కొనసాగింపు జరగాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పోలీసులకు కనువిప్పుకావాలి!

నంద్యాల పట్టణంలో రౌడీ షీటర్లు ఒ కానిస్టేబుల్‌ని వెంటపడి దారుణంగా హత్యచేయడం రాష్ట్రంలో అరాచక పరిస్థితికి అద్దంపడుతున్నది. పోలీసులకే రక్షణ లేకపోతే ఒక సామాన్యుల పరిస్థితి ఏమిటో ఊహించుకోలేం. రాజకీయనాయకుల అండతో అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. మహిళల పరిస్థితి మరీదారుణం అని చెప్పాలి. ఇంటి నుంచి బయటకు వెళితే క్షేమంగా తిరిగిరాగలమా అన్న భయంనెలకొంది. ఈ దుస్థితికి కారణం ఎవరు?ఇప్పటికైనా రాష్ట్ర పోలీసు శాఖ ఒత్తిళ్లకు లొంగకుండా చట్టబద్ధంగా పనిచేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అసత్య ఆరోపణలు తగవు!

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అవినీతి, అక్రమాలు చోటు చేసుకోలేదని కేంద్రమంత్రి బిశ్వేశ్వర్‌టుడు రాజ్యసభకు తెలియచేశారు.అయితే గత ఎన్నికల ముందు ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేతలు అందుకు విరుద్ధంగా గత తెలుగుదేశం ప్రభుత్వంపై నిందలు వేశారు. మోడీ గారుఅయితే చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారని అభాండాలు వేశారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం వచ్చిందంటే చాలు కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం,వసతిగృహాల్లో అన్నం తిని విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో వాంతులు,విరేచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్న సంఘటనలు అధికంగాఉన్నాయి. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. విద్యార్థులు వరుసగా ఏదో ఒకచోట అస్వస్థతకు గురవుతున్నారు. వీటికి అనేక కారణాలు ఉన్నాయి. వంటశాలలు సరిగ్గా లేకపోవడం, తాగునీటి కొరత, శుద్ధిచేసిన జలాలు లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం కూడా ఒకందుకు కారణం. ఆహారంలో బ్యాక్టీరియా లేదా వైరస్‌లు చేరడం వల్ల ఫుడ్‌పాయిజన్ అవుతుంది. ఒక్కోసారి నిర్లక్ష్యం చేస్తే విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దీనిని అరికట్టాలంటే అధికారులు, ఉపాధ్యాయులు వంటచేసే సిబ్బంది అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, భూపాలపల్లిజిల్లా

## సజ్జల తీరు సరికాదు!

పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్ అభ్యంతరకర వీడియోపై నిజాలు నిగ్గు తేల్చాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాష్ట్రడిజిపికి లేఖ రాయగా, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అది సదరు పార్లమెంట్ సభ్యుని ప్రైవేట్ వ్యవహారమని, చర్యలు తీసుకోకపోతే కొంపలేం మునగవని భిన్నమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది ప్రైవేట్ వ్యవహారమైతే మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ లేఖ ఎలా రాస్తారు? సజ్జల గారు ప్రభుత్వ సలహాదారు మాత్రమే! కానీ ఆయన తరుచు మీడియా ముందుకు వచ్చి ప్రతి విషయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే ఒక రాజ్యాంగేతర శక్తిగా ఆయనే ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లుంది. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పాడి రైతులను ఆదుకోవాలి

గ్రామాల్లో వీధికుక్కల బెడద ఎక్కువగా రోజురోజుకు పెరుగుతోంది. పాడి పశువులు, లేగ దూడలు కుక్కలు బారిన పడి మృత్యువాతపడుతున్నాయి. దీంతో పాడి పశువుల, గొర్రెల పెంపకదార్లు ఆర్థికంగా నష్టపోతున్నారు. దూడలు కుక్కల దాడిలో చనిపోవడంతో పశువుల పాలు సక్రమంగా ఇవ్వకపోవడం వలన పాల దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారు.ప్రభుత్వంస్పందించి పాడిరైతులను ఆదుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

# యువశక్తి అభివృద్ధికి ఆలంబనగా నిలవాలి

*2030వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా చేసు కుని, యువతకు తాము సాధించవలసిన నిర్దిష్ట లక్ష్యాలపై కర్తవ్యో పదేశం చేయాలి. యువభాగస్వామ్యం ప్రపంచ మనుగడకు ఆయువు పట్టు. యువతను విస్మరిస్తే భవిత ప్రశ్నార్థకం. ప్రతీ యేటా ప్రపంచవ్యాప్తంగా యువజన దినోత్సవాలు జరుగుతున్నా యి.ఎన్నో సందేశసారాంశాలు ప్రపంచ యువతకు అందించబడు తున్నాయి.అయినప్పటికీ యువతలో సరైన స్ఫూర్తిని రగిలించడంలో వైఫల్యం చెందుతున్నాం. యువతను జాగృతం చేయాలి.*



సుంకవల్లిసత్తిరాజు

ఎక్కడ యువత అన్ని రంగాల్లో నైపుణ్యత ప్రదర్శించి, తలెత్తుకుని జీవిస్తుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుంది. ఎక్కడ యువత బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తూ, నిస్తేజమవుతుందో అక్కడ అభివృద్ధికి స్థానం ఉండదు. నేటి ప్రపంచంలో అనేక దురలవాట్లు యువశక్తిని క్షీణింపచేస్తున్నాయి. ప్రగతిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రస్తుత ప్రపంచం అనేక గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నది. చాలా మంది ప్రజలు విద్య,వైద్య ఆరోగ్య సదుపాయాల వంటి వాటికి దూరంగా ఉన్నారు. ఇదే సందర్భంలో ఉగ్రవాదం,యుద్ధోన్మాదం వంటి సమస్యలు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రపంచ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విషమ సమస్యల నుండి బయటపడాలంటే యువత నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. విద్య,ఉపాధి రంగాలు యువతకు చేరువ కావాలి.యువతలో నిద్రాణమైన సామర్థ్యాన్ని జాగృతం చేసి, అభివృద్ధిలో వారికి కీలక భాగస్వామ్యం కల్పించినప్పుడే ప్రపంచం పురోగామి పథంలో దూసుకుపోతుంది. సాంఘిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో అర్థవంతమైన యువజన భాగస్వామ్యం లేకపోతే ప్రపంచం ముందుకు సాగలేదు. స్వార్థంతో, అవినీతితో, యుద్ధోన్మాదంతో, హింసతో, అంటువ్యాధులతో అస్తవ్యస్తంగా తయారైన ప్రపంచాన్ని పునర్నిర్మించవలసిన తరుణం ఆసన్నమైంది. ప్రపంచ పునర్నిర్మాణం యువశక్తిపైనే ఆధారపడి ఉంది. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశంలోని యువత రూపంలో నిక్షిప్తమైన మానవ వనరులపైనే ఆధారపడి ఉంటుంది. యువశక్తి పురోభివృద్ధికి పునాది. యువజనమే నిజమైన ధనం,యువబలమే భవితకు వరం. యువగళమే ప్రపంచ సౌభాగ్యానికి సోపానం. యువతగళం, రచయితకలం సమాజానికి ఒక వరం. యువగొంతు మూగబోతే చరిత్రకు అర్థంశూన్యం.యువత సక్రమపంథాలో పయనించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రగతికి, శాంతి, సుస్థిరతలకు పట్టుగొమ్మలు యువతీయువకులు. యువత ఆలోచనలు సమాజ నిర్మాణానికితోడ్పాటును అందించగలవు. యువశక్తి సక్రమంగా వినియోగపడకపోతే జరిగే అనర్థాలు వర్ణనాతీతం. అందుకే యువశక్తి నిర్మాణాత్మకంగా ఉపయోగపడాలి. యవ్వన దశ సజావుగా ఉండాలంటే బాల్యమే అందుకు ఆలంబన. మొక్కై వంగనిది మ్రానై వంగదు అన్నట్టుగా బాల్యదశలోనే సక్రమ పెంపకం అవసరం. యవ్వనం నిర్దిష్ట లక్ష్యాలతో ఆలోచనా భరితంగా ఉండాలే కాని ఆవేశపూరితంగా ఉండరాదు. యవ్వనదశలో వచ్చే మార్పులను గమనించి పరిపక్వతతో కూడిన ఆలోచనలు అలవరచుకోవాలి. యుక్తవయసు అనేది మానసిక భావోద్వేగాల సమాహారం.ఉన్నతస్థితిలోకి తీసుకురావాలన్నా, అధఃపాతాళానికి గెంటాలన్నా ఈ వయసులో వచ్చే విభిన్నమైన ఆలోచనలే మూలకారణం. ఈ కీలకమైన దశలోనే సకారాత్మక దృక్పథంతో యువత ఆలోచనలు వికసించాలి. ఉన్నత లక్ష్యాల సాధనకు వినియోగించుకోవాలి. మానవ పరివర్తనాక్రమంలో అతిముఖ్యమైన యవ్వన దశను విస్మరించరాదు. నిర్లక్ష్యం చేయరాదు. మానవ జీవితంలో ఏదైనా సాధించాలన్నా 25-30 సంవత్సరాల ప్రాయం అత్యంత కీలకమైనది. సత్ప్రవర్తన వలనే సమాజ వికాసం సాధ్యం. యువదశలోనే మానసిక ప్రకోపాలను నియంత్రించుకుని, బాధ్యతాయుతంగా మెలగవలసిన అవశ్యకత యువతపైనే, తల్లితండ్రులపైన ఎంతైనా ఉంది. యుక్తవయసులో యుక్తాయుక్త విచక్షణాజ్ఞానం కోల్పోయి, తప్పుదారిపడితే సమాజం తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుంది. యువత మద్యం, మాదకద్రవ్యాలకు లోనుకావడం, విశృంఖల లైంగిక వాంఛలకోసం, విలాసాల కోసం అనైతికమైన పద్ధతుల్లోకి నెట్టబడడం, అసాంఘిక కార్యకలాపాలవైపు ప్రేరేపించబడడం వలన యువశక్తి నిర్వీర్యమై, విధ్వంస కార్యకలాపాలకు వెన్నుదన్నుగా మారుతున్నది. నిర్మాణాత్మకంగా ఉపయోగపడవలసిన యువత దురలవాట్లకులోనై, సమాజానికి భారంగా



మారడం దురదృష్టకరం. యువత తమ బాధ్యతను విస్మరించినప్పుడు, మానవ వనరులన్నీ నిరుపయోగమే కదా. వ్యసనాల్లో యువతరం తేలియాడితే ఏ దేశ గతిఅయినా, ప్రగతి అయినా అధోగతే. హద్దులు లేని ఆవేశాలతో, అవధులు లేని ఆనందాలతో అనైతికత్వం వైపు పరుగెడుతున్న యువత భవిత అడవి కాచిన వెన్నెల మాత్రమే కాగలదు. యువవాణి చరవాణి చెంత సాష్టాంగపడితే చైతన్యం మూగవోయి,శూన్యాకాశంలో నిద్దురపోదా? యువతేజం నిస్తేజమై విలపించదా? యువత గళం మద్యం గ్లాసుల శబ్దాల మధ్య చిందేస్తే, చైతన్యం క్షీణించిన సమాజం చేష్టలుడిగిన చోద్యం చూడక తప్పుతుందా? అవినీతి, అరాచకాల నడుమ అనునిత్యం సంఘర్షణ పడలేక యువత అరాచకాలవైపు పరుగెడితే ప్రగతిరథం ముందుకు కదులుతుందా? కాబట్టి యువత ఆలోచనలు సక్రమ దిశలోసాగాలి. పరిపక్వతతో యోచన చేయాలి. దూరదృష్టితో తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకుసాగాలి. యువత సమస్యలను పరిష్కరించడం, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపై యువతకు అవగాహన కలిగించి, ప్రపంచ నిర్మాణం వైపు యువతను కార్యోన్ముఖులను చేసి, పోరాడే బాధ్యతలను అప్పగించి, ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించడం, న్యాయ సంబంధమైన, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సంబంధమైన అంశాల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రపంచాన్ని పురోగమనంవైపు పయనించే విధంగా మార్గనిర్దేశనం చేసి, ప్రగతికి బాటలు వేయడమే అంతర్జాతీయ యువదినోత్సవం ముఖ్యోద్దేశం.నేడుప్రపంచం అనేకమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం,ఆర్థిక అసమానతలు, లింగవివక్షత వంటి సమస్యలతోపాటు ఉగ్రవాదం, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, హింస,శ్రమదోపిడీ, అత్యాచారాలు, అవినీతి, బాలకార్మిక వ్యవస్థ, లైంగిక హింస వంటివి మాత్రమే కాకుండా సామాన్య ప్రజలకు కావలసిన కూడు,గూడు, గుడ్డ, విద్య,వైద్యం, ఆరోగ్యం వంటి సమస్యలు కోకొల్లలుగా అగుపిస్తున్నాయి. పల్లెల్లో ఈనాటికీ పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి సమస్య వంటి ఎన్నో సమస్యలు తాండవిస్తున్నాయి. చాలా దేశాలు తీవ్రవాద సమస్యతో బెంబేలెత్తిపోతున్నాయి. సామ్రాజ్యవాద శక్తులు బలహీనదేశాలను కబళించడానికి ప్రయత్నిస్తున్నాయి. పొరుగుదేశాల అవసరాలను ఆసరాగా చేసుకుని, ఇతర దేశాల్లో ఉగ్రవాదానికి సహకరిస్తున్నాయి. అనునిత్యం ప్రజలు పేదరికంతో బతకలేక నానా అవస్థలు పడుతుంటే ఇదే అదనుగా భావించి కొన్ని దుష్టశక్తులు యువతలోని బలహీనతలను తమకు అనుకూలంగా మలచుకుని, వారిని వివిధ రకాల మాఫియా విషవలయాల్లోకి మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. యువశక్తి నిర్మాణానికి కాకుండా, విధ్వంసానికి వినియోగపడితే మానవ మనుగడే దుర్లభం.1999లో ఐక్యరాజ్యసమితి యువత కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 2020 నుండి ప్రతీ సంవత్సరం ఆగస్టు 12వ తేదీని అంతర్జాతీయ యువదినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రపంచం ఎదుర్కొంటున్న పెనుసవాళ్లను పరిష్కరించి, స్థానికంగా, జాతీయంగాను,అంతర్జాతీయంగాను, యువతను ప్రభావితం చేసి, చైతన్యం నింపి, వారి ప్రాధాన్యతను పెంచి, యువతను ఆయా సమస్యల పోరాటంలో ప్రత్యక్షంగా భాగస్వాములను చేయడానికి ఐ.రా.స నిర్ణయించింది. యువవాణిని, యువశక్తి అవశ్యకతను యువకుల రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవనాన్ని, యువ ప్రాధాన్యతను గుర్తిస్తూ, యువజనదినోత్సవం జరుపుకోవడం పరిపాటి. ప్రపంచవ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించి, యువత ద్వారా నూతన ప్రపంచ నిర్మాణానికి కార్యాచరణ ప్రకటించి, గత రెండు దశాబ్దాలుగా ఐ.రా.స నేతృత్వంలో అంతర్జాతీయ యువదినోత్సవాలు జరుపుతున్నాయి. ఇప్పటివరకు నిర్వహించిన యువదినోత్సవాలు అనుకున్నంత సఫలం కాలేదు. 2030 నాటికి సాంఘిక న్యాయం, శాంతిస్థాపన, విద్యను యువతకు అందించడం వంటి లక్ష్యాలతో ఐ.రా.స ముందుకు సాగుతున్నది. ప్రస్తుతం ప్రపంచం అనేక విషమ సమస్యలను ఎదుర్కొంటున్నది. ప్రజలు సక్రమంగా జీవించడానికి కనీస వసతులు కరవైనాయి. విద్య,వైద్య, ఆరోగ్య రంగాలు సంకట స్థితిలో ఉన్నాయి. విద్యాధిక యువత కొలువులు లేక నిష్క్రియాపరత్వంలో కొట్టుమిట్టాడుతున్నది. అవినీతితో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా మారిపోయాయి. కాసుల మోతలేకపోతే కార్యాచరణ సాగని దైన్యస్థితి ఏర్పడింది. అన్ని వ్యవస్థలు స్వార్థంతో నిండిపోయాయి. 2030వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా చేసుకుని, యువతకు తాము సాధించవలసిన నిర్దిష్ట లక్ష్యాలపై కర్తవ్యోపదేశం చేయాలి. యువభాగస్వామ్యం ప్రపంచ మనుగడకు ఆయువు పట్టు. యువతను విస్మరిస్తే భవిత ప్రశ్నార్థకం. ప్రతీ యేటా ప్రపంచవ్యాప్తంగా యువజన దినోత్సవాలు జరుగుతున్నా యి.ఎన్నో సందేశసారాంశాలు ప్రపంచ యువతకు అందించబడుతున్నాయి.అయినప్పటికీ యువతలో సరైన స్ఫూర్తిని రగిలించడంలో వైఫల్యం చెందుతున్నాం. యువతను జాగృతం చేయాలి. ●

# ప్రభుత్వ వైద్యంపై అవగాహన పెంచాలి

చిటుకుల మైసారెడ్డి

ఒకప్పుడు ప్రభుత్వ ఆస్పత్రుల అంటే భయం వేసేది. అక్కడ సౌకర్యాలు లేక డాక్టర్‌లు పట్టించుకోక సిబ్బంది దురుసు ప్రవర్తనతో ప్రజలు ఇబ్బందిపడేవారు. కాన్పు కోసం ఆస్పత్రికి వెళితే కనీస సౌకర్యాలు లేక గర్భిణులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఎంతో మంది బాలింతలు, పుట్టిన పసిగుడ్డులు మరణించిన సంఘటనలు కోకొల్లలు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అనేవిధంగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు ఉన్నా అక్కడికి వెళ్లాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చేది. ప్రాణాలతో ఇంటికి తిరిగి వస్తామో లేమో అన్న అనుమానం ఉండేది. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశంలో తెలంగాణ వైద్య రంగం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ప్రసవాల కోసం మహిళలు ప్రభుత్వ ఆస్పత్రులకే వచ్చేలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నాణ్యమైన వైద్యం అందిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులకు పోవాలంటే భయం ఉండేది. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనే సామెత. కానీ నేడు సర్కారీ దవాఖానాలోనే పురుడు పోసుకుంటా అని గర్భిణులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పిహెచ్‌సి నుండి



మండల, జిల్లా ఆస్పత్రులతోపాటు రాష్ట్రస్థాయి వరకు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య విధానం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఆస్పత్రిలో అన్ని పరికరాలు, మందులు, పరీక్షలు చేసే ల్యాబొరేటరీలు ఏర్పాటు చేశారు. సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ అయ్యేవరకు గర్భిణులకు అన్నిరకాల వైద్య సేవలు అందిస్తున్నారు. కెసిఆర్ కిట్ వల్ల బాలింతల, పసిబిడ్డల మరణాలు తగ్గాయి. ఇంకా రెండేళ్లలో కరోనా మహమ్మారి అరికట్టడంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య విధానం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. కెసిఆర్ కిట్ల ద్వారా బ్యాంక్ ఖాతాలలోకి 1176 కోట్ల జమ. 10.49 లక్షల మంది కెసిఆర్ కిట్ అందుకున్నారు. పథకం ప్రారంభం నాటికి 5.55 లక్షల మంది గర్భిణీలు రిజిస్ట్రేషన్ చేసుకోగా 2020-21 నాటికి ఆ సంఖ్య 6.34లక్షలు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో 2017-18లో 3.88 లక్షలు ప్రసవాలు జరగగా, 2020-21 నాటికి 5.20లక్షలు. ప్రభుత్వఆస్పత్రుల్లో పథకం ప్రారంభమైన ఏడాదికి 2.25లక్షల ప్రసవాలు కాగా,ఈ ఏడాది ఆసంఖ్య 2.77 లక్షలు. 1.23 లక్షల నుండి 1.49లక్షలకు పెరిగిన సాధారణ డెలివరీలు. ఐదేళ్లలో ప్రభుత్వఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య23 లక్షల 773కాగా,ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసవాలసంఖ్య 12లక్షల 82వేల 662 ఉన్నాయి.ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తోంది. ●

# స్వాతంత్య్ర సంగ్రామంలో నినాదాల పాత్ర



రుద్రరాజు

మనం పరాయి పాలన నుండి బయటపడటానికిస్వాతంత్య్ర సమర యోధులు చేసిన సంగ్రామం మొత్తం జాతిని అంతా ఏకత్రాటిపైకి తీసుకువచ్చింది. దీనికి మన సమర యోధులు భారతీయులలో ఉత్తేజాన్ని నింపడానికి స్ఫూర్తిదాయకమైన ఎన్నో నినాదాలు తీసుకువచ్చారు. ఆ నినాదాలు భారతీయులలో స్వాతంత్రకాంక్ష రగిలించి దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలను స్పందింపచేయగలిగాయి. ఈ నినాదాలు వలస పాలకుల హృదయాల్లో భీతిని కలిగించి మాతృభూమిని పరాయి బానిసత్వం నుంచి విముక్తి చేశాయి. భారత స్వాతంత్య్ర అమృతోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఉద్యమానికి స్ఫూర్తిని, ప్రేరణను అందించిన శక్తివంతమైన నినాదాలను గుర్తు చేసుకోవడం మన నైతిక కర్తవ్యంగా చెప్పవచ్చు. భారత్ నుంచి బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన ఉద్యమ గర్జన 'క్విట్ ఇండియా' నినాదం భారతీయుల హృదయాల్లో బలంగా నాటుకుపోయిన నినాదం. ఈ నినాదం బ్రిటిష్ పాలకులను భయకంపితుల్ని చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ స్వాతంత్య్రోద్యమాన్నే ఈ నినాదం ఓ మలుపుతిప్పింది. మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమప్పుడు స్వాతంత్య్ర పోరాటానికి స్ఫూర్తికలిగించే మంచి నినాదాలను సూచించాల్సిందిగా ఉద్యమకారులను కోరారు. అప్పుడు వారు సూచించిన పలు నినాదాలలో క్విట్ ఇండియా నినాదం గాంధీని బాగా ఆకర్షించింది. ఈ నినాదాన్ని స్వాతంత్య్రోద్యమంలో ఎనిమిది సార్లు జైలుకెళ్లిన ఆ ఉద్యమం నాటికి ముంబై మేయర్‌గా పనిచేస్తున్న 39ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ రూపొందించారు. యూసుఫ్ మెహర్ ఆలీ స్వాతంత్య్ర సమరయోధులు. సోషలిస్టు నాయకుడు. 1942లో బాంబే మేయర్‌గా ఎన్నికయ్యారు. నేషనల్ మిలీషియా,బాంబే యూత్ లీగ్, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఈ మూడు మెహర్ అలీ స్థాపించినవే. అలీ అనేక ఉద్యమాలను నడిపించారు. క్విట్ ఇండియా ఉద్యమంలోనే గాంధీ దేశప్రజలకు ఒక మంత్రాన్ని ఉపదేశిస్తున్నాని, దీన్ని తమ హృదయాల మీద ముద్రించుకోవాలని, ఆ మంత్రాన్నే శ్వాసించాలని అన్నారు. ఆ మంత్రమే డూ ఆర్ డై అంటే ఉద్యమ పోరులో పోరాడండి లేదా చావండి అనే పిలుపు. ఈ పోరాటంలో భారతీయులు స్వేచ్ఛావాయువులు పీలుస్తారని,లేదంటే అదిపొందే క్రమంలో ఆయువు కోల్పోతారని గాంధీ ఉద్వేగంగా ప్రసంగించారు. ఆ ప్రసంగం దేశం నలుమూలలో ప్రజలను జాగరూకం చేసింది. అప్పటి నుంచి క్విట్ ఇండియా, డూ ఆర్ డై రణన్నినాదంగా మారింది. సైమన్ గో బ్యాక్ నినాదం కూడా జనంలోకి చొచ్చుకుపోయింది. ఆనాటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వ పాలన మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడం కోసం బ్రిటిష్ పాలకులు సైమన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.అందులో ఒక్క భారతీయుడికి కూడా స్థానం కల్పించలేదు. అందరూ బ్రిటిష్ అధికారులే ఉన్నారు. ఈ సందర్భంలో 1928లో సైమన్ కమిషన్ ముంబై రేవులో దిగినప్పుడు సైమన్ గో బ్యాక్ నినాదాలతో యూసుఫ్ మెహరల్లీ నాయకత్వాన కొంత మంది నిరసన ప్రదర్శన జరిపారు. ఈనినాదాన్ని కూడా మెహరల్లీ సూచించారు. మెహరల్లీ ఆకర్షణీయమైన నినాదాలను రూపొందించడానికే పరిమితం కాకుండా క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు. దేశంలో విభిన్న ప్రాంతాల వారు మతాలు, వర్గాల వారు పలకరించుకోవడంలో సామాజిక నేపథ్యం మాత్రమే కనిపించేది. కానీ జాతీయ భావం వ్యక్తం అయ్యేదికాదు. అయితే స్వాతంత్య్ర సమరంలో ప్రజల మధ్య పలకరింపులలో మాతృభూమికి సంబంధించిన స్పర్శ ఉన్నప్పుడే జాతీయ భావం పెల్లుబుకుతుందని, దానికోసం పరితపిస్తూ జాతీయ భావం ఉట్టిపడేలా ఉండటానికి తీసుకువచ్చిన నినాదమే జైహింద్. భారతదేశానికి స్వాతంత్య్రాన్ని ఖరారు చేసిన ఆజాద్ హింద్ ఫౌజ్ వీరోచిత పోరాటంలో ఈ నినాదం జనించింది. మీరు నెత్తురు ఇస్తే, నేను స్వాతంత్య్రం అందిస్తానుఅంటూ రోమాంచిత ప్రకటన చేసిననేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఈ నినాదానికి స్ఫూర్తి జైహింద్. ఇది ఒక మహోన్నత త్యాగంనుంచి జన్మించిన నినాదం. జైహింద్ నినాదానికి జన్మనిచ్చినది ఆజాద్ హింద్‌ఫౌజ్. అయితే ఈపదాన్ని ఎంపిక చేసిన వారు అబిద్‌హసన్ సెఫ్రానీ. భారతీయులని ఇప్పటికీ కదలిస్తున్న నినాదం జైహింద్.స్వతంత్ర భారతంలో ఈనినాదం ఇవ్వని రాజకీయపక్షం లేదు.పలకని నాయకుడు కూడా దాదాపు కనిపించడు. ఈ ఉపన్యాసం ముగింపులో అయినా వినిపించే మాట జైహింద్. స్వేచ్ఛా స్వాతంత్య్రాల కోసం వెల్లువై సాగిన జాతీయోద్యమంలో దేశభక్తిని చాటే నినాదం. 'వందేమాతరం'. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా సాగిన వందేమాతరం స్ఫూర్తిదావానలమై భారత ఉపఖండమంతా విస్తరించింది. 'వందేమాతర ఉద్యమం' చరిత్రకెక్కింది. భవిష్యత్ రాజకీయాలకు ఎందరో చరితార్థులను అందించింది వందేమాతరం. బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం.అహింసాయుత భారతస్వాతంత్య్ర ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడింది. స్వాతంత్య్రం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది.బాలగంగాధర్ తిలక్ నినాదం కోట్లాదిమందిలో స్వాతంత్య్రేచ్ఛను రగిలించింది. ఈ నినాదం స్వాతంత్య్రం నా జన్మహక్కు అది సాధించి తీరుతాను అంటూ భారతీయులలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన నినాదం ఇది. స్వేచ్ఛ కోసం ప్రపంచ మానవాళి చేపట్టిన ఈ ఉద్యమాలకు కూడా ఈ నినాదం తలమానికమైంది అని చెప్పడంలో అతిశయోక్తిలేదు. ఈ నినాదం దేశ ప్రజలను స్వేచ్ఛాస్వాతంత్య్రం కోసం పోరాడటానికి ప్రేరేపించడమే కాక, వేలాదిప్రజల హృదయాల్లో దేశంపై ప్రేమను ఉరకలెత్తించింది. భారతీయతే ఆత్మగా స్వరాజ్య ఉద్యమం జరగాలని ఆశించిన మదన్‌మోహన్ మాలవీయ నినాదం 'సత్యమేవ జయతే'.సత్యమేవ జయతే అంటే ఎప్పటికైనా సత్యమే జయిస్తుంది అనిఅర్థం. సత్యమేవ జయతే అనే ఈ ఉపనిషద్‌వాక్యాన్ని పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా ప్రస్థావిస్తే,దాన్ని మనం జాతీయ నినాదంగా స్వీకరించాం. ఇది మన జాతీయ చిహ్నం మీద కూడా ఇదే ఉంటుంది. 2918లో భారత జాతీయ కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా ఈ నినాదాన్ని నినదించారు. ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగ్గ నినాదం 'ఇంక్విలాబ్ జిందాబాద్'. ఇది పలకగానే మనకు భగత్‌సింగ్ గుర్తుకువస్తారు. ఈ నినాదం స్వాతంత్య్ర సమరంలో స్ఫూర్తిదాయక నినాదంగా నిలిచింది. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటే విప్లవం వర్ధిల్లాలి అని అర్థం. ఈ నినాదాన్ని ప్రముఖ ఉర్దూకవి, ప్రఖ్యాత స్వాతంత్య్ర సమర యోధుడు మౌలానా హస్రత్ మోహానీ రూపొందించారు. ఇది భగత్‌సింగ్ కు అమితంగా నచ్చింది. అత్యంత ప్రభావవంతమైన ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని షహీద్ భగత్‌సింగ్ విస్తృతంగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. భారతీయ యువతలో దేశభక్తి భావనను, స్వాతంత్య్రేచ్ఛను జాగృతం చేసి సంగ్రామంలో పాల్గొనేవిధంగా ప్రేరేపించింది. ఇవేకాకుండా ఇంకా ఇలాంటి మరెన్నో నినాదాలు స్వాతంత్య్ర సంగ్రామంలో ప్రధానపాత్రే పోషించి మనకు సంపూర్ణ స్వరాజ్యాన్ని అందించాయి. ●

# అగ్నివీర్ మహిళా సైనికుల రిక్రూట్‌మెంట్



## మూడు రాష్ట్రాల అభ్యర్థులకు బెంగళూరులో నియామక ర్యాలీ

**బెంగళూరు, ఆగస్టు 10:** అగ్నివీర్ మహిళా అభ్యర్థుల నియామకాన్ని వచ్చే నవంబరు ఒకటినుంచి మూడువరకూ నిర్వహించనున్నారు. అగ్నివీర్ జనరల్ విభాగం సైనిక నియామకాలకోసం మహిళా అభ్యర్థులకు రిక్రూట్‌మెంట్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రక్షణశాఖ ప్రకటించింది. బెంగళూరు రిక్రూటింగ్ కార్యాలయం ఆధ్వర్యంలో మానెక్‌షా పెరేడ్ గ్రౌండ్‌లో కర్ణాటక, కేరళ, కేంద్రపాలితప్రాంతం లక్షద్వీప్, మాహేలకు సంబంధించిన మహిళా అభ్యర్థులకు ఈ ఎంపిక జరుగుతుంది. ఇందుకు అగ్నివీర్ జనరల్‌డ్యూటీ మహిళా ర్యాలీ ఈ పేరేడ్‌గ్రౌండ్‌లోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత సైన్యంలో ఇకపై మహిళా మిలిటరీపోలీస్‌లుంటారని బెంగళూరు కార్యాలయం అధికారులు తెలిపారు. వయసు, విద్యార్హత, ఇతర కేటగిరీల వివరాలను ప్రనత్యేకేటగిరీలల్లో నియామకాలకోసం హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగ్‌జోన్ బెంగళూరు ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈనెల 10వ తేదీ నుంచి సెప్టెంబరు ఏడు వరకూ ఉంటాయని బెంగళూరు ఆర్ఒ తెలిపింది. జాయిన్ ఇండియన్ ఆర్మీ డాట్ ఎన్ఐసిడాట్‌ఇన్ వెబ్‌సైట్ లోనే అప్‌లోడ్ చేయాలని, విజయవంతంగా రిజిష్టరు అయిన అభ్యర్థులకు అడ్మిట్‌కార్డులు వారి రిజిస్టరు ఇమెయిల్ చిరునామాలకే వచ్చే అక్టోబరు 12నుంచి 31వ తేదీలోపు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# కొత్త భవనంలోనే ఇక పార్లమెంటు శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 10:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొత్త పార్లమెంటు భవనంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. చేతితో అల్లిన మీర్జాపూర్‌కుషన్ కార్పెట్లు, మధ్యప్రదేశ్; రాజస్థాన్‌లనుంచి తెచ్చిన రంగురాళ్లను కొత్తభవనంలో వినియోగిస్తున్నారు. మహారాష్ట్రనుంచి రప్పించిన టేకు ఫర్నిచర్‌ను ఇంటీరియర్ డిజైన్లకు వినియోగిస్తున్నట్లు నిర్మాణ ఏజెన్సీ లుప్రకటించాయి. మహారాష్ట్రనుంచి ఫర్నిచర్ ఇప్పటికే చేరుకున్నది. ఫ్లోరింగ్, ఇంటీరియర్ పనులు పూర్తికావస్తున్నట్లు వెల్ల డించారు. గత వారంలోనే ప్రభుత్వం లోక్‌సభలో 70శాతం పనులు ప్రగతిపథంలో ఉన్నాయని, ఈ కొత్తప్రాజెక్టు 2022 నవంబరునాటికి పూర్తవుతుందన్న లక్ష్యం సాధిస్తుందని తెలిపింది. జాతీయ స్థాయి ప్రాధాన్యతకలిగిన ప్రాజెక్టు కావడంతో ఇకపై గడువు పెంచే ప్రసక్తేలేదని ప్రభుత్వం వెల్లడించింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొత్త పార్లమెంటు భవనంలోనే నిర్వహించేందుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్లమెంటు భవనంలోని కొన్ని విభాగాలు వచ్చే నవంబరు 26నుంచి ప్రారంభం అవుతాయని, ఆరోజు రాజ్యాంగ దినోత్సవం కావడంతో పవిత్రదినాన ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ముహూర్తం ఖరారుకావాల్సి ఉందని తెలిపారు. సెంట్రల్ విస్టా అభివృద్ధిప్రాజెక్టుకింద ప్రధానిమోడీ ప్రతిష్టాత్మకప్రాజెక్టును అనుకున్న వ్యవధిలోపు పూర్తిచేస్తామని చెపుతున్నారు. 2020 డిసెంబరులోనే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ భవనానికి ఝుశంకుస్థాపన చేసారు. గతనెలలో ఆయన భవనంపై కప్పుపై జాతీయ చిహ్నాన్ని ఆవిష్కరించారు. టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కొత్త పార్లమెంటుభవనాన్ని నిర్మిస్తోంది. కొత్తభవనంలో గొప్ప రాజ్యాంగ హాలు ఉంటుంది. భారతప్రజాస్వామ్య వారసత్వం తెలియజెప్పేవిధంగా ఈ విభాగం ఏర్పాటవుతోంది. ఎంపిలకు లాంజ్, లైబ్రరీ, లెక్కకు మించిన కమిటీలకు గదులు, భోజన శాలలు, విశాలమైన పార్కింగ్‌ప్రాంతం ఏర్పాటయ్యాయి. కామన్ సెంట్రల్‌సెక్రటేరియట్‌తోపాటు మూడు కిలోమీటర్ల రాజ్‌పథ్‌నుంచి రాష్ట్రపతిభవన్‌వరకూ ఆపై ఇండియా గేట్‌వరకూ పునరుద్ధరిస్తున్నారు. అలాగే ప్రధానమంత్రి, కొత్త ఉపాధ్యక్షుడికి నివాస, ఆఫీసు భవనాలు కూడా కొత్తవి పూర్తి అవుతున్నాయి. ఈ ప్రాజెక్టుపరిధిలో ప్రభుత్వం కొత్తప్రధాని ఆఫీసు అంటే పిఎంకు సంబంధించిన సెక్రటేరియట్‌కూడా ఉంటుంది.

ఇండియా హౌస్, జాతీయభద్రతా మండలి సచివాలయం కూడా విశాలంగా ఏర్పాటవుతున్నాయి.

# ఒక్కరోజులోనే 5.05 లక్షల కొత్తకేసులు

## ప్రపంచంలో 59.15 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు - 75,885 మందికి చేరుకున్న మరణాలు

**జెనీవా, ఆగస్టు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. రోజురోజుకూ మొత్తం కేసులు పెరుగుతున్నాయి. కొత్తకేసులపరంగా గడచిన 24 గంటల్లో 5,05,489 కేసులు నమోదయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,885 మందికికరోనాసోకుతుంటే వారిలో 826.5 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో బుధవారం నాటికి మొత్తం 59.15 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.42 లక్షలమంది చనిపోయారు. మరో 44,129 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.16 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.78 కోట్లకుపైగా కరోనాసోకి వారిలో 18.86 లక్షలమంది చనిపోయారు. 9504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.94 కోట్లకుపైగా ఉంటే మరో 64.77 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.17 కోట్లమందికిపైగా కరోనాసోకి 15.09 లక్షలమంది చనిపోయారు. మరో 9900 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.48 కోట్లకుపైగా ఉంటే మరో 54.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.48 కోట్లమందికిపైగా కరోనాసోకి 14.53 లక్షలమంది చనిపోయారు. మరో 13,013 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.56 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 77.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.27 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.19 లక్షలమంది చనిపోయారు. మరో 10,575 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.52 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,73,219 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.17 కోట్లకుపైగా కేసులునమోదయ్యాయి. 17,751 మంది చనిపోయారు. రికవరీలు 1.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,46,798 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

# పంజాబ్ మాజీ మంత్రి మజీతియాకు బెయిల్



**ఛండీఘర్,ఆగస్టు 10:** పంజాబ్ శిరోమణి అకాలిదళ్ నేత బిక్రమ్‌సింగ్ మజీతియాకు పంజాబ్ హర్యానా హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. మాదకద్రవ్యాల కేసులో మజీతియాను పోలీసులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. హైకోర్టు డివిజన్‌బెంచ్ న్యాయమూర్తులు ఎంఎస్ రామచంద్రరావు, సురేశ్వర్ ఠాకూర్‌లు మజీతియా బెయిల్ అభ్యర్థనపై బుధవారం తీర్పును వెల్లడించినట్లు మజీతియా కౌన్సెల్ అర్షదీప్‌సింగ్ ఖ్లేర్ తెలిపారు. మజీతియా ఫిబ్రవరి 20వ తేదీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత కోర్టులో లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన పాటియాల జైలులో ఉంటున్నారు. డివిజన్ బెంచ్ తన ఉత్తర్వులను గత జులై 29వ తేదీ రిజర్వులో ఉంచింది. మజీతియా గత మే23వ తేదీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదుచేసిన కేసులో తనకు బెయిల్‌మంజూరుచేయాలని అభ్యర్థించారు. ఎన్‌డిపిఎస్ చట్టాన్ని మజీతియాపై పోలీసులు ప్రయోగించారు. గత ఏడాది డిసెంబరు 20వ తేదీనే గత కాంగ్రెస్‌ప్రభుత్వంలో ఆయనపై కేసునమోదయింది. శిరోమణి అకాళిదళ్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ బావమరిది కాగా కేంద్రమాజీ మంత్రి హర్‌సిమ్రత్‌కౌర్‌కు సోదరుడు. తనను కావాలిన టార్గెట్‌చేసేందుకే తనను ఈకేసులో ఇరికించారని మజీతియా తన వాదనలు వినిపించారు. గతంలో కాంగ్రెస్‌ప్రభుత్వం తన అధికార దుర్వినియోగానికి పాల్పడి రాజకీయ ప్రత్యర్థులపైప్రతీకారానికి పాల్పడి ఈకేసులునమోదుచేసిందని వెల్లడించారు. తనపై నమోదుచేసిన కేసు కేవలం రాజకీయ కక్షకు సంబంధించిన కేసేనని ఆయన తెలిపారు. ఫిబ్రవరిలోమోహాలి కోర్టు మజీతియా బెయిల్ అభ్యర్థనను తిరస్కరించింది. ఆతార్వత 24వ తేదీ ఆయన కోర్టులో లొంగిపోయారు. మేనెలలో సుప్రీంకోర్టు తలుపుతట్టిన మజీతియాను హైకోర్టుకువెళ్లాలనిసూచించింది. అంతకుముందు సర్వోన్నత న్యాయస్థానం పంజాబ్‌పోలీసులను మాజీ పంజాబ్‌మంత్రిని ఫిబ్రవరి 23వరకూ అరెస్టుచేయవద్దనిదీనివల్లఆయన పంజాబ్ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆదేశాలు జారీచేసింది.

## మందుపాతరలు పేల్చడంతో 15 మంది సైనికులు మృతి

**బుర్కినాఫాసో, ఆగస్టు 10:** ఉత్తర బుర్కినా ఫాసోలో రెండు శక్తివంతమైన పేలుళ్ల జరగడంతో 15 మంది సైనికులు చనిపోయారు. గ్రామీణ ప్రాంతంలోని బామ్‌ప్రాదేశిక ప్రాంతంలో పౌరులు, సైనికులను సహజంగానే ఇస్లామిస్ట్ ఉగ్రవాదులు టార్గెట్‌చేసి హత్యలకు పాల్పడు తున్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. No. 325 OF 2022
BETWEEN :
ICICI BANK LIMITED ...APPLICANT
AND
Mr. MUDDADA LOKESH AND ANOTHER ...DEFENDANTS
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Muddada Lokesh,
S/o. Rambabu Muddada
Aged about 26 Years, Occ. : Self Employee, R/o. 3-3-238, Chappla Bazar, Kachiguda, Near Veerappa Yadav Marg, Hyderabad- 500027, Telangana State.
Email ID : lokesh@1995gmail.com
...Defendant No.1
Please take the summons in the above OA/325/2022 filed by the Applicant for Recovery of money of Rs.22,53,550/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu edition daily newspaper in "HYDERABAD" Edition, TELANGANA and posted the matter to 06.09.2022.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 06.09.2022 at 10:30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 05th day of Aug, 2022.
(By order of the Court)
Asst. Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలు

**శ్రీనగర్, ఆగస్టు 10:** జమ్మూకశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలకు ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలు కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన ఉగ్రమూకలు ఎదురు కాల్పులకు తెలబడ్డారు. ఈ కాల్పుల్లో ఉగ్రవాద సంస్థ ఎల్ఇటి (టిఆర్ఎఫ్)కి చెందిన ముగ్గురు ఉగ్రవాదులు, ఉగ్రవాది లతీఫ్ రాథర్‌తో పాటు కొనసాగుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రాహుల్ భట్, అమ్రీన్ భట్‌తో పాటు పలువురు పౌరుల హత్యల్లో ఉగ్రవాది లతీఫ్ ప్రమేయం ఉందని కశ్మీర్ ఎడిజిపి విజయ్ కుమార్ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.

# తైవాన్‌పై ఇక బలప్రయోగమే!

## స్పష్టం చేసిన చైనా



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** తైవాన్‌లో వేర్పాటు వాదాన్ని అసలు సహించమని బుధవారం చైనా పునరుద్ఘాటించింది. అవసరమయితే ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలప్రయోగం చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది. నాన్సీ పెలోసి పర్యటన అనంతరం తైవాన్ చుట్టుపక్కల భారీ ఎత్తున చైనా యుద్ధ విన్యాసాలు ప్రారంభించిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. చైనాకు చెందిన తైవాన్ అఫైర్స్ ఆఫీస్ ఈ మేరకు శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఆర్థిక తాయిలాలు, సైనిక బలం సాయంతో తైవాన్‌ను ఏ విధంగా వశం చేసుకుంటామో దీనిలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రశాంతంగా విలీనం కావడానికి అవసరమైన అవకాశాలను కల్పిస్తాం. అదే సమయంలో ఏ విధమైన వేర్పాటు వాదానికి చోటు లేదు. బలప్రయోగ అవకాశాలను తోసిపుచ్చడంలేదు. విలీనానికి అవసరమైన ఏ చర్య తీసుకోవడానికైనా ఆప్షన్‌ను సిద్ధంగా పెట్టుకొన్నాం. వేర్పాటువాదులు, బాహ్య శక్తులు లక్ష్మణరేఖను దాటడమే మేము కఠి చర్యలు తీసుకొనేలా పురిగొల్పుతాయి అని ఈ శ్వేత పత్రంలో పేర్కొన్నారు. చైనా చివరిసారిగా 2000 సంవత్సరంలో శ్వేత పత్రాన్ని విడుదల చేసింది. దాదాపు 22 యేళ్ల తర్వాత భారీ సైనిక విన్యాసాల మధ్య మరోసారి ఈ పత్రాన్ని విడుదల చేయడం గమనార్హం. 1990 తర్వాత తైవాన్‌లో నియంతృత్వం పోయి ప్రజాస్వామ్యం వచ్చింది. ఆ తర్వాత ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చింది. 2016లో త్సాయి యింగ్ వెన్ అధికారంలోకి వచ్చాక చైనాతో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# భారత్ పర్యాటకులపై నేపాల్ నిషేధం

**ఖత్మాండూ, ఆగస్టు 10:** భారత్‌లో కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తుండడంతో పొరుగుదేశం నేపాల్ అప్రమత్తమైంది. భారత్ నుంచి వచ్చే పర్యాటకులు తమ దేశంలోకి ప్రవేశించకుండా నేపాల్ నిషేధం విధించింది. ఇటీవల ఝులాఘాట్ సరిహద్దు ప్రాంతం మీదుగా భారత్ నుంచి బైతడి జిల్లాకు వచ్చిన నలుగురు భారతీయ పర్యాటకులకు కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని అధికారులు తెలిపారు. వారిని వెంటనే తిరిగి వెళ్లిపోవాల్సిందిగా ఆదేశించామన్నారు. భారత్ నుంచి తిరిగి వచ్చే నేపాలీయుల కారణంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నందున పర్యాటకులపై నిషేధం విధించామన్నారు. ఒక్కరోజే నేపాల్‌లో వెయ్యికిపైగా కేసులు నమోదయ్యాయి.

మరోవైపు టిబెట్‌లో కేసులు పెరుగుతుండడంతో బౌద్ధ నేతల సంప్రదాయ గృహమైన పోటాలా సౌధాన్ని మంగళవారం నుంచి మూసివేస్తున్నట్లు చైనా ప్రకటించింది.

## పంద్రాగస్టున సిక్కుల జెండా ఎగురవేయాలంటూ

# పంజాబ్‌లో చిచ్చురేపిన శిరోమణి ఎంపి



**ఛండీగఢ్, ఆగస్టు 10:** 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా'ను బహిష్కరించాలని శిరోమణి అకాలీదళ్ ఎంపీ సిమ్రన్ జిత్ సింగ్ మాన్ పంజాబ్ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా పంద్రాగస్టున జాతీయ జెండాకు బదులు సిక్కులకు చెందిన 'కేసరి' జెండాలను ఎగురవేయాలని ఆయన చేసిన వ్యాఖ్యలు పంజాబ్‌లో తీవ్ర దుమారం రేపాయి. మరో అడుగుముందుకేసి భారత దళాలను 'శత్రువు' శక్తులుగా పేర్కొన్నారు. ఖలిస్తాన్ ఉగ్రవాది అయిన జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే ఆ శత్రు శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందాడని వ్యాఖ్యా నించారు. మరో వేర్పాటువాద నాయకుడు గురు పత్వంత్ సింగ్ పన్నూన్ ఓ విడియోలో పంజాబ్ ప్రజలు త్రివర్ణ పతాకాన్ని కాల్చేసి, ఖలిస్తానీ జెండాలను ఎగుర వేసేలా ప్రేరేపించారు. బిజెపితో పాటు పంజాబ్‌ల్లో అధికారి ఆప్ పార్టీ మాన్, పన్నూన్ వ్యాఖ్యలను ఖండించాయి.'హర్ ఘర్ తిరంగా' బహిష్కరించాలనడం శిరోమని అకాలీదళ్ నిజ స్వభావాన్ని బయట పెడుతుందని ఆప్ అధికార ప్రతినిధి మల్వీందర్ సింగ్ కాంగ్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం వేలాది పంజాబీలు తమ ప్రాణాలను త్యాగం చేశారు. కాబట్టి మాన్కు ఎవ్వరూ ప్రాముఖ్యత ఇవ్వకూడదు. జాతీయ జెండా పట్ల మాకు ఎల్ల ప్పుడూ గౌరవం ఉంది అని మల్విం దర్ అన్నారు. పంజాబ్ బిజెపి నాయ కుడు వినీత్ జోషి గురు పత్వంత్‌సింగ్ పన్నూన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజ లు ఖలిస్తాన్‌ను తిస్కరించారని, కష్టపడి సంపా దించిన శాంతి విలువను అర్థం చేసుకున్నారన్నారు.

# ఎంపిల వినతి మేరకే పార్లమెంట్ సమావేశాలు వాయిదా: మంత్రి ప్రహ్లాద్ జోషి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ఎంపీల వినతి మేరకు షెడ్యూల్‌కు రెండు రోజులు ముందుగానే నిరవధికంగా వాయిదా వేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. పార్లమెంట్ సమావేశాలను షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 12 కంటే ముందుగానే ముగించడం తీవ్ర అసంతృప్తికి గురించేసిందని, సభను నడిపే ఉద్దేశం ప్రభుత్వానికి ఏమాత్రం లేదని కాంగ్రెస్ పార్టీ చేసిన వ్యాఖ్యలపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పం దించారు. సభలో చర్చ జరగా లంటూ బయటకు చెప్పు కుంటూ అంతరాయం కలిగించడం, వాకౌట్ చేయడం ప్రతిపక్షాల ఎజెండాగా మారిందని విమర్శించారు.'ప్రతిపక్షాలు చెబు తున్నట్లుగా వర్షాకాల సమావేశాలను షెడ్యూల్ కంటే 4 రోజులు కాదు, 2 రోజులు ముందుగా వాయిదా వేశాం. ప్రతిపక్ష సభ్యులు సహా పలువురు ఎంపీలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందంటూ సభలో కాంగ్రెస్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందిస్తూ, అవినీతి ఆరోపణలకు సంబంధించి ఒక కుటుంబం వ్యక్తిగత సమస్యలపై పార్లమెంట్ సమయాన్ని వృధా చేశారు. ప్రజాప్రయోజనాల కంటే ఒక కుటుంబాన్ని రక్షించడానికే ఎక్కువ ఆసక్తి చూపారు' అని ఎత్తిపొడిచారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ, రాహుల్‌ని ఇడి పలుమార్లు ప్రశ్నించిన విషయం విదితమే.

## ఒక్కరోజులో కరోనా కేసులు 16,047, మృతులు 54 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,90,697

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,047 కేసులు నమోదయ్యాయి.

## నుపుర్‌శర్మ ఎఫ్ఐఆర్‌లన్నీ ఢిల్లీ పోలీసులకు బదలాయింపు

### అన్ని ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ఒక టివి కార్యక్రమంలో మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి అధికార ప్రతినిధి నుపుర్ శర్మపై దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ముస్లిం దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఒకరకంగా హింసకు కూడా దారితీసింది. దీంతో భారత్‌లోని వివిధ రాష్ట్రాల్లో నుపుర్‌పై పోలీసులు ఇతర ఫిర్యాదులతో పాటు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. నుపుర్‌శర్మపై నెలకొన్న వ్యతిరేకతకు స్పందించిన బిజెపి ఆమెను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. నుపుర్‌పై వివిధ ప్రాంతాలల్లో నమోదైన అన్ని రకాల అభియోగాలను ఒక్కచోట చేర్చాలని సుప్రీంకోర్టు ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. విచారణ పూర్తయ్యేవరకు శర్మకు రక్షణ కల్పించాలని జస్టిస్ సూర్యకాంత్, జెబి పార్దివాలాలతో కూడి బెంచ్ ఢిల్లీ పోలీసులకు స్పష్టం చేసింది. ఢిల్లీ పోలీసులకు విచారణకు అనుకూలంగా ఉండేటట్లు ఆమెపై నమోదైన, నమోదు కానున్న మరే ఇతర ఫిర్యాదులు కూడా ఢిల్లీ పోలీసుల విచారణలో ఉండేలా ఉన్నత న్యాయస్థానం అనుమతించింది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టుకు చేర్చాలని శర్మ కూడా గతంలో కోరారు. ఎఫ్ఐఆర్‌లు ఢిల్లీ పోలీస్ శాఖలోని వ్యూహాత్మక ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో ఉంటాయని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. ఒక టివి ఇంటర్వ్యూలో ప్రొఫెట్‌పై వర్మ చేసిన వ్యాఖ్యలను భారత్‌లోనే కాక గల్ఫ్ దేశాల్లోనూ తీవ్రంగా ఖండించారు. పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.

# లాలూజీ.. మీ ఇంట్లోకి పాము మళ్లీ వచ్చింది!

## నితీశ్‌తో పొత్తు నేపథ్యంలో బిజెపి కౌంటర్

**పాట్నా, ఆగస్టు 10:** అనేక రాజకీయ నాటకీయ పరిణామాల తర్వాత బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతోంది. బిజెపితో బంధాన్ని తెంచుకున్న జెడియు నేత నితీశ్ కుమార్ కొద్ది సేపట్లోనే ఆర్జేడీతో పొత్తుపెట్టుకుని పాత సంబంధాలను పునరుద్ధరించుకున్నారు. అయితే నితీశ్ తీరుపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. తాజాగా కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ట్విట్టర్ వేదికగా, లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశిస్తూ కొత్త పొత్తుపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఐదేళ్ల క్రితం లాలూ చేసిన ఓ ట్వీట్‌ను ఉటంకిస్తూ' మీ ఇంట్లోకి పాము చొరబడింది' అని రాసుకొచ్చారు. అయితే దీని వెనుక ఉద్దేశమేంటంటే 2017లో ఆర్జేడీతో తెగదెంపులు చేసుకున్న నితీశ్ కుమార్, బిజెపితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఆ తర్వాత నితీశ్‌ను ఉద్దేశిస్తూ లాలూ అప్పుడు ఓ ట్వీట్ చేశారు. 'నితీశ్ ఓ పాము లాంటి వ్యక్తి. పాటు ఎలాగైతే కుబుసం విడుస్తుందో.. నితీశ్‌కు కూడా ప్రతి రెండేళ్లకోసారి కొత్త చర్మం వస్తుంది. ఇందులో ఏమైనా సందేహాలున్నాయా? అని అప్పట్లో జెడీయు నేతపై విరుచుకుపడ్డారు. ఈ ట్వీట్‌ను ప్రస్తావిస్తూ కేంద్రమంత్రి గిరిరాజ్ విమర్శలు చేశారు. ఆ పాటు ఇప్పుడు మీ ఇంట్లోకి మళ్లీ వచ్చింది అంటూ చురకలంటించారు. 2015 బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జెడియు, ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి మహా కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో విజయం సాధించాయి. అప్పుడు నితీశ్ సిఎం అవ్వగా, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ డిప్యూటీ సిఎంగా ఉన్నారు. అయితే రెండేళ్లకే వీరి బంధానికి ముగింపు పలుకుతూ నితీశ్ కూటమి నుంచి తప్పుకొన్నారు. ఆ తర్వాత బిజెపితో జతకట్టుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2020 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో మళ్లీ నితీశ్ సిఎం అయ్యారు. అయితే కూటమి ప్రభుత్వానికి తానే సారథ్యం వహిస్తున్నప్పటికీ, బిజెపి పార్టీ తన మాటను చెల్లుబాటు కానివ్వట్లేదని గతకొంతకాలంగా నితీశ్ అసంతృప్తిగా ఉన్నారు. తన రాజకీయ మనుగడకు బిజెపి నుంచి ముప్పు ఉందని భావించి, వెంటనే తన రాజకీయ చతురతను ఉపయోగించారు. బిజెపితో బంధాన్ని తెంచుకుని, మళ్లీ ఆర్జేడీతో చేతులు కలిపారు. కొత్త పొత్తు చర్చల సందర్భంగా నితీశ్, తేజస్వీతో మాట్లాడుతూ, గతమంతా మర్చిపోదామని, కొత్త అధ్యాయాన్ని ప్రారంభిద్దామని చెప్పినట్లు ఆర్జేడీ వర్గాలు తెలిపాయి.



తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయము, ఆందోల్-జోగిపేట్, సంగారెడ్డి జిల్లా.
ఇ-మెయిల్: meandolejogipet@gmail.com
టెండరు ప్రకటన నం.:MCAJ/Engg/SDF/001/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ:08.08.2022
ఆందోల్-జోగిపేట మునిసిపాలిటీ యందు SDF క్రింద వివిధ అభివృద్ధి పనులకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫాంపై టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. అంచనా విలువ: రూ.2500.00 లక్షలు. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 10.08.2022. టెండరు దాఖలుకు చివరి తేదీ మరియు సమయము: 17.08.2022న ఉ.10.30గం.లు. సాంకేతిక బిడ్ తెరచు తేదీ మరియు సమయము: 17.08.2022న ఉ.10.30గం.లు. ఆర్థిక బిడ్ తెరచు తేదీ మరియు సమయము: 17.08.2022న ఉ.10.30గం.వరకు.
DIPR.No.5493-PP/CL/Advt/1/2022-23 తేదీ: 10.08.2022 సం/-.కమిషనర్, ఆందోల్-జోగిపేట మునిసిపాలిటీ.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం.21/EE(R&B)/CBD/DB/HD/e-proc/22-23/465, తేదీ: 08.08.2022
పని పేరు: (ఎ) హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ యందు గల IC-176 లో నిర్దేశిత సివిల్ మరియు సానిటరీ పనులు: (బి) హైదరాబాద్, కుందన్‌బాగ్‌లోని క్వార్టర్స్ నెం. T 1/6 (కృష్ణా బ్లాక్, ఆరవ అంతస్తు)లో కప్‌బోర్డులలో చెమ్మను తగ్గించేందుకు వీలుగా లీకేజీలను అరికట్టడం మరియు నిర్దేశిత సివిల్ మరమ్మతు పనులు, (రెండవ పిలుపు), (సి) హైదరాబాద్, ఎ.సి.గార్డ్స్‌లోని P/o R&B కార్యాలయ కాంప్లెక్సు యందు నిర్దేశిత సివిల్ మరమ్మతు పనులు-3వ పిలుపు: (డి) హైదరాబాద్, గ్రీన్‌ల్యాండ్స్‌లోని ఎలక్ట్రికల్ సెక్షన్ కార్యాలయములో పాడైపోయిన పైకప్పునకు నిర్దేశిత సివిల్ మరమ్మతు పనులు-రెండవ పిలుపు: మొత్తం ECV రూ.3,43,831/-, డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 08.08.2022న మ.3.00 గం.లు, డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 12.08.2022న మ.3.00 గం, బిడ్ తెరుచు తేదీ: 12.08.2022న మ.3.30 గం.ల తర్వాత. ఫోన్ నెం: 9440818112. తదుపరి వివరాలకు https://www.eprocurement.gov.in ను దర్శించండి. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కేంద్రీయ భవనముల డివిజన్, హైదరాబాద్.
DIPR.No.1250-DP/CL/Advt/1/2022-23, తేదీ: 10.08.2022

# దొర పాలనలో ఆగమవుతున్న బిడ్డల చదువులు

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పగిలిన గచ్చులు, పెచ్చులూడే గోడలు, రాని పుస్తకాలు, లేని యూనిఫాంలు, వానొస్తే వరండాలో, ఎండొస్తే ఆరు బయట, కెసిఆర్ పాలనలో ఆగమైన మన బిడ్డల చదువులు అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ఏంది దొర నీశాడిజం అంటూ సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. ప్రైవేటు బడిలో చదివించలేము, పైలమంటూ సర్కారుబడికి పంపలేము, ఎందుకు దొర నీ పాలనలో మాపై పైశాచికత్వం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల దుస్థితి, బడులకు వెళ్లలేని బిడ్డల పరిస్థితిపై బుధవారం మల్లారం గ్రామం, పినపాక మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక ఫోకస్ అంటూ రేవంత్ సోషల్ మీడియా వేదిక వీడియోను విడుదల చేశారు. ఈ ఉద్యమ ద్రోహి పాలనలో ప్రభుత్వబడుల దుస్థితిపై తెలంగాణకాంగ్రెస్‌పోరు, దొరఅరాచక రాజ్యాంపై సోషల్ మీడియావేదికగా పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి మలి ఉద్యమ హోరు ప్రకటించారు.

# వైఎస్సార్ ముఖ్య అధికార ప్రతినిధిగా కొండా రాఘవరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధిగా కొండా రాఘవరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కొండా రాఘవరెడ్డిని ముఖ్యఅధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇప్పటికే రాఘవరెడ్డి పార్టీలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# షూటింగ్‌ల బంద్‌పై బాలకృష్ణ ఆగ్రహం



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** నిర్మాణ వ్యయం నియంత్రించేందుకు నిర్మాతల మండలి (ప్రొడ్యూసర్స్ గిల్డ్) తీసుకున్న సినిమా షూటింగ్‌ల బంద్‌పై సినీ హీరో నందమూరి బాలకృష్ణ మండి పడ్డారు. చిత్రీకరణలు ఆపిన ప్రొడ్యూసర్స్ గిల్డ్ వ్యవహారాలపై అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో బుధవారం షూటింగ్ షెడ్యూల్ వేయాలని దర్శక,నిర్మాతలకు విజ్ఞప్తిచేశారు. బాలకృష్ణ సినిమాకు సంబంధం చిన షూటింగ్ ఈ నెల 15వ తేదీ నుండి టర్కీలో చిత్రీకరణ జరగనుంది. కాగా బాలకృష్ణ బాటలోనే మరికొందరు హీరోలు కూడా షూటింగ్ షెడ్యూల్ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మరోవైపు బాలకృష్ణకు నచ్చచెప్పేందుకు ప్రొడ్యూసర్స్‌గిల్డ్ ప్రయత్నాలు చేస్తున్నట్లు చిత్రపరిశ్రమ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

# స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 15

**హైదరాబాద్, అగస్టు 10, ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, ఇబిసి వర్గాలకు చెందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం అక్టోబర్ 15వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో సంక్షేమశాఖ అధికారులు ఈ విషయాన్ని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరాని సంబంధించి స్కాలర్‌షిప్‌లకై ఈ నెల 15 వ తేదీ నుండి ఈ పాస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. తద్వారా స్కాలర్‌షిప్‌లను పారదర్శకంగా మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# వర్గీకరణపై కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. దీనికి సంబంధించి ఎస్సీ వర్గీకరణపై శాశ్వతతీర్పు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ న్యాయస్థానాన్ని కోరింది.దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వానికి, తెలుగు రాష్ట్రా ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగాదీనిపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకఅధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్పందిస్తూ రిజర్వేషన్లు లేక రెండుదశాబ్దాలుగా నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# మునిగే పడవ ఎక్కుతున్న రాజగోపాల్‌రెడ్డి

### ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు మునుగోడు నియోజకవర్గమని ఇక్కడ ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్ జెండా ఎగురటం ఖాయమని దీనిని ఎవరూ ఆపలేరని ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథనిలో ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 2018లో టికెట్ ఇచ్చిన సమయంలో ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకు కృషిచేయటం జరిగిందన్నారు. రాజగోపాల్‌రెడ్డి బీజేపీని నమ్ముకుని మునుగుడు పోతున్నాడని ఆయన తీసుకున్న నిర్ణయం తప్పని దీనిని తాను ఖండిస్తున్నామన్నారు. బీజేపి మునిగే నావలాంటిదన్నారు. ఉప ఎన్నికల తరువాత రాజగోపాల్‌రెడ్డి ఎటుకాకుండా మిగిలిపోతాడని ఆయన అన్నారు. ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీ డబ్బులు కుమ్మరించి ఎన్నికల్లో పోటీచేయాలని చూస్తున్నారని మునుగోడు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఆయన అన్నారు. టిపిసిసిలో చిన్నచిన్న భేదాభిప్రాయాలు ఉన్నను దానిని కాంగ్రెస్ అధిష్టానం సరిచేస్తుందని మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకతాటిపైన ఉండి కాంగ్రెస్ అభ్యర్థిని తిరిగి గెలిపించుకుంటుందన్నారు.

# డిఇసెట్-2022 ఫలితాలు విడుదల

### వెబ్‌సైట్‌లో మెరిట్ లిస్టు, ర్యాంక్ కార్డులు: కన్వీనర్ శ్రీనివాస్ చారి

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఈడీ), డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ)లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డీఈఈసెట్-2022 ఫలితాలను బుధవారం విడుదల చేశారు. డీఈఈసెట్‌ను జూలై 23న నిర్వహించిన సంగతి తెలిసిందే. తెలుగు మీడియం విద్యార్థులు 4,967మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 3,572 మంది హాజరయ్యారు. అందులో 2765 మంది(77.40 శాతం) పాసైనట్టు డీఈఈసెట్-2022 కన్వీనర్ శ్రీనివాసచారి తెలిపారు. ఇంగ్లీష్ మీడియంకు 5348 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 3974 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 3132 మంది(78.81 శాతం) పాసయ్యారు. ఉర్దూ మీడియంకు 1365 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1099 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 653 మంది(59.41 శాతం) పాసైనట్టు శ్రీనివాస్ చారి తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన మెరిట్ లిస్టు, ర్యాంక్ కార్డులు నేటి(గురువారం) నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని కన్వీనర్ తెలిపారు. తెలుగు మీడియంలో మోత్కే మానసి అత్యధికంగా 75 మార్కులను సాధించగా, ఇంగ్లీష్ మీడియంలో మీర్జా మహమ్మద్ ఇర్ఫాద్ బేగ్ 77 మార్కులను, ఉర్దూ మీడియంలో ఉమేరా పర్వీన్ 78 మార్కులతో మొదటి స్థానంలో నిలిచినట్టు కన్వీనర్ శ్రీనివాస్ చారి తెలిపారు.

# టీఎస్ ఆర్టీసిలో 21 వరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలు స్వతంత్ర భారత వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ టీఎస్ ఆర్టీసీ వరుస కార్యక్రమాలు నిర్వహించనుంది. వజ్రోత్సవాల సందర్భంగా సంస్థచైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రయాణికులకు వీల్ ఆన్ ఫ్రీడమ్ టేకింగ్ తెలంగాణ ఫార్వర్డ్ పేరుతో అద్భుతమైన ఆఫర్లను ప్రకటించారు. అందులో భాగంగా ఆగస్టు 15న పుట్టిన వారికి12ఏళ్ల వయస్సు వచ్చే వరకూ తెలంగాణ బస్సుల్లో ప్రయాణించే అవకాశం, 75ఏండ్లు నిండిన వారికి 15న ఉచిత ప్రయాణంతోపాటు తార్నాక దవాఖానాలో 75శాతం డిస్కౌంట్‌తో హెల్త్ చెకప్‌తోపాటు మందులు, కేజీలోపు పార్సిళ్లకు 75కి.మీ.ల వరకు చార్జీ లేకుండా ఉచితరవాణా,ఆగస్టు 18న 75ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నారు. టీఎస్ ఆర్టీసి అన్ని బస్సుల్లో, డిపోలలో ఈనెల 13 నుంచి 15 వరకు జాతీయ జెండాలు ఎగురవేయడంతో పాటు ఆగస్టు 9 నుంచి 21 వరకు ఉదయం 11గంటలకు జాతీయ గీతాలాపన నిర్వహించనున్నారు.

# గాంధీ సినిమా ప్రదర్శనపై ఇతర రాష్ట్రాల ఆసక్తి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్



బుధవారం గాంధీ సినిమా వీక్షిస్తున్న విద్యార్థులతో ముచ్చటించిన సిఎస్ సోమేష్ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా మాదాపూర్ ఇనార్బిట్ మాల్‌లో ప్రదర్శిస్తున్న గాంధీ చలన చిత్రాన్ని విద్యార్థినీ, విద్యార్థులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ వీక్షించారు. బుధవారం ఇనార్బిట్‌మాల్‌లో గాంధీజీ చలన చిత్రాన్ని సిఎస్ సోమేష్‌కుమార్‌తో పాటు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రవిగుప్తా, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సైబరాబాద్ సిపి స్టిఫెన్ రవీంద్రలు ఉన్నారు. గాంధీ సినిమా ఇదివరకు చూసారా? ప్రస్తుతం చూస్తే ఎలా అనిపించిందంటూ ప్రశ్నలు అడిగారు. ఇప్పటి వరకు తాము గాంధీ సినిమా చూడలేదని, ఈ సినిమా వీక్షణం ద్వారా భారత స్వతంత్ర పోరాటం గురించి పూర్తిస్తాయిలో మరోసారి అవగాహన ఏర్పడిందని విద్యార్థులు సిఎస్‌కు తెలిపారు. తెలంగాణలో 552 సినిమా హాళ్లలో 22 లక్షలకు పైగా స్కూల్ విద్యార్థులు వీక్షిస్తున్నారని, అవసరమతే మరి కొన్ని రోజులు ఈ సినిమా ప్రదర్శనను పొడగిస్తామని తెలియజేశారు. ఈ సినిమాను ప్రతి ఒక్క విద్యార్తి చూసి స్వతంత్ర్య స్ఫూర్తి పొందాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అభిమతమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లక్షలాది మంది విద్యార్థులకు గాంధీ సినిమా చూపించడంపై ఇతర రాష్ట్రాల అధికారులు ఆసక్తి చూపుతూ, ఇక్కడ ఇంత పెద్ద సంఖ్య ఎలా చూపిస్తున్నారని వాకబు చేస్తున్నారని సోమేష్‌కుమార్ వెల్లడించారు.

**ఫ్రీడమ్ పార్కులో మొక్కలు నాటిని సిఎస్:** భారత స్వతంత్ర వజ్రోత్స వాల సందర్భంగా జుబ్లీహిల్స్ రోడ్‌నెంబర్.36లో జిహెచ్ఎంసి కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్కులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ మొక్కలు నాటారు. మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్‌లు మొక్కలు నాటారు. రోడ్‌నెంబర్.36లో ప్రధాన రహదారిపై ఐదు ఎకరాల స్థలంలో అద్భుతమైన పార్కు ఏర్పాటు చేయడం వల్ల సంబంధితఅధికారులను సిఎస్ అభినందించారు.

# మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ఖాయం: ఎమ్మెల్సీ కవిత



బుధవారం దోమలగూడలో జరిగిన వనమహోత్సవంలో మాట్లాడుతున్న కవిత

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 10, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్సీ కవిత ధీమా వ్యక్తం చేశారు. బుధవారం దోమలగూడలోని భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ పాఠశాలలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ హుజుర్‌నగర్, నాగార్జునసాగర్ లాగే మునుగోడులో కూడా టీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. దేశం కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవటానికి సీఎం కేసీఆర్ అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. బీహార్‌లో ఏకపక్ష నిర్ణయాలు బీజేపీకి మంచిది కాదని, బ్యాక్‌డోర్ పాలిటిక్స్ మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాకముందు గ్రీనరీ 21 శాతం ఉండేదని, ఇప్పుడు 31 శాతానికి పెరిగిందని, 34 శాతానికి పెరిగేవరకు మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జైహింద్ అనాలని, ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర డిప్యూటి మేయర్ మోతె శ్రీలతారెడ్డి, నగర టీఆర్ఎస్ నాయకులు ఎం.ఎన్. శ్రీనివాసరావు, రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి, గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్, కవాడిగూడ మాజీ కార్పోరేటర్ లాస్య నందిత, యువనాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు శ్యాం యాదవ్, రాకేష్‌కుమార్, వై.శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, నర్సింగ్ ప్రసాద్, కార్యదర్శులు సాయి కృష్ణ, పోతుల శ్రీకాంత్, చాంద్‌పాషా, సురేందర్, శ్రీధర్‌రెడ్డి, భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోగస్ కంపెనీలతో లోన్లు తీసుకుని ఎగనామం పెట్టిన ముఠా అరెస్టు





నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిపి మహేష్ భగవత్, స్వాధీనం చేసుకున్న క్రెడిట్, డెబిట్ కార్డులు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), ఆగస్టు 10 ప్రభాతవార్త:** బోగస్ కంపెనీలను సృష్టించి బ్యాంక్ ఖాతాలలో ఎక్కువ మొత్తంలో లావాదేవీలు నడిపి చివరకు బ్యాంక్ నుండి లోన్లు తీసుకుని ఎగనామం పెట్టిన ఓ ముఠా సభ్యులను మల్కాజ్‌గిరి ఎస్ఓటి పోలీసులు, నాచారం పోలీసులు కలిసి కటాకటాల్లోకి నెట్టారు. ఈ వ్యవహారంలో పట్టుబడిన నిందితుల వివరాలను రాచకొండ కమిషనర్ సిపి మహేష్ భగవత్ ఎల్‌బినగర్ క్యాంపు కార్యాలయంలో విలేకరులకు వివరించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట జల్లి గ్రామానికి చెందిన బోడా శ్రీకాంత్ (25) నగరానికి వచ్చి కూకట్‌పల్లిలో నివాసముంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా బ్యాంక్‌లో సులభంగా లోన్లు ఎలా తీసుకోవాలి, సిబిల్ స్కోర్‌ను ఎలా పెంచాలి అని యూ ట్యూబ్‌లో చూసి ఓ పథకం రచించాడు. అందులో భాగంగా అతని స్నేహితుడైన మహబూబ్‌బాద్‌కు చెందిన బానోత్ సుమన్ మరియు ఎడ్ల బిక్షపతితో కలిసి లివింగ్ ఇంటిరీయర్ డిజైనర్ అనే కంపెనీని సెప్టెంబర్‌లో మేడిపల్లిలో ఏర్పాటుచేశారు. అనంతరం హబ్సిగూడలోని ఐసిఐసిఐ బ్యాంక్‌లో కంపెనీకి సంబం ధించిన ఎకౌంట్‌ను తీసుకున్నాడు. అనంతరం తన స్నేహితుడైన సుమన్ మరియు నాచారంకు చెందిన గౌతంతో వారి స్నేహితులకు లోన్లు వస్తాయని, అందుకు వారికి కమీ షన్ ఇద్దామని చెప్పి అలా 53మందికి బ్యాంక్‌లో ఎకౌంట్‌లు తీసుకుని వారికి నెలకు లక్ష రూపాయిల చొప్పున వారి బ్యాంక్ ఎకౌంట్‌లో డబ్బులు వేసి తిరిగి మరునాడు డ్రా చేసే వాడు. అలా వారి క్రెడిట్ స్కోర్‌ను పెంచి లోన్లు వచ్చేలా ప్లానింగ్ చేసుకున్నాడు. అలా అందరి ఆధార్ కార్డులు మరియు పాన్‌కార్డులు పెట్టి లోన్‌లు, క్రెడిట్ కార్డులు తీసుకునే వాడు. అందుకు ప్రతి ఒక్క క్రెడిట్ కార్డు తనకు అందేలా బుక్యా నగేష్ అనే కొరియర్ బాయ్ కు కార్డుకు రూ. 1000 చొప్పున అందజేశాడు. అంతేకాకుండా యోల్లో ల్యాంపు ఇంటిరియర్ డిజైనర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ అనే కంపెనీతోపాటు బ్రిక్ అండ్ రాక్ ఇంటీరియర్స్ ప్రైవేట్‌లిమిటెడ్ అనే రెండు కంపెనీలను సృష్టించి ఈ విధంగానే చేయసాగాడు. ఈ విధంగా మొత్తం రూ. 1 కోటి 33 లక్షల 65 వేల విలువ గల 93 డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు మరియు లోన్లు తీసుకుని బ్యాంక్‌కు వాయిదాలు కట్టకుండా తప్పించుకున్నాడు.

ఇందులో ఒకటి ఓక్స్‌వాగన్ కారుతో పాటు ఫోర్డ్ కారును కొనుగోలు చేసి జల్సాలు చేయసాగాడు. అయితే ఈ కంపెనీ నుండి లోన్లు తీసుకుని కట్టకుండా ఉండడంతో అనుమానం వచ్చిన బ్యాంక్ అధికారులు శ్రీకాంత్ ఏర్పాటు చేసిన కంపెనీ అడ్రస్‌కు వెళ్లడంతో అక్కడ ఎలాంటి కంపెనీలేదు .దీంతో అవాక్కయిన బ్యాంక్ అధికారులు చేసేదేమి లేక నాచారం పోలీసులను ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన మల్కాజ్‌గిరి ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, నాచారం ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌ల బృందం విచారణ చేపట్టి బోగస్ కంపెనీలను సృష్టించిన బోదా శ్రీకాంత్‌తో పాటు సుమన్, నగేష్, గౌతంలను అరెస్టుచేసి వారి వద్ద నుండి ఒక కారు, 93 డెబిట్ కార్డులు, 03 క్రెడిట్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, ఇతర పుస్తకాలను స్వాదీనం చేసుకుని నిందితలను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో పురోగతి సాధించిన పోలీసులకు సిపి రివార్డ్సును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటి డిసిపి మురళీధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను నట్టేట ముంచిన సిఎం కెసిఆర్



భూనిర్వాసితులతో మాట్లాడుతున్న బండి సంజయ్

**చిట్యాల రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఎనిమిదేళ్లుగా ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం రాజ్యమేలుతుందని, ఉద్యమంలో పాల్గొన్న బడుగు బలహీన వర్గాల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. సిఎం కెసిఆర్‌ను నమ్ముకుంటే ప్రజలను నట్టేట ముంచారన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడాలని నిశ్చయించి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఆయన చేపట్టిన మూడవ విడత ప్రజా సంగ్రామ పాదయాత్ర బుధవారం 8వ రోజుకు మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రారంభమై సుంకెనపల్లి గ్రామాల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేట మండలం వెల్లంకి మీదుగా ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయన గుండ్రాంపల్లిలో బస చేసిన ప్రాం గణంలో వెలిమినేడు గ్రామానికి చెందిన భూనిర్వాసితులతో సమావేశమయ్యారు. ఇండస్ట్రియల్ పార్కు పేరుతో ఫార్మా కంపెనీలకు అప్పగించేందుకు తాము ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను తెరాస ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని వెలిమినేడు చెందిన భూ బాధితులు ఆయనతో చెప్పారు. ఆ భూములు లేఊకుంటే మాకు బ్రతుకే లేదని వాపోయారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ భాదితుల పక్షాన పోరాడుతామని హామీ ఇచ్చారు. అనంతరం గుండ్రాంపల్లి గ్రామాన్ని చౌటుప్పల్ మండలంలో కలపాలని కోరుతూ స్థానికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం సుంకెనపల్లి గ్రామంలో కార్యకర్తల సమక్షంలో బిజెపి జెండాను ఎగురవేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. విశ్వబ్రాహ్మణులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యాత్రలో భాగంగా గీత కార్మికులతో మాట్లాడారు. కొద్దిసేపు ఆగి కల్లు తాగారు. ఈ సందర్భంగా గీత కార్మికులు ఆయనతో రాష్ట్రంలో కల్లు గీత కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మౌలాక వసతులను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని సరుకులను ఆయన పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఇటీవల బిజెపిలో చేరిన దాసోజు శ్రావణ్‌కుమార్ పాదయాత్రలో పాల్గొన దానికి వచ్చిన సందర్భంగా ఆయనను బండి సంజయ్ సన్మానించారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గొంగిడి మనోహర్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, సంగప్ప, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్యగౌడ్, మైళ్ల నరసింహ, గరిషె రవికాంత్, గోలి ప్రభాకర్, చెన్నోజు సాయికిరణ్, బాతరాజు గణేష్, బాతరాజు రమేష్, బల్గూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తేలని నూకల శాతం

### ఆందోళనలో మిల్లర్లు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గత యాసంగి సీజనులో దిగుబడి అయిన ధాన్యంలో నూకల శాతం ఎంత ఉందనేదానిపై ఇంకా తేలకపోవడంతో మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. దీంతో యాసంగి ధాన్యాన్ని పక్కనపెట్టి, గత వానాకాలం సీజనుకు సంబంధించిన ధాన్యాన్ని మాత్రమే మిల్లింగ్ చేస్తున్నారు. దీని ప్రభావం ప్రస్తుత వానాకాలం సీజనులో దిగుబడి అయ్యే ధాన్యంపై తీవ్రంగా చూపించే అవకాశం ఉందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. భారత ఆహార సంస్థ తెలంగాణ నుండి ఉప్పుడు బియ్యం సేకరించే విషయమై నిరాకరించింది. రా రైస్‌ను ఎంత ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇందుకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినా రా రైస్‌కు సంబంధించి ధాన్యంలో 25 కిలోల కంటే ఎక్కువ బియ్యం రావని, నూకల శాతం పెరిగి తమకు నష్టం వస్తుందని మిల్లర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమకు క్వింటాలుకు 300 రూపాయల మేర నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను అసలు యాసంగి సీజనులో ధాన్యంలో నూకల శాతం ఎంత వస్తుందో నని తెలుసుకున్న తదుపరే మిల్లర్లకు బియ్యం టార్కెట్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. నూకల శాతాన్ని తేల్చే పనిని మైసూర్‌కు చెందిన సీఎఫ్‌టీఆర్ఐకు అప్పగించింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలో ధాన్యం మిల్లింగ్ చేసి శాంపిళ్లను తీసుకుని దాదాపు రెండు నెలలు దగ్గర పడుతున్నా యాసంగి ధాన్యంలో నూకల శాతం ఎంత అనేది మాత్రం ఇప్పటికీ తేలలేదని అధికారులు అంటున్నారు.



వేడుకల పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్,చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్, ఐలివెంకన్నగౌడ్, ఎలికట్టె విజయ్‌కుమార్ తదితరులు

# 16న సర్దార్ సర్వాయిపాపన్న జయంతి

### మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆహ్వానించిన తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 10,ప్రభాతవార్త:** చిక్కపడపల్లిలో ఈనెల 16న నిర్వహించే సర్దార్‌సర్వాయి పాపన్న 372వ జయంతి ఉత్సవాలకు రావాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను తెలంగాణ గౌడకల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ కోరింది. ఈ మేరకు బుధవారం చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించింది. అనంతరం చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపాలని నిర్ణయించడంపట్ల హార్షం వ్యక్తం చేస్తూ మంత్రిని శాలువాతో సత్కరించారు. సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు తాను తప్పకవస్తానని మంత్రి చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఐలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం

### టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థ బాగుపడాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ అన్నారు. ఇప్పటి వరకు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు ఇవ్వకుండా ప్రభుత్వం పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. బుధవారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బాబు మహాజన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా హాజరై ప్రొ.కోదండరామ్ మాట్లాడుతూ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో వసతులు ఏమాత్రం బాగా లేవనీ, విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలనీ, గురుకుల విద్యాలయాల హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలనీ, నాణ్యమైన భోజనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచాలనీ, సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ఎత్తివేసే ఉద్దేశ్యాన్ని విరమించుకోవాలనీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో మేనేజ్‌మెంట్ విధానాన్ని ఎత్తివేయాలని అన్ని సీట్లను కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేయాలని ఈ సందర్భంగా కోదండరామ్ డిమాండ్ చేశారు.

# నల్లగొండ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు



**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 10,ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణానికి చెందిన యువతిపై ప్రేమోన్మాది దాడి ఘటనను తెలంగాణ మహిళా కమీషన్ సుమోటోగా స్వీకరించింది.కమిషన్ ఛైర్‌పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి స్పం దిస్తూ ఉన్మాదిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. ఘటనపై విచారణ జరిపి తక్షణమే నివేదిక అందజేయాలని ఆదేశించారు. మాట్లాడాలని, స్నేహితులతో పార్కుకు పిలిపించి అత్యంత పాశవికంగా దాడిచేయడం క్షమించరాని విషయమన్నారు.ప్రేమపేరుతో ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న యువకులను కఠినంగా శిక్షించాలని, గతంలోనూ ఆదేశించామని,అయినా దాడులకు అడ్డుకట్ట పడకపోవడం బాధాకరమన్నారు. కళాశాల స్థాయిలో పిల్లలపై తల్లి దండ్రులు కూడా పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉం డాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసు కోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. మహిళలకు ఇలాంటి సమస్యలు ఎదురై నప్పుడు వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కానీ మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 9490555533కి ఫిర్యాదు చేయవచ్చని ఛైర్‌పర్సన్ తెలిపారు.బాధితురాలికి మహిళాకమిషన్, ప్రభుత్వం అండగా ఉంటాయని సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు.

# విద్యార్థులతో కలిసి గాంధీ సినిమాను వీక్షించిన కొత్వాల్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని నగరంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులతో కలిసి సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ బుధవారం నాడు గాంధీ సినిమాను వీక్షించారు. బంజారాహిల్స్‌లోని జివికె మాల్‌లో ఈ సినిమా ప్రదర్శన జరిగింది. ఈ సినిమాను చూసేందుకు 1500 మంది విద్యార్థులు కాగా వారితో కలిసి కమిషనర్ ఆనంద్ వీక్షించారు. ఈ సందర్బంగా కొత్వాల్ మాట్లాడుతూ భావి పౌరులైన విద్యార్థులు దేశచరిత్ర గురించి తెలుసుకోవాల్సిన అవసరంవుందని తెలిపారు.జాతిపిత మహాత్మాగాంధీ అనుసరించిన అహింస, శాంతియుతవిధానాల గురించి తెలుసుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్ర మంలో పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ బిసి అభ్యర్థులకు గ్రూప్-3, 4, డీఎస్సీకి ఉచిత కోచింగ్

### సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం

### 25లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

### టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ అలోక్ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ బీసీ అభ్యర్థులకు వివిధ ఉద్యోగాల కోసం తెలంగాణ బీసీ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెయినింగ్ సెంటర్ ద్వారా ఉచిత కోచింగ్‌ను ఇస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా గ్రూప్-3, 4మరియు డీఎస్సీ, గురుకులం ఉపాధ్యాయుల పోస్టులకు సెప్టెంబర్ 1నుంచి ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్టు టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ అలోక్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రూప్-3, 4 కోచింగ్ కోసం ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీలో 60 శాతం మార్కులు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డీఎస్సీ, గురుకులం ఉపాధ్యాయుల పోస్టులకు అదనంగా బీఈడీలో 60 శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 5 లక్షల లోపు ఉన్నవారు మాత్రమే ఉచిత కోచింగ్‌కు అర్హులని స్పష్టం చేశారు. అర్హతలున్నవారు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 25 లోపుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇతర పూర్తి వివరాలకు 040-24071178 లేదా 040-27077929 నంబర్లలో సంప్రదించాలని అలోక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

# కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం సాధించిన శ్రీజకు మంత్రి శ్రీనివాసగౌడ్ అభినందన

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన శ్రీజ ఆకులను రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, క్రీడలశాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ అభినందించారు. కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం సాధించిన అనంతరం తొలిసారిగా బుధవారం హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న శ్రీజకు మంత్రి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామన్వెల్త్ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు రాణించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, రాష్ట్రానికి చెందిన క్రీడాకారులకు అత్యుత్తమ స్థాయి శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

# మునుగోడులో టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

## రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు

## ఆయన స్వార్థం కోసం రాజీనామా చేశాడు

## మంత్రి జగదీష్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో ఈసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీష్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన కోమ టిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమీ చేయ లేదని ప్రజలు చెబుతున్నారని, ఇప్పుడు జరిగే ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో పోటీ టీఆర్ఎస్ నేతల మధ్య పోటీ పెరగ డంతోపాటు.. నియోజకవర్గ నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయి. నియోజకవర్గానికి చెందిన కొందరు నేతలు ఏకంగా పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు లేఖలు రాశారు. 2018 ఎన్నికల్లో పోటీ చేసిన కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఈసారి ఉప ఎన్నికలో పార్టీ తరపున టికెట్ ఇవ్వొద్దని పేర్కొంటూ కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు సీఎంకు లేఖలు రాశారు. దీంతో నియోజకవర్గ టీఆర్ఎస్ నేతల మధ్య సయోధ్య కుది ర్చేందుకు మంత్రి జగదీష్‌రెడ్డిని రంగంలోకి దించారు. మంత్రి జగదీష్ రెడ్డి నియోజకవర్గానికి చెందిన ఎంపీటీసీ, జడ్‌పీటీసీ, సర్పంచ్‌లతో బుధవారం తన నివాసంలో సుదీర్ఘంగా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మంత్రి మునుగోడు నియోజ కవర్గ ముఖ్యనేతలను తీసుకొని సాయంత్రం ప్రగతిభ వన్‌కు వెళ్లారు. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తోపాటు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కూడా వారితో మాట్లాడినట్టు తెలిపారు. అనంతరం ప్రగతిభవన్ దగ్గర మంత్రి జగదీష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మును గోడు నియోజకవర్గంలో ఈ ఉప ఎన్నికలో గులాబీ జెండానే ఎగురుతుం దన్నారు. ఇప్పటి వరకు ఎమ్మె ల్యేగా కొనసాగిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియో జకవర్గ అభివృద్ధికి ఏమీ చేయలేదన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా తమకు ఏమీ చేయలేదని మునుగోడు నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఆయన తన స్వార్థం, తమ కుటుంబ అవసరం కోసమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని విమ ర్శించారు. మునుగోడు టీఆర్ఎస్ నేతల్లో ఎటువంటి అసంతృప్తి లేదని అందరం కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. ఉపఎన్నికల్లో ఎవరికి అధిష్టానం టికెట్ ఇచ్చినా సమిష్టిగా పనిచేసి గులాబీజెండా ఎగిరేలా కృషి చేస్తా మని తెలిపారు. మునుగోడు టీఆర్ఎస్ నేతల్లో అసంతృప్తి ఉందని. బేధాభిప్రాయాలు ఉన్నాయని సోషల్ మీడియా తోపాటు కొన్ని మీడియాల్లోనూ ప్రచారం సాగుతోందని.. అదంతాఅవాస్తమని అన్నారు. నియోజకవర్గానికి చెందిన అందరు నేతలు బుధవారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. ఉప ఎన్నికలో అభ్యర్థి ఎవరని విలేకరులు అడుగగా అభ్యర్థిని సీఎం కేసీఆర్ నిర్ణయి స్తారని, అప్పటి వరకు కారు గుర్తే తమ అభ్యర్థి అని మంత్రి జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప ఎన్నికలో టీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని మంత్రి తెలిపారు.

# అవినీతికి పాల్పడిన నేతలు ఇడి దాడులకు సిద్ధంగా ఉండాలి

## టిఆర్ఎస్‌లో చాలా మంది ఏక్‌నాథ్ షిండేలు:

### బిజెపి శాసనసభ పక్ష నేత రాజాసింగ్



**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** అవినీతికి పాల్పడిన నేతలు ఈడి దాడులకు సిద్ధంగా ఉం డాలని బిజెపి శాసనసభ పక్షనేత రాజాసింగ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టిఆర్ఎస్‌లో చాలా మంది ఏక్ నాథ్ షిండేలు ఉన్నారన్నారు. చాలా మంది నేతలు అవినీతికి పాల్పడ్డారని అన్నారు. అవి నీతి కారణంగానే ఈడి కేసులు గురించి మా ట్లాడుతున్నాన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటి ఆర్‌పై చాలా మంది టిఆర్ఎస్ నేతలు అసం తృప్తితో ఉన్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా చూపిం చనున్నట్లు ప్రకటించారు. ఈనెల 21న కేంద్ర మంత్రి అమిత్ షా సభలో బిజెపిలోకి చాలా మంది చేరికలు ఉంటాయని హెచ్చరించారు.

# విజయవంతంగా ఎనిమిదో విడత హారితహారం

### 19.54 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం అధిగమించే దిశగా...


### రూ.700 కోట్లతో 109 అర్బన్ పార్కులు ఏర్పాటు

### తెలంగాణ హారిత నిధితో నిధుల సమీకరణ



**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హారిత హారం కార్యక్రమం విజయవంతగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఏడు విడుతలుగా జరిగిన హారిత హారంలో భాగంగా ఇప్పటి వరకు 258 కోట్ల మొక్కలు నాటగా ఎనమిదో విడత హారిత హారంలో 19.54 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఇందులో భాగంగా రూ.700 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 109 అర్బన్ ఫారెస్టు పార్కులను ఏర్పాటు చేయనున్నారు. హారిత హారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అటవీ శాఖ, హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ సంయుక్తంగా అర్బన్ ఫారెస్టు పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. అడవులను రక్షించాలి..పచ్చదనం పెంచాలి అన్న లక్ష్యంతో రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హారిత హారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అటవీ సంరక్షణ, పునర్జీవ చర్యలతో రాష్ట్రంలో పచ్చదనం, పర్యావరణం పరిఢవిల్లుతున్నది. ప్రభుత్వం చేపట్టిన హారితహారం కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుండటంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శ రాష్ట్రంగా నిలచింది. ఇతర రాష్ట్రాల అధికారులు సైతం ఈ హారిత హారం కార్యక్రమ వివరాలను అధ్యయనం చేసి ఆయా రాష్ట్రాలలో అటవీ సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. హారిత హారం కార్యక్రమం నిర్వహణతో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా ఉన్నది. కాగా, హారిత హారం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం కలిగించేలా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు పట్టణాలలో అర్బన్ ఫారెస్టు పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాలలో రూ.22 కోట్లతో హెచ్ఎండిఏ ఆరు పార్కులను అభివృద్ధి చేసింది. వీటితో పాటు మరో 6 అటవీ ఉద్యాన వనాలను సైతం నగర వాసులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మరోవైపు, అటవీ శాఖ భాగస్వామ్యంతో పట్టణ హారిత హారం కార్యక్రమాన్ని రాష్ట్ర పురపాలక శాఖ పటిష్టంగా అమలు చేస్తున్నది. ఈ శాఖ మంత్రి కేటీఆర్ స్వయంగా హారిత హారం కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుండటంతో ఉన్నతాధికారులు ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నారు. అందువల్లనే లక్ష్యాలను అధిగమించి మొక్కలు నాటారు. అదే విధంగా మొక్కల మనుగడ కూడా 91 శాతం ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పట్టణ, స్థానిక సంస్థల హారిత హారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 142 నర్సరీలు ఏర్పాటు చేశారు. అలాగే, గ్రీన్ బడ్జెట్ ప్రొవిజన్ కింద ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. హారిత హారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో పాటు ప్రత్యేక నిధుల సమీకరణ కూడా చేస్తున్నది. ఇందులో భాగంగా తెలంగాణ హారిత నిధిని సైతం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు హారిత నిధికి మొత్తం రూ.143.15 లక్షలు జమ చేయగా, వాటిలో హారిత నిధి ట్రేడ్ లైసెన్స్‌ల నుంచి రూ.128.87 లక్షలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల మినహాయింపు రూ.14.28 లక్షలుగా ఉంది. హారిత శుక్రవారం కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా నీరు పోయడం, కలుపు తీయడం, బేసిన్ తయారీ, ట్రీ గార్డుల ఏర్పాటు మొదలైన వాటితో ఏర్పాటు చేస్తున్నందు వల్ల పట్టణ హారితవనాలు 100 శాతం మనుగడ సాగిస్తున్నాయి.

## గుడిలో అమ్మకు దండంపెట్టిమరీ హుండీ చోరీ



**జబల్‌పూర్,ఆగస్టు 10:** మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లోని ఆలయంలో అమ్మ వారికి దండంపెట్టిమరీ దొంగ హుండీని ఎత్తుకెళ్లి పోయాడు. ఈ సంఘటన సిసిటివి కెమేరాలో రికార్డు అయింది. ఎప్పటిలాగే ఉదయం ఆలయం తెరిచి చూడగా లోపల హుండీ కనిపించలేదు. సిసిటివి కెమేరా రికార్డులుపరిశీలించగా ముఖానికి గుడ్డచు ట్టుకుని నిక్కర్ బనియన్ వేసుకున్న ఒక వ్యక్తి ఆలయం గర్భగుడిలోకి చొరబడటం రికార్డు అయింది. గర్భగుడిలోకి అడుగుపెట్టి అమ్మ వారిని చూసినవెంటనే దొంగ ముందుగా రెండుచేతులు జోడించి నమస్క రించుకోవడం కనిపించింది. ఆ తర్వాత అమ్మవారి ఎదురుగా ఉన్న హుండీని తీసుకుని బయటకు వెళ్లిపోయాడు. ఈ విడియోక్లిప్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొందరు భిన్నంగా స్పందిస్తుంటే కొందరు సానుభూతిని వ్యక్తంచేస్తున్నారు. మనుగడకోసమే ఈపని చేసాడని, ఆతడు నిజాయి తీపరుడని, ఇలా ఎవరికి తోచిన వ్యాఖ్యలు వారు పోస్టు చేస్తున్నారు.

## ప్రియాంకా గాంధీకి కరోనా పాజిటివ్..



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి బుధవారం కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. తనకు మరోసారి వైరస్ సోకినట్లు ఆమె ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఐసోలేషన్‌లో ఉన్నట్లు, అన్ని నిబంధనలు పాటిస్తున్నట్లు చెప్పారు. అయితే ముందురోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత మల్లిఖార్జున ఖర్గే కూడా తనకు మరోసారి కరోనా సోకినట్లు చెప్పారు. ఇటీవల తనను కలిసిన వారు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. మరోవైపు ఖర్గే రెండు రోజుల క్రితం రాజ్యసభ సమావేశలకు హాజర య్యారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడి వీడ్కోలు కార్యక్రమంలో ఖర్గే ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, స్పీకర్ ఓం బిర్లాతో పాటు పలువురు ఎంపీలు, ప్రముఖులు హాజరయ్యారు. ఈ సమయంలో ఖర్గేకు పాజిటివ్‌గా తేలడం కలకలం రేపుతోంది. మరోవైపు ఐదు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ధరల పెరుగు దల, అగ్నిపథ్, నిత్యావసరాలపై జీఎస్‌టి పెంపు వంటి అంశాలపై ఈ ఆందో ళన నిర్వహించింది. ఢిల్లీలో జరిగిన నిరసనల్లో ప్రియాంక, ఖర్గే, కాంగ్రెస్ అధి నేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్, ఎంపీలు, నేతలు పాల్గొన్నారు. బుధవారం రాహుల్ గాంధీ రాజస్థాన్లఓ పర్య టించాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా దానిని వాయిదా వేసుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి

# పంద్రాగస్టు వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా భద్రత

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినో త్సవ వేడుకలను భగ్నం చేసేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిబా, జైష్ ఏ మహమూద్ తదితర ఉ గ్రవాద సంస్థలు కుట్రలు చేసినట్లు కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) హెచ్చరించడంతో రాష్ట్రంలో ముందు జాగ్రత్తగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఉగ్రవాదుల హిట్‌లి స్టులో హైదరాబాద్ వుండడంతో జంట నగరాలు, శివార్లలో భద్రతను ముమ్మరం చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా విమా నాశ్రయాలు, బస్, రైల్వే స్టేషన్ల వద్ద పోలీసు పహారాను పెంచారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర విభజన తరువాత స్వాతంత్ర దినోత్సవాలను విచ్ఛినం చేసేందుకు పాక్ ఉగ్రమూకలు నాలుగేళ్లుగా కు ట్రలు పన్నుతుండడం తెలి సిందే. పంద్రాగస్టు వేడుకల్లో ఉగ్రవాదులు హింసాత్మక ఘటనలకు పాల్పడే వీలుందని ఐబి చేసిన హెచ్చరికలపై రాష్ట్ర సర్కారు వెంటనే స్పందించి తగిన భద్రతను చేబట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎనిమిదవసారి జరుగుతున్న ఈ వేడుకల కోసం రాష్ట్ర సర్కారు భారీగా ఏర్పాట్లు చేయగా ఇదే సమయంలో పోలీసు శాఖ ముమ్మర బందో బస్తు చేబట్టింది. పంద్రాగస్టు రోజున ఉగ్రవాదుల టార్గెట్‌లో వున్న కీలకచోట్ల భద్రతను పెంచారు. రాష్ట్ర సర్కారు అధికారికంగా నిర్వహింజే జెండా పండగ కోసం గోల్కొండ కోటలో ఏర్పాట్లు జరుతుండగా ఇతర చోట్ల కూడా ఏర్పాట్లు సాగుతున్నాయి.

### ఉగ్రవాదుల కుట్రల నేపథ్యంలో భారీ పహారా

గోల్కొండ కోటలో సిం కెసిఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనుండడంతో పరిసర ప్రాంతాలలో ఇప్పటి నుంచే బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్కింగ్ కేంద్రాలతో పాటు విమానాశ్రయం పరిసర ప్రాంతాలలోనూ ఆంక్షలు విధించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ల వద్ద బందోబస్తు పెంచారు.

**మావోయిస్టు బ్లాక్ డే నేపథ్యంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో భారీ పహారా:** మరోవైపు పంద్రాగస్టు వేడు కలను మావోయిస్టులు ప్రతీయేటా బహిష్కరిస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో పెద్ద ఎత్తున గ్రే హౌండ్స్ బలగాలను రం గంలోకి దించారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని కొన్నిగ్రామాల్లో ఇప్పటికీ మావోయిస్టుల కదలికలు వుం డడంతో ఈ ప్రాంతాలలో పోలీసు గస్తీపెంచారు. గతం లో పంద్రాగస్టు రోజున నక్సలైట్లు విధ్వంసం సృష్టించిన ఉదంతాలతో కీలక ప్రాంతాలలో అదనపు బలగాలను రంగంలోకి దించారు.

## విమాన టికెట్ ధరలపై పరిమితులు ఎత్తివేత



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** విమాన టికెట్ ధరలపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ మార్గాల్లో విమాన ఛార్జీలపై పరిమి తులను తొలగించింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నేడు ట్విటర్ వేదికగా వెల్లడించారు. ఈ నిర్ణయం ఆగస్టు 31 నుంచి అమల్లోకి రానుంది. అంటే ఇకపై ప్రయాణికుల ఛార్జీలపై విమానయాన సంస్థలే స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవచ్చు. విమాన ఇంధన ధరలు, రోజువారి ప్రయాణికుల డిమాండ్ వంటి అంశాలను విశ్లేషించిన అనంతరం విమాన చార్జీలపై పరిమి తులను తొలగించాలని నిర్ణయించినట్లు పౌరవిమానయాన మంత్రి సింధియా తెలిపారు. పౌరవిమానయానరంగంలో స్థిరీకరణ మొదలైం దని, రానున్న రోజుల్లో దేశీయంగా ఈ రంగం మరింత వృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొవిడ్ కారణంగా రెండు నెలలు లాక్‌డౌన్ తర్వాత 2020 మే నెలలో దేశీయ విమాన సేవలు తిరిగి ప్రారంభమైనప్పుడు దేశీయ మార్గాల్లో చార్జీలపై కనిష్ట, గరిష్ట పరిమితులను విధించిన విషయం తెలిసిందే. తక్కువ ఛార్జీల వల్ల విమానయాన సంస్థలు నష్టపోకుండా, గిరాకీకి అనుగుణంగా సంస్థలు భారీగా ఛార్జీలు పెంచకుండా చూడడం ద్వారా ప్రయాణికులకు ఊరట కలిగించేలా ఈ నిర్ణయం తీసుకున్నారు ప్రయాణ సమయాన్ని బట్టి వీటిని నిర్ణ యించారు. 40 నిమిషాల్లోపు వ్యవధి ఉండు ప్రయాణాలకు రూ.2,900, 8800ఛార్జీ నిర్ణయించారు. అయితే ఇప్పుడు విమానయాన రంగం క్రమక్ర మంగా కోలుకుంటోంది. ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో చార్జిలపై పరిమితులను ఎత్తివేస్తున్నట్లు విమానయాన శాఖ ప్రక టించింది. ఈ నిర్ణయం ఆగస్టు 31 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. అయితే విమాన యాన సంస్థలు, ఎయిర్‌పోర్టు యాజమాన్యాలు కొవిడ్ నిబం ధనలను తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేసింది. ప్రయాణ సమయాల్లో ప్రజలు నిబంధ నలు పాటించేలా చూసుకోవాలని ఆదేశించింది. గత కొంతకాలంగా విమాన ఇంధన ధరలు విపరీతంగా పెరిగాయి. 2019,20లో ఎటిఎఫ్ ధర కిలో లీట రుకు రూ.53,000 కాగా ప్రస్తుతం 1.20 లక్షలకు చేరింది. కొవిడ్ ముందుతో పోలిస్తే ఈ ధరరెట్టింపు కావడంతో విమాన సంస్థలు భారీగా నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. అయితే చార్జీలపై పరిమితులు ఎత్తివేయడంతో ఎయిర్‌లైన్లు ప్రయాణికులను పెం చుకునేందుకుటికెట్ల పై భారీ డిస్కౌంట్లు ప్రకటించుకునే అవకాశముందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## జానారెడ్డితో ఠాకూర్ భేటీ

### మునుగోడు ఉప ఎన్నికపై చర్చ

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి జానారెడ్డి నివాసంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ మాణిక్యం ఠాకూర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ నేతల మధ్య సమన్వయం లోపిం చడంతో వారితో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ జాతీయ నాయకులు బోస్‌రాజు బుధవారం ఉదయం గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. సమా వేశంలో పలు అంశాలపై చర్చించారు. గాంధీ భవన్‌లో జరిగిన సమా వేశం లో చర్చకు వచ్చిన అంశాలను అలాగే.. నియోజకవర్గ నాయకుల మధ్య సమ న్వయం చేయడం కోసం ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ మాణిక్యం ఠాకూర్ రాత్రి 7 గంటల తరువాత జానారెడ్డి నివాసంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నాయకుల మధ్య సమన్వయం చేయడంపై ప్రధానంగా చర్చించినట్టు తెలిసింది. ఈ సమూవేశంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌తోపాటు కొందరు మునుగోడు నియోజకవర్గ నేతలు కూడా పాల్గొ న్నట్టు సమాచారం. వీటన్నింటిని సమన్వయం చేయడం కోసం నేడు(గురు వారం) ఉదయం గాంధీ భవన్‌లో మాణిక్యం ఠాకూర్ కాంగ్రెస్ నేత లతో సమావేశం కానున్నారు. మునుగోడు ఉప ఎన్నికలో ఖచ్చితంగా కాం గ్రెస్ గెలి చేలా నాయకులతో చర్చించనున్నారు. అన్ని అంశాలను సమా వేశం లో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# ఆ వీడియో ఒరిజినల్ కాదు..

### మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండొచ్చు: గోరంట్ల వివాదంపై అనంతపురం ఎస్పీ పక్కీరప్ప వెల్లడి


**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో:** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌కు సంబంధించి సోషియల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో ఒరిజినల్‌ది కాదని, మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండవచ్చని అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అనుమానం వ్యక్తం చేశారు. తమకు లభించిన సమాచారం మేరకు సోషియల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియో మొట్టమొదటి సారిగా ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూపులో ఈ నెల 4వతేది రాత్రి 2.07 నిమిషాలకు +447443703968 అనే నెంబర్ నుంచి తొలిసారిగా ఆ వీడియోను పోస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ వీడియోకు సంబంధించి బాధితులు ఎవరూ ఎటువంటి ఫిర్యాదు చేయలేదన్నారు. బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసి వీడియోలను సోషియల్ మీడియాలో వైరల్ చేసినట్లు ఎంపి అభిమాని అయిన కొనతానపల్లి వెంకటేశ్వరరావు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 4వ తేదిన ఫిర్యాదు చేశాడని ఎస్పీ తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు 185/2022 సెక్షన్ 67ఎ, 66ఇ, ఆఫ్ ఐటి యాక్ట్ సెక్షన్ 292, 509 ఆఫ్ ఐపిసి కింద కేసు నమోదు చేశామన్నారు. ఇంత వరకు లభించిన సమా చారం మేరకు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో మొట్టమొదటి సారిగా ఐటిడిపి అఫియల్ అనే వాట్సాప్ గ్రూప్ నుంచి పోస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వీడియో పోస్టుచేసిన కొన్ని క్షణాల ముందు ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూప్‌లో ముందు పేర్కొన్న నెంబర్‌కు యాడ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఆ నెంబర్ యునైటెడ్ కింగ్‌డం వొడా ఫోన్‌కు సంబంధించినదిగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. తదుపరి దర్యాప్తులో భాగంగా సోషియల్ మీడియాలో తొలిసారిగా వీడియో పోస్టు చేసిన సదరు నెంబరు ఇంటర్నేషనల్ నెంబర్‌కావడం వల్ల ఆ నెంబర్‌కు సంబంధించిన వ్యక్తి వివరాలు సేకరించే పనిలో దర్యాప్తు కొనసాగుతోం దన్నారు. సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఒరిజినల్ కాదని ఎస్పీ స్పష్టం చేశారు. ఓ వ్యక్తి రికార్డు చేసిన వీడియోను ఇంకొకరికి పంపించి ఆ వ్యక్తి తన మొబైల్‌లో చూస్తున్నప్పుడు మరో వ్యక్తి ఆయన మొబైల్‌ఫోన్‌లోని వీడియోను చిత్రీకరించి ఆ వీడియోను వైరల్ చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ వీడియో సోషియల్ మీడియాలో పలు సార్లు ఫార్వర్డ్ చేయడం, రీ పోస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. చాలా సార్లు ఈ వీడియోను ఫార్వర్డ్, రీ పోస్టు చేయడం వల్ల ఒరిజినల్ అని నిర్ధారించలేక పోతున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

## నిరుపేదలపై జాతీయ జెండాల కొనుగోలుకు ఒత్తిడి

### బిజెపి ఎంపి వరుణ్‌గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశంలో రేషన్‌కార్డు దారు లందరినీ జాతీయ జెండా కొనుగోలుచేయా లని ఒత్తిడిచేస్తున్నారని, 75వ స్వాతంత్ర్యదినోత్స వాలు నిరుపేదలకు భారంగా మారడం దురదృష్టకరమని బిజెపి ఎంపి వరుణ్‌గాంధీ విమర్శలు సంధించారు. తిరంగా జెండా ధరలు పెంచడం సిగ్గుచేటని, నిరుపేదల సొమ్మును ఒకచేత్తో ఇచ్చి మరోచేత్తో లాక్కోవడమేనని వరుణ్ పేర్కొన్నారు. వాస్తవానికి జాతీయ పతాకం అనేది ప్రతి ఒక్కపౌరుని హృదయంలో నిలిచిపోతుందని, నిరుపేదల అన్నంగిన్నెను లాక్కునే చర్యలు మానుకోవాలని ఆయన కోరారు. ఫిలిభిత్ ఎంపి అయిన వరుణగాంధీ ఇందుకు సంబంధించిన విడియోను విడుదలచేసారు. కొందరు రేషన్‌కార్డు దారులు జాతీయ జెండాను 20 రూపాయలిచ్చి కొనుక్కోవాలని ఒత్తిడిచేస్తు న్నారని, 75వ స్వాంతంత్ర్యది నోత్సవం నిరుపేదలకు భారం కావడం దురదృష్టకరమని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలు ముందుగా అందాల్సింది నిరుపేదలకేనని ఆయన గుర్తు చేసారు. హార్‌ఘర్‌తిరంగా పథకం కింద కేంద్ర ప్రభుత్వం దేశప్రజలందరినీ ఈనెల 13నుంచి 15వరకూ తమతమ ఇళ్లల్లో జాతీయ పతాకాలను ఎగు రవేయాలనికోరినట్లు తెలిపారు. బిజెపి ఇందుకోసం ప్రధానిమోడీ కార్యా చరణను విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తుంటే అదేపార్టీకి చెందిన ఎంపి వరుణ్‌గాంధీ ప్రభుత్వ వ్యతిరేక విమర్శలు సంధిస్తూ అధికార పార్టీని ఇరుకున పెడుతున్నారు.

## అరవై యేళ్లు పైబడిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

**లక్నో, ఆగస్టు 10:** రాష్ట్రంలోని అరవైయేళ్ల మహిళలకు ఉచిత బస్ సర్వీసు కల్పించే ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ బుధవారం ఒక కార్యక్రమంలో అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (యుపిఎస్‌ఆర్‌టిసి) ఆధ్వర్యంలో 150 కొత్త డీజిల్ బస్‌లను ప్రారంభించిన కార్యక్రమంలో ఆయన ఈ విధంగా పేర్కొన్నారు. 60 యేళ్ల వయసున్న సోదరీమణులు, మాతృమూర్తులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నుండి ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు తొందరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రక్షాబంధన్ సందర్భంగా యుపిఎస్‌ఆర్‌టిసి ఆగస్టు 10 అర్థరాత్రి నుండి 12వ తేదీ అర్థరాత్రి వరకు మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు సిఎం ప్రకటించారు. రక్షాబంధన్ రోజున వివిధ ప్రాంతాలకు వెళ్లే మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని యోగి కోరారు. కొవిడ్ 19 వల్ల విధించిన లాక్‌డౌన్ సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన వలస కార్మికులకు రవాణా సంస్థ వారి గమ్యస్థానాలను ఉచితంగా చేర్చిందని ఆదిత్యనాథ్ గుర్తు చేశారు. 2019 కుంభమేళాకు భారీ ఎత్తున హాజరైన వారికి కూడా ఈ సంస్థ ఉచిత ప్రయాణం కల్పించిందన్నారు. ప్రపంచస్థాయి ఎయిర్‌పోర్టులనే నిర్మిస్తున్నప్పుడు బస్ స్టేషన్‌లను కట్టలేమా అంటూ పేర్కొన్న ఆయన డార్మిటరీలు, రెస్టారెంట్లు, వివిధ వసతులు, శుభ్రమైన మరుగుదొడ్లు ఉండేలా బస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. పాత బస్‌ల స్థానంలో కొత్త బస్‌లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. బస్సు డ్రైవర్లకు సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు జరపాలని సంస్థకు సూచించారు. వర్క్‌షాపుల్లో ఐటిఐ చేసిన యువకులకు వారి నైపుణ్యాన్ని బట్టి శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేయాలని రవాణా శాఖ మంత్రితో అన్నారు.

# బ్యాంకాక్‌లో బసకోసం రాజపక్ష దరఖాస్తు



**బ్యాంకాక్,ఆగస్టు 10:** ఉద్వాసనకు గురైన శ్రీలంక ప్రధాని వీసా కాల పరిమితిముగిసిపోవడంతో ఇపుడు ఆయన సింగపూర్‌నుంచి థాయిలాండ్‌కువెళ్లి తాత్కాలికంగా అక్కడ బసచేయాలనినిర్ణయిం చుకున్నారు. థాయి విదేశాంగమంత్రిత్వశాఖకూడా తమకు రాజపక్షనుంచి విజ్ఞప్తి అందిందని ఈమేరకు ఆయన రాజకీయ ఆశ్రయం కోసం కాదని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, తాత్కాలిక బసకు అనుమతిని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధ్యక్షునిగా ఉన్న కాలంలోరాజపక్ష భవనంమీదికి వేలాదిగా ఆందోళనకారులు చొచ్చుకుని రావడంతో రాజపక్ష మాల్దీవులకు వెళ్లిపోయారు. గతజులై 13న మాల్దీవులకు వెళ్లిన రాజపక్ష అక్కడినుంచి సింగపూర్‌కువెళ్లారు. రెండువారాల బసకు సింగపూర్ అనుమతిచ్చి ఆ తర్వాత మరో రెండువారాలు పొడిగించింది. అయితే ఆయన సింగపూర్ వీసా గురువారంతో కాలపరిమితి తీరిపోతుంది. పొడిగింపుకోసం దరఖాస్తు చేసారని, అయితే ఇప్పటికీ రరాలేదని, అందువల్ల స్వల్పకాలంపాటు ఆయన థాయిలాండ్‌లో బసచేసేందుకువెళుతున్నారని, వీసా రాగానే మళ్లీ సింగపూర్‌కు వస్తారని చెప్పారు. 73ఏళ్ల రాజపక్షకోసం తాము శ్రీలంకనుంచి విజ్ఞప్తిని అందుకున్నామని విదేశాంగశాఖప్రతిని తానీ సంగ్రాత్ తెలిపారు. అయితేఈ బస కేవలం తాత్కాలికమేనని, ఎలాంటి రాజకీయ ఆశ్ర యంకోసం దరఖాస్తు రాలేదని తెలిపారు. బ్యాంకాక్‌లోని శ్రీలంక దౌత్యకార్యాలయం ఈ అంశాన్ని ధృవీకరిం చలేదు. సింగపూర్‌కు సహజంగా శ్రీలంక వాసులు 30 రోజులు వీసాపై వస్తుంటారు. అయితే రాజపక్షకు మాత్రం రెండు వారాలు తొలుత మంజూరు చేసామని, మళ్లీ రెండువారాలు పొడిగిం చినట్లు సింగపూర్ విదేశాంగశాఖ వెల్లడించింది. శ్రీలంకలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు చల్లారుతున్నందున రాజపక్ష మళ్లీ కొలంబోకు రావాలని భావిస్తున్నా ప్రస్తుత అద్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే మాత్రం ఇపుడిపుడే రావడం ఆయన వ్యక్తిగత భద్రతకు ముప్పు తెస్తుందని చెపుతున్నారు.

# ఇంకా హార్డ్‌వర్క్ చేసి నెక్ట్స్ లెవల్‌కు వెళ్లాలనేదే నా ప్లాన్: నితిన్

యంగ్ హీరో నితిన్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజక వర్గం,. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్పైఐ సుదాకర్‌రెడ్డి, నికితారెడ్డి ఈచిత్రానిన భారీగా నిర్మించారు.. ఈచిత్రానికి ఎంఎస్ రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వం వహించారు. కృతిశెట్టి, కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో అంజలి స్పెషల్ నెంబర్ రారా రెడ్డిలోసందడి చేస్తోంది.. ఇప్పటికే విడుదలైన చార్ట్‌బస్టర్ పాటలు,ట్రైలర్ ప్రేకకుల్లో భారీ అంచనాలు పెంచాయి.. ఆగస్టు 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతున్న నేపథ్యంలో హీరోనితిన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఆయన పంచుకున్న మాచర్ల నియోజకవర్గం చిత్రం విశేషాలు మీకోసం..



**చాలా రోజుల తర్వాత ఫుల్ లెంగ్త్ మాస్ సినిమా చేస్తున్నారు. కదా స్ట్రాటజీ ఉందా?**
ప్రత్యేకమైన స్ట్రాటజీ ఏమీ లేదు.. ఇరవై ఏళ్లుగా ఇండ్రస్టీలో ఉన్నా.. ప్రేమకథలు చేసి కొంత బోర్‌ఫీలింగ్ వచ్చింది. డిఫరెంట్‌గా చేసి నెక్ట్స్ లెవల్‌కి వెళ్లాలనే ఆలోచన తో ఈచిత్రం చేశా... ఇది ఫుల్‌లెంగ్త్ కమర్షియల్ మూవీ . పవర్‌ఫుల్ రోల్, మాస్ ఎలిమెంట్స్ అన్నీ ఉన్నాయి..

**మాచర్లలో ఉండే కొత్తదనం ఏమిటి?**
కమర్షియల్ సినిమా అయినప్పటికీ ఇందులో ఉండే కథ చాలా యూనిక్ ఉంటుంది... పొలిటికల్ నేపథ్యంలో ఇది వరకు చాలా చిత్రాలు వచ్చాయి... కానీ మాచర్లలో ఉండే పాయింట్ చాలా కొత్తగా ఉంటుంది.. కమర్షియల్ ఫార్మెట్‌లో ఉంటూనే కొత్తగాఉంటుంది..

**ఈచిత్రలో మీకు ఆకట్టుకున్న పాయింట్ ఏంటి?**
కథ కొత్తగా యూనిక్‌గా ఉంటుంది... అలాగే హీరో క్యారెక్టరైజేషన్ చాలా బాగా నచ్చింది.. నేను ఐఎఎస్ పాత్ర ఇప్పటి వరకు చేయలేదు.. మాస్ సినిమా అయినప్పటికీ కథలో క్యారెక్టర్‌లో చాల ఫ్రెష్ నెస్ ఉంటుంది.. నేను సినిమాచూశాను.. అద్భుతంగా వచ్చింది.. ఫుల్ ఎంటర్‌టైనర్.. మంచి పాటలు, డ్యాన్స్, ఫైట్స్ అన్నీఉనానయి. ఫ్యాన్స్‌కు పండగలా ఉంటుంది. అలాగే అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది... మొదటిరోజు మొదటి ఆటకు నేను థియేటర్‌కు వెళ్తా.

**ఎడిటర్‌గా ఉన్న రాజశేఖర్ దర్శకత్వం చేయగలరనే నమ్మకం మీకు ఎలా వచ్చింది?**
2017 లై షూటింగ్ సమయంలో తన ఎడిటింగ్ స్టయిల్ నాకు నచ్చింది.. అలాగే సినిమా గురించి మాట్లాడుత్నుపుడు తను ఇన్‌ఫుట్స్ కూడ బావుండేవి... నువ్వు డైరెక్టరైతే బావుంటుంది. అని అపుడే చెప్పాను.. నేను చెప్పిన తర్వాత తనలో ఆలోచన మొదలైంది.. కోవిడ్ సమయంలో ఇంట్లో ఉంటూ కథ రాసుకున్నాడు.. నాకు చెప్పినపుడు ఫస్ట్‌సిట్టింగ్‌లోనే ఓకే చెప్పేశాను.

**ఐఎఎస్ పాత్ర కోసం హోం వర్క్‌చేయటం, మేకోవర్ కావటం జరిగిందా?**
ఈ విషయంలో దర్శకుడు శేఖర్ చాలా హోం వర్క్‌చేశారు.. చాలామంది ఐఎఎస్ అధికారులను కలవటం, వాళ్ల బాడీ లాంగ్వేజ్ స్టడీ చేసి, షూటింగ్ సమయంలో ఎక్కడ హుందాగా ఉండాలి.. ఎక్కడ మాస్‌గా ఉండాలనేది తనే చెప్పాడు.

**మాచర్ల నియోజకవర్గంకు యదార్ధ సంఘటనల స్ఫూర్తి ఉందా? ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సముద్రఖనిగారు రియల్ ఇన్సిడెంట్స్ అని మాట్లాడారు.. కదా?**
లేదండీ, మాచర్ల నియోజకవర్గం కంప్లీట్ ఫిక్షనల్ స్టోరీ, దర్శకుడు. శేఖర్ ది గుంటూరు మాచర్ల అనే టైటిల్‌లో ఒక ఫోర్స్ ఉంది.. అందుకే మాచర్ల నియోజకవర్గం అని టైటిల్ పెట్టాం... సముద్రఖనిగారికి శేఖర్ కథ చెప్పినపుడు .తమిళనాడులో ఇలాంటి ఇన్సిడెంటన ఉందని సముద్రఖని అన్నారు.

**కలెక్టర్ అంటే కొంచెం సాఫ్ట్‌గా ఉంటారు కదా?**
ఐఎస్ఎస్ అంటే క్లాస్ అనుకుంటాం.. కానీ ఆపాత్ర మాస్‌గా ఉంటే ఎలా ఉంటుందనే కొత్త ఆలోచనలతోనే ఫ్రెష్‌గా వెళ్తాం.

**ట్రైలర్‌లో మొత్తం కమర్షియల్ ఎలిమెంట్స్ కన్పిస్తున్నాయి కదా?**
ఫస్ట్‌హాఫ్ అంతా హిలేరియస్ కామెడీ ఉంటుంది.. నేను, వెన్నెల కిషోర్,రాజేంద్రప్రసాద్ ట్రాక్ అవుట్ అండ్ అవుట్ కామెడీగా ఉంటుంది.. ఇంటర్వెల్ తర్వాత కూడ ఫన్ ఉంటుంది... ఊర మాస్‌లా కాకుండా మాస్ కూడ క్లాస్‌టచ్‌తో ఉంటుంది..

**మాచర్ల నియోజకవర్గం ఫ్యామిలీ ఆడియెన్స్‌కి ఎంత వరకు రిలేట్ అవుతుంది?**
మాచర్ల నియోజకవర్గం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, సినిమా అంతా ఫ్యామిలీ ఎమోషన్స్ , హ్యూమర్ , ఫన్, మాస్, క్లాస్ అన్నీ ఉంటాయి.

**కేథరిన్ పాత్రను సర్‌ప్రైజ్‌గా ఉంచారా?**
కేథరిన్ థ్రెస్సా పాత్ర చిన్నదే అయినప్పటికీ కథలోచాలా కీలకం. ఒక కీపాయింట్ ఆ పాత్రలో ఉంటుంది.

**మాచర్లలో మీపాత్ర సవాల్‌గా అన్పించిన అంశాలు?**
చాలారోజుల తర్వాత చేసిన మాస్ యాక్షన్ ఫిల్మ్ ఇది.. ఫైట్స్, లుక్ విషయంలో కొంచెం ఎక్కువ శ్రద్ధ తీసుకున్నా..

**కృతిశెట్టిని స్మార్ట్ అన్నారు కదా?**
అవును, తన షూటింగ్‌లో ప్రతిది చాలా లాజికల్‌గా అడుగుతుంది.. కృతి అడితే ప్రశ్నలు చాలా స్మార్ట్‌గా ఉంటాయి. హీరోయిన్లలో అరుదైన క్వాలిటీ ఇది..

**ఒక హీరోగా ప్రేక్షకుల అభిరుచి ఎలా ఉందని భావిస్తున్నారు?**
కోవిడ్ తర్వాత ప్రేక్షకుల మూడ్ స్వింగ్ ఏమిటో అర్ధం కావటం లేదు.. ఏసినిమా చూస్తున్నారు. ఏ సినిమాకు వస్తున్నారో సరిగ్గా అర్ధంకావటం లేదు. టీజర్, ట్రైలర్‌లో ఏదో నచ్చి వస్తున్నారు. సినిమా నచ్చితే అది నడుస్తుంది..అయితే ఏ సినిమా నడుస్తుందనేది ఊహించలేం.

**20 ఏళ్ల ప్రయాణం తృప్తిగా ఉందా?**
ఇరవైఏళ్ల ప్రయాణంలో చాలా హిట్స్ చూశాను.. కొన్ని అపజయాలు కూడ చూశాను.. ప్రస్తుతం మంచి స్థితిలో ఉండటం తృప్తిగా ఉంది.. ఇంకా హార్డ్‌వర్క్ చేసి నెక్ట్స్ లెవల్‌కు వెళ్లాలనేదే నా ప్లాన్..

# నేనెప్పుడూ కంపేర్ చేసుకోను: నాగచైతన్య

మెగాస్టార్ చిరంజీవి సమర్పణ (తెలుగు) వయాకామ్ స్టూడియోస్, పారామౌంట్ పిక్చర్స్,అమీర్‌ఖాన్ ప్రొడక్షన్స్ పతాకంపై మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్ , కరీనాకపూర్, అక్కినేని నాగచైతన్య నటులుగా, అద్వైత్ చందన్ దర్శకత్వంలో రాబోతున్నచిత్రం లాల్‌సింగ్ చెడ్డా.. తెలుగులో ఈసినిమాను గీతా ఆర్ట్స్ సంస్థ డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది... అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈసందర్భంగా అక్కినేని నాగచైతన్య మీడియాతో మాట్లాడారు.



అమీర్‌ఖాన్‌తో కలిసి నటించటం చాలా గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా... ఆయనతో నటించటం ద్వారానేను ఎంతోనేర్చుకున్నాను. కొన్ని సినిమాలు చేసిన తర్వాత అందులో చేసిన ఎక్స్‌పీరియన్స్, మూమెంట్స్ లైఫ్ లాంగ్ మనకు నేర్పిస్తుంటాయి. అలాంటిదే ఈ సినిమా.. ఈచిత్రంలో నాది కేవలం 20 నుంచి 30 నిముషాల పాత్ర. మాత్రమే.. లాల్ (అమీర్) తో కలిసి ఉంటుంది.. తొలిసారి నాకు కాల్ వచ్చినపుడు నేను నమ్మలేదు. సాయంత్రం అమీర్‌ఖాన్ డైరెక్టర్ అద్వైత్ చందన్ వీడియో కాల్ చేసి మాట్లాడినపుడు నాకు చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పించింది. ఇలాంటి క్యారెక్టర్లు చేయటం చాలా కష్టం.. ఇది నాకు కొత్తగా అన్పిస్తోంది. అమీర్‌గారు ప్రీప్రొడక్షన్ కు చాలా టైమ్ తీసుకోవటం వలన ఆ తర్వాత తనకు షూట్ చాలా ఈజీ అవుతుంది ..అది నాకు చాలా బాగా నచ్చింది. సినిమాలో లాల్ పాత్రలో నటించిన అమీర్‌కు ఎన్ని కష్టాలు వచ్చినా బయటికి చూయించకుండా అద్భుతంగా నటించారు.. ఆయన డిసిప్లిన్ ఉన్న వ్యక్తి తనతో నటించటం వలన తన నుంచి నేర్చుకున్నాను.. ఈచిత్రంలో నా పాత్ర పేరు బాలరాజు,, క్యారెక్టర్ నాకు స్పెషల్‌గా అన్పించింది.. 1948లో తాతాగారు ఈ టైటిల్ పేరుతో నటించిన చిత్రం సూపర్‌హిట్ అయ్యిందని నాకు చాలా హ్యాపీ అన్పించటమే కాక బ్లెస్సింగ్స్ కూడ ఉన్నట్టు అన్పించింది.. గుంటూరుజిల్లా బోయపాలెం వద్ద పుట్టిన బాలరాజు ఆర్మీలో జాయిన్ అయిన విధానం ఇందులో చక్కగా చూపించటం జరిగింది.. ఇందులో తెలుగు నేటివిటీ చాలా వరకు కన్పిస్తుంది.. ఈసినిమాను తెలుగు జిల్లాల్లో కూడ షూటింగ్ చేయటం జరిగింది.. చిరంజీవిగారు పర్సనల్‌గా తీసుకుని విడుదల చేయటం చాలా ఆనందంగా ఫీల్ అవుతున్నాను.. ఇండస్ట్రీ అనేది చాలా క్రియేటివిటీ ఫీల్డ్.. టెక్నికల్‌గా ఇక్కడికి అక్కడికి తేడా అనేది ఏమీలేదు. ఒకదానికి ఒకదానికి నేనెప్పుడూ కంపేర్ చేసుకోను.. ఒక్కో డైరెక్టర్‌కు ఒక్కొకన విజనరీ క్రియేటివిటీ ఉంటుంది.. అంతేకానీ వారిని వీరినని కంపేర్ చేసుకోలేను. డైరెక్టర్ అద్వైత్ చందన్ చాలా మంచి డైరెక్టర్ తను నాకు చాలా బాగా గైడ్ చేశారు.. స్పెషల్ క్యారెక్టర్లు చేయటం అంటే చాలా ఇష్టం.. ఇక ముందు కూడ ఇలాంటి మంచి క్యారెక్టర్ వస్తే చేస్తాను. అమీర్‌గారి పక్కన చేయటం చాలా హ్యాపీగా ఉంది..



న్యూ ఫొటోలుక్ త్రిధాచౌదరి

# పదేళ్ల సినీ ప్రయాణం పూర్తి

అతికొద్ది కాలంలోనే ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న చిత్ర నిర్మాణ సంస్థలు హారిక, అండ్ హాసిని క్రియేషన్స్... సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నేటితో పదేళ్ల ప్రయాణాన్ని పూర్తిచేసుకున్నాయి. ఆగస్టు 9న 2012 న విడుదలైన జులాయి తో ప్రయాణాన్ని ఘనంగా



ప్రారంభించి మొదటిచిత్రంతోనే విజయాన్ని అందుకుని, మంచి అభిరుచి గల నిర్మాతలుగా పేరు తెచ్చుకున్నారు.. అల్లు అర్జున్, ఇలియానా జంటగాత్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ మూవీ తర్వాత ఇక వెనక్కి చూసుకోలేదు.. పదేళ్ల సినీ ప్రస్థానంలో ఈసంస్థల నుంచి 16 సినిమాలు వచ్చాయి. అందులో మెజారిటీ సినిమాలు ప్రేక్షకులను మెప్పించటం విశేషం. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఈ సంస్థలకు ప్రత్యేక అనుబంధం ఉంది. జులాయి నుంచి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వస్తున్న అన్నిచిత్రాలను హారిక అండ్ హాసిని క్రియేషన్స్, పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తుండటం విశేషం. ఇక సితార బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మాతగా యువ ప్రతిభకు పద్దెపీట వేస్తుంటారు. ఈ పదేళ్లలో ఈ రెండు బ్యానర్లలో జులాయి. సన్నాఫ్ సత్యమూర్తి , అఆ, ప్రేమమ్, అరవింద సమేత , జెర్సీ, భీష్మ, భీమ్లానాయక్, డిజె టిల్లు, అల వైకుంఠ పురములో ఇది పదికి పైగా బ్లాక్‌బస్టర్స్ వచ్చాయి.. ఇక ముందు కూడ తమకు అందరి అభి మానం, ఆశీస్సులు, ప్రేక్షకుల మద్దతు ఇలాగే ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు..

# ‘స్వాతిముత్యం’ రిలీజ్ డేట్

గణేష్ హీరోగా ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం స్వాతిముత్యం.. వర్ష బొల్లమ్మ హీరోయిన్.. లక్ష్మణ్ కె. కృష్ణ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కంటెంట్ బలంతో దసరా శుభాకాంక్షలతో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. ఈచిత్రం విడుదల తేదీని ఖరారుచేశారు.



అక్టోబర్ 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ఓ యువకుడు కథే ఈచిత్రం.. జీవితం, ప్రేమ, పెళ్లిపట్ల ఆలోచనలు, అభిప్రాయాలు అతని జీవిత ప్రయాణం ఎలా సాగిందన్నది ఈచిత్రం కథాంశంగా మలిచారు.. కుటుంబ సంబంధాలు, భావోద్వేగాలు తప్పనిసరి ప్రధానంగా. ఇవన్నీవి నోదాన్ని పుష్కలంగా పంచుతాయి.. సగటు సినిమా ప్రేక్షకుడిని అలరిస్తాయి. ప్రేమతో కూడిన వినోద భరిత కుటుంబ కథా చిత్రం స్వాతిముత్యం అని మేకర్స్ తెలిపారు.. ఇతరపాత్రల్లో నరేష్, రావురమేష్, సుబ్బరాజు, వెన్నెల కిశోర్,సప్తగిరి తదితరులు నటిస్తున్నారు.


# ఆయన సీన్ సీనిమాకే హైలెట్

ప్రేమమ్, సవ్యసాచి, కార్తికేయ చిత్రాలకు దర్శకత్వం వహించి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు చందూ మొండేటి.. తను దర్శకత్వం వహించిన చిత్రం కార్తికేయ2.. క్రేజీ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై ఎనర్జిటిక్ హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన కార్తికేయ కు సీక్వెల్‌గా కార్తకేయ2 రాబోతోంది.. ఆగస్టు 13న గ్రాండ్‌గా చిత్రం రాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు చందూ మొండేటి మాట్లాడారు.



కార్తికేయ1 హిట్ అవ్వటంతో ఇపుడు వస్తున్న సీక్వెల్‌కు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది.. కార్తికేయ1 లో నిఖిల్ హీరోగా చేయటంతో కార్తికేయ2లో నటించటం చాలా ఈజీ అయ్యింది.. అందులో మెడికల్ స్టూడెంట్‌గా నటిస్తే ఇందులో డాక్టర్‌గా నటించాడు.. శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, వైవా హర్ష, వీరందరూ బిజీగా ఉన్నా ఈకథను నమ్మి మాతో ట్రావెల్ చేశారు. కార్తికేయ2లో స్వాతి పాత్రకు ఎక్కువ స్కోప్ లేదు. అందుకే స్వాతిని తీసుకోలేదు.. అయితే ఈసినిమా తొలిభాగం చూడకపోయినా సెకండ్ పార్ట్‌లో అర్ధమైపోతుంది.. కథ హిమాచల్ ప్రదేశ్‌లో నడుస్తుంన్నందున అక్కడి వారు అయితే బాగుంటుందని అనుపమ్‌ఖేర్‌ను తీసుకోవటం జరిగింది.. ఆయన సీన్ సీనిమాకే హైలెట్‌గా ఉంటుంది.. దేవీపుత్రుడు సినిమాకు ఈ కథకు ఎటువంటి సంబంధాలు లేవు.. ఏకథకైనా నిర్మాతలు కొన్ని బౌండరీస్ ఇస్తారు.. దాన్ని బట్టే ఈ కథను చేయటం జరిగింది. కార్తికేయ2కు బడ్జెట్‌లో తీయటానికి చాలా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేయటం జరిగింది. అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల, మయాంక్ మమ్మల్ని నమ్మారు. రెండు పాండమిక్ పరిస్థితులు వచ్చినా వెనకడుగు వేయలేదు.. కాలభైవర మ్యూజిక్ బాగుంటుంది.. అందరూ చాలా బాగా సపోర్ట్‌చేశారు.. థియేటర్ ద్వారా ప్రేక్షకులకు బిగ్‌స్క్రీన్‌పై మంచి ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని తీసిన సినిమా ఇది. ఈచిత్రాన్ని ఐదు సంవత్సరాల నుంచి15 సంవత్సరాల పిల్లలు చూస్తే నాకు చాలా హ్యాపీ ఎందుకంటే వారికి ఇతిహాసాలపై ఒక అవగాహన వస్తుంది..

# మహేష్ మచిడి తాజా చిత్రం ‘బాలకృష్ణ’



బహుముఖ ప్రతిభాశాలి, మిస్టర్ ఇండియా (కర్ణాటక) టైటిల్ విన్నర్ మహేష్ మచిడి నటిస్తున్న చిత్రం ‘బాలకృష్ణ’ మొదలైంది.. శ్రేష్ఠ్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈవిభిన్న కథాచిత్రానికి అమెరికాలో అమ్మకూచి ఫేమ్ రాధిక దర్శకత్వం వహిస్తున్నారు.. తరుణ్ కన్నా సినిమాటోగ్రఫీ చేస్తున్నారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదుగుతున్న సెల్ఫ్‌మేడ్ హీరో మహేష్ మచిడి మాట్లాడుతూ, రాధికా కొండా చెప్పి కథ నాకు బాగా నచ్చిందని, కథ,స్క్రీన్‌ప్లే, మాలు కూడ ఆమే రాసుకున్నారని తెలిపారు. ఒకహైలీ టాలెంటెడ్ లేడీ డైరెక్టర్ టాలీవుడ్‌కు ఇంట్రడ్యూస్ అవుతున్నారని కచ్చితంగా చెప్పగలను అన్నారు.

# ‘విక్కీ ది రాక్‌స్టార్’ పాట

నూతన నటులు విక్రమ్, అమృత చౌదరి కలిసి నటించిన చిత్రం విక్కీ దా రాక్ స్టార్.. ప్రేక్షకులను అలరించేలా తెరకెక్కుతోంది, ఈచిత్రాన్ని హైప్రొడక్షన్ వాల్యూస్ జోడించి శ్రీమతి వర్ధిని నూతలపాటి సమర్పణలో స్టూడియో 97 ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోంది.. ఫ్లైట్ లిఫ్టినెంట్ శ్రీనివాస్ నూతలపాటి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్ షేడ్‌ను విడుదల చేశారు. ప్రేమలోని మాధుర్యాన్ని తెలిపేలా రూపొందిన ఈ ఫస్ట్‌షేడ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంపై అంచనాలను పెంచేసింది.. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తు న్నారు.. ఈ చిత్రం నుంచి పిల్లా నువ్వు నాకు ప్రాణమే.. అనే లవ్ బ్రేకప్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది.. ప్రస్తుతం ఈ పాటకు మంచి ఆదరణ లభిస్తోంది.. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..




ఇప్పటిదాకా ఎవరూ టచ్‌చేయిన సబ్జెక్టుతో ఈ మూవీ రాబోతోంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# ప్రతి మహిళా బాక్సింగ్ నేర్చుకోవడం అవసరం..



'మాటివ్వడం, దాన్ని నిలబెట్టుకోవడం విజేతల లక్షణం' అంటుంటారు. ఈ విషయం మరోసారి రుజువు చేసింది తెలంగాణ యువ బాక్సర్ నిఖత్ జరీన్. కామన్వెల్త్ క్రీడల్లో తాజాగా పసిడి కొల్లగొట్టిన ఆమె.. ఆ పతకాన్ని తన తల్లికి పుట్టిన రోజు కానుకగా అందించి మురిసిపోయింది. అంతేనా.. ఈ టోర్నీలో అడుగుపెట్టిన తొలిసారే బంగారు పతకం గెలుచుకోవడం మరో విశేషం. ఆడపిల్లగా , ముస్లిం యువతిగా ఈ ఆటను ఎంచుకున్న దగ్గర్నుంచీ ఈ సమాజం నుంచి ఎన్నో విమర్శల్ని ఎదుర్కొని తానీ స్థాయికి చేరిందంటే అందుకు కారణం. ఆమె పట్టుదల, కృషి సంయమనమే అని చెప్పచ్చు. బాక్సింగ్‌లోకి ప్రవేశించాలని ఉవ్విళ్లూరే యువతులకు స్ఫూర్తిగా నిలవడమే తన కల అంటోన్న ఈ పంచింగ్ క్వీన్.. వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా తానెదుర్కొన్న ఆటుపోట్ల గురించి పలు సందర్భాల్లో పంచుకున్న విశేషాలు తెలుసుకుందాం..

నాకు చిన్నప్పట్నుంచి ఆటలంటే చాలా ఇష్టం. ఈ క్రమంలోనే రోజూ ఉదయాన్నే నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ గ్రౌండ్‌కు అథ్లెటిక్స్ సాధన కోసం వెళ్లేదాన్ని. ఓ రోజు మా నాన్న ఫ్రెండ్ నా ప్రాక్టీస్‌ను దగ్గర్నుంచి గమనించారు. 'నిఖత్‌ను బాక్సింగ్ శిక్షణలో చేర్పించు.. ఏడాది తిరిగే లోగా తనను జాతీయ క్రీడాకారిణిగా తయారుచేస్తా.. అంటూ ఆయన నాన్నతో చెప్పారు. ఇలా 2009లో (13 ఏళ్ల వయసులో) నా బాక్సింగ్ ప్రాయాణం ప్రారంభమైంది. నిజానికి మనం ఎంచుకున్న ఏ జర్నీ కూడా అంత సాఫీగా సాగదు. నా బాక్సింగ్ ప్రయాణం కూడా అంతే! చాలామంది 'బాక్సింగా? మగాళ్ల ఆట ఆడతావా?' అంటూ నన్ను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. కొంతమంది సంప్రదాయవాదులు 'ముస్లిం అమ్మాయిలు పరదా చాటుకే పరిమితం కావాలి. చదువుకోవడం, పెళ్లి చేసుకోవడం.. వాళ్లకు తెలిసిన లోకాలివే' అంటూ ఉచిత సలహాలిచ్చేవారు. ఇలాంటి పరిస్థితుల్లో నాన్న నావైపే నిలిచారు. 'అవన్నీ పట్టించుకోకు.. నీపై నువ్వు నమ్మకముంచు! ఎందుకంటే ప్రయత్నిస్తే ఏదీ అసాధ్యం కాదు..' అంటూ ప్రతి క్షణం నన్ను ప్రోత్సహించారు.

**చాలా మొండిదాన్ని !....** అది బలమో, బలహీనతో తెలియదు కానీ.. నేను చిన్నతనం నుంచి చాలా మొండిదాన్ని. అనుకున్నది సాధించాలన్న పట్టుదల ఎక్కువ! పంచ్ అయినా, మాటైనా స్వీకరించడం నాకు అలవాటు లేదు. నా ప్రతిభతోనే దాన్ని తిప్పి కొట్టాలని అనుకునేదాన్ని. అయితే నేను బాక్సింగ్ సాధన మొదలుపెట్టిన తొలినాళ్లలో నేనొక్కదాన్నే అమ్మాయిని.. అందరూ అబ్బాయిలే ఉండేవారు. దాంతో వాళ్లతోనే పోటీ పడాల్సి వచ్చేది. ఈ క్రమంలోనే వాళ్లిచ్చిన పంచ్‌ని తిరిగిచ్చే సమయం కోసం వేచి చూసేదాన్ని. అంతేకానీ.. ఆటలో రాణించలేకపోతున్నానన్న అభద్రతా భావం ఎప్పుడూ నా దరి చేరనివ్వలేదు. ఈ పట్టుదల పాజిటివిటీనే నన్ను ఈ స్థాయికి చేర్చాయనిపిస్తుంది.

**సమయం కోసం వేచి చూశా !.......** అమెరికన్ బాక్సర్ మహమ్మద్ అలీ నా స్ఫూర్తి . మేరీకోమ్‌నూ అంతగానే ఆరాధించా. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఆమె ఒలింపిక్ పతకం గెలిచాకే మన దేశంలో మహిళల బాక్సింగ్‌కు ఆదరణ పెరిగిందని చెప్పవచ్చు. అయితే ఒకానొక దశలో పలు వివాదాలు నా ఏకాగ్రతకు కాస్త భంగం కలిగించే ప్రయత్నం చేశాయి. నాలో ప్రతిభ ఉన్నా ఆ సమయంలో రిఫరీలు, జడ్జిలు, సెలక్టర్లు.. నాకు మొండిచేయి చూపించారు. అయినా సమయం కాదని మిన్నకుండిపోయా. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని, నా సత్తా ఏంటో నిరూపించేలా చేస్తుందని సమయం కోసం వేచి చేశా. ఒక్కోసారి ఆలోచిస్తే.. ఈ వివాదాలన్నీ నా మంచికే జరిగాయేమో అనిపిస్తుంది. వీటి మూలంగానే నేను మానసికంగా మరింత దృఢమయ్యా. ఆటపై మరింత పట్టు బిగించా.

**ఒలింపిక్ పతకం.. పోలీసు ఉద్యోగం !....** నాన్న నన్ను ఈ క్రీడలో ఎంతగా వెన్నుతట్టారో.. నా భవిష్యత్తు గురించి అమ్మ అంతకంటే ఎక్కువగా ఆందోళన పడింది. అందరూ అనే మాటలు విని నన్నెవరూ పెళ్లి చేసుకోరేమోనని భయపడేది. అప్పుడు అమ్మకు నేనే సర్ది చెప్పేదాన్ని. 'ఒక్కసారి ప్రపంచ ఛాంపియన్‌షిప్ గెలవనివ్వు.. అబ్బాయిలే నా వెనకాల క్యూ కడతారు' అంటూ అమ్మ కళ్లలో ఆనందం నింపేదాన్ని. నిజానికి పెళ్లి నా జీవితాశయం కాదు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం నెగ్గడమే నా చిరకాల కోరిక. ఎలాగైనా దాన్ని సాధించి తీరతా. బాక్సింగ్ కాకుండా ఇంకే లక్ష్యాలు లేవా అని అడిగితే.. ఐపిఎస్ ఆఫీసర్ కావాలనుకుంటున్నా. తద్వారా మా జిల్లాలో బాక్సింగ్‌ని మరింత ప్రోత్సహించాలనుకుంటూన్నా.

**అమ్మా.. పతకంతో వచ్చేస్తున్నా...** ఈ ఏడాది జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ తర్వాత కామన్వెల్త్ గేమ్స్ పైనే ఎక్కువ దృష్టి పెట్టా. అందులో పసిడి పతకం గెలిచి పుట్టినరోజు కానుకగా ఇస్తానని అమ్మకు మాటిచ్చా. అనుకున్నట్లుగానే మాట నిలబెట్టుకునందుకు చాలా సంతోషంగా ఉంది. మరోవైపు భారతీయులూ నాపై పసిడి ఆశలు పెట్టుకొని ఉంటారు. వాళ్ల కోరిక తీర్చినందుకు గర్వంగా ఉంది. విజయానంతరం జాతీయ గీతాలాపన చేస్తున్నప్పుడు చాలా ఎమోషనల్ అయ్యా. ఇక ఎప్పుడెప్పుడు ప్రధాని మోదీని కలుస్తానా అన్న ఆతృత ఉంది. ఎందుకంటే ప్రపంచ ఛాంపియన్‌షిప్ గెలుచినప్పుడు నా టీషర్ట్‌పై మోదీజీ ఆటోగ్రాఫ్ తీసుకున్నా. ఇప్పుడు బాక్సింగ్ గ్లోవ్స్‌పూ ఆటోగ్రాఫ్ తీసుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నా. ఇక ఈ టోర్నీ కోసం రెండు కిలోలు తగ్గిన నేను. ఈ క్రమంలో నాకిష్టమైన ఐస్‌క్రీమ్ కూడా పక్కనపెట్టా. ఇప్పుడు దాని రుచిని ఆస్వాదిస్తా.

**స్వీయ నమ్మకంతో ఏదైనా సాధించవచ్చు..** 'మహిళలే సాటి మహిళల్ని చైతన్యవంతుల్ని చేయగలరు' అంటుంటారు. ఈ



విషయాన్ని నేను బలంగా నమ్ముతాను. ఈ సమాజం నుంచి విమర్శలు ఎదుర్కొన్న అనుభవంతో ఒక్క మాట చెప్పాను. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. దాని పిసగట్టండమే కాదు. స్వీయ నమ్మకంతో ముందుకు సాగాలి. అప్పుడే ఏదైనా సాధ్యమవుతుంది. నన్నడిగితే. ప్రతి మహిళా బాక్సింగ్ నేర్చుకోవడం అవసరమని చెప్పుత. ఎందుకంటే అది క్రీడ మాత్రమే. కాదు ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఆయుధం. ❑

# నాలుగు పదుల్లోనూ యవ్వనంగా..




పాతికేళ్లు నిండని కొంత అమ్మాయిలకుముఖంపై ముడతలు, గీతలు వస్తుంటే, నలభై ఏళ్లు దాటిన కొంత మంది అమ్మల ముఖం మాత్రం మృదువుగా, మెరుస్తూ కనిపిస్తుంది దీనికి తీసుకునే ఆహారం కూడా కారణ మంటున్నారు నిపుణులు. వృద్ధాప్య ఛాయల్ని అడ్డుకోవాలంటే ప్రత్యేకంగా కొన్నిరకాల ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలి. వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు, విటమిన్లు, ఖనిజలవణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, వయసు పైబడిన సంకేతాలను దరికి చేరనీయవు. గింజ ధాన్యాలు, గోధుమ, బ్రౌన్‌రైస్, గుడ్లు, తాజా కూరగాయలు, విత్తనాలు, తాజా పండ్లు వంటివి శరీరాన్ని, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాదు, మెదడుపైనా మంచి ప్రభావాన్ని చూపిస్తాయి.

**కుర్క్యుమిన్..** ఇందులోని యాంటీకా ఇసడెంట్ గుణాలు కణాల అభివృద్ధికి తోడ్పడతాయి. ఎప్పటికప్పుడు కొత్త కణాలు ఏర్పడి ముఖచర్మాన్ని మృదువుగా ఉండేలా చేస్తాయి. వంటకాల్లో పసుపు వాడకాన్ని పెంచాలి. అలాగే రోజూ గ్రీన్ టీ తీసుకోవడం మంచిది. ఇందులోని పాలీఫినాల్ కాంపౌండ్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. వయసు పైబడుతున్నట్లుగా ముఖంలో వచ్చే మడతలను త్వరగా దరిచేరనివ్వదు.

**వేరు శనగ..** ఈ పప్పులో ఉండే రెస్వెరట్రాల్ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి చర్మాన్ని తాజాగా ఉండేలా చేస్తుంది. ఈ తరహా ఎంజైమ్ ద్రాక్ష బ్లూబెర్రీస్, కొకోవా, డార్క్ చాక్లెట్‌లోనూ లభ్యమవుతుంది. వీటికి రోజూ మెనూలో చోటిస్తే చాలు. మెరిసే ముఖం సొంతమవుతుంది. టొమాటోలోని లైకోపిన్ రక్తాన్ని వృద్ధి చేస్తుంది. కణజాలాన్ని ఉత్తేజ పరుస్తుంది. పుచ్చకాయ, పింక్ గ్రేప్స్‌లోనూ లైకోపిన్ ఉంటుంది. అదుకే రోజూ తినే వాటిటో వీటికి చోటివ్వండి.. మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి. ❑

# యాలకులతో ఫేస్‌ప్యాక్ !



ముఖం మీది మచ్చలు ఇబ్బందికరంగా అనిపిస్తాయి. వాటిని పోగొట్టడం అనుకున్నంత కష్టమైన పనేమి కాదు. సెలూన్ లేదా ప్లారర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా కిచెన్‌లో లభించే యాలకులతో మచ్చలను మాయం చేసి, అందాన్ని పెంచుకోవచ్చు. ఎలాగంటే.

- యాలకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ అన్ని విధాలా చార్మానికి రక్షణనిస్తాయి. అంతేకాదు ఎలర్జీలను తగ్గంచి, చర్మానికి సాంత్వననిస్తాయి.
- పచ్చిపాలు, రెండు మూడు యాలకులు, కొద్దగా తేనె తీసుకోవాలి. యాలకులను పొడి చేసి పాలలో కలపాలి. తరువాత టీ స్పూన్ తేనె వేసి పేస్ట్‌లా వచ్చేంత వరకూ కలపాలి.
- ఈ పేస్ట్‌ను ముఖం మీద మచ్చలు, మొటిమలు ఉన్నచోట మసాజ్ చేస్తున్నట్టుగా రాసుకోవాలి. 15 నిమిషాలయ్యాక చల్లని నీళ్లలో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచుగా చేస్తే ముఖం మృదువుగా మారుతుంది. ❑

**చెలి చిట్కా**

క్యాబేజీ ఉడికేటప్పుడు వచ్చే వాసన నచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑



# అందమైన వెలుగుల కుండీలు



మొక్కలు ప్రతి ఇంటిలోనూ అలంకరణలో భాగమవుతున్నాయి. దీనికి మరింత అందం ఎందుకు పెంచకూడదు? ఇదే ఆలోచన వచ్చినట్టుంది తయారీదారులకు! కుండీలకు లైట్లను జత చేశారు. మొక్కలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమరుస్తున్నారు! సోలార్‌ని కొన్నయితే.. బ్యాటరీతో నడిచేవి కొన్ని. రాత్రియ్యేసరికి గార్డెన్, వసారా వెలుగులతో నిండి, ఆ ప్రాంతాన్ని మరింత అందంగా మార్చేస్తాయి. భిన్న ఆకారాలు, రంగుల వెలుగుల్లో దొరుకుతున్నాయి. నచ్చినవి ఎందుకోవడమే తరువాయి.















# ప్రేమభ్రమ వీడి జీవితాన్ని గెలవండి

**వ్యధ**

నేను ఒక యువకున్ని ఘాడంగా ప్రేమించాను. జీవితాంతం అతనితోనే కలిసి ఉండాలనుకున్నాను. పాలు నీళ్లలా మమేకం కావాలనిభావించాను. ఊపిరిలో ఊపిరినై మనసులో మనస్తే కడదాకా సాగిపోవాలని భావించాను. అయితే నా కలలన్నీ కల్లలయ్యాయి. అతను మరొక అమ్మాయి మోజులో పడ్డారు. నన్ను దారుణంగా మోసం చేశారు. నా ఊహాసౌధం కుప్పకూలింది. గుండె బద్దలయ్యింది. బ్రతుకు భారంగా మారింది. తనువు చాలించి మనసుకు శాంతి కల్పించాలని అనిపిస్తోంది. అయితే ఆత్మహత్య మహాపాపం అన్న భావన అడ్డుపడుతోంది. ప్రేమను మరిచి జీవితాన్ని గెలిపించమని మనసులో అప్పుడప్పుడు ఒక ఆలోచన మెదలుతోంది. అయితే పదే పదే ప్రేమ పేరుతో మోసపోయానన్న భావన కలిచివేస్తోంది. మనసును కలవర పరుస్తోంది. దీంతో డిప్రెషన్ ఆవహించింది. దిగులు పడ్డ మనసు ధీనగా రోధిస్తోంది. చావాలో బ్రతకాలో తెలియక సతమతమవుతున్నాను. నా వయస్సు 27 ఏళ్ళు బి.టెక్ చదివి బెంగుళూరులోని ఒక మల్టీఏషనల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాను. నెలకు 70వేలు జీతం వస్తోంది. నాలుగేళ్ల క్రితం మా కంపెనీలో నాతోపాటు పనిచేసే ఒక అబ్బాయి పరిచయం అయ్యారు. పరిచయం స్నేహంగా మారింది. స్నేహం ప్రేమగా పరిణామం చెందింది. ప్రేమ విడదీయరాని బంధానికి పునాదివేసింది. ఈ దశలో ఆయనపై ఒక వగలాడి వల విసిరింది. ఇతను చేప పిల్లలా ఆమె వలలో పడ్డారు. ఆమె వలపుకు బంధీఅయ్యారు. నాలో తప్పులు, లోపాలు వెదకడం ప్రారంభించారు. ఆయన ప్రవర్తనలో వచ్చిన మార్పు అర్థమయ్యింది. ఆరా తీసి ఆయన సమాంత ప్రేమ వ్యవహారం పసిగట్టాను. ప్రత్యక్షంగా పట్టుకుని నిలదీశాను. దీంతో ఆయన నాపై తిరగబడ్డారు నన్ను ఒక సైకో అంటూ ఈసరించారు. నాతో జీవితం పంచుకోవడం ఇష్టం లేదన్నారు. పొరపాటుగా నా మాయలో పడి ప్రేమగా భ్రమించానని అభివర్ణించారు. ఆమె ప్రవేశంతో కళ్లు తెరిచానని, మా ప్రేమకు తెరదింపానని చెప్పారు. నేను ఎంత ప్రయత్నించినా, ప్రాధేయపడినా కల్మషం లేని నా ప్రేమ అతని మోస పూరిత మనసును గెలవలేకపోయింది. తరువాత ఆరా తీస్తే అతను ఒక స్వార్థపరుడని అర్థమయ్యింది. ఇంటర్‌లోనే ఒక అమ్మాయిని వెంటతిప్పుకుని ఒదిలివేశారని తెలిసింది. ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రియురాలు నాకంటే కొంత అందంగా ఉంటుంది. పైగా ఆమెకు నాకంటే పాతికవేలు జీతం ఎక్కువ. అన్ని పరిశీలించిన తరువాత అతనొక స్వార్థపూరిత వ్యక్తి అని తెలిపోయింది. నా మనసుకు నేనే సర్దిచెప్పుకుని మనసును కుదుట పరచుకోవడానికి ప్రయత్నిస్తూ వస్తున్నాను. కొంతవరకు తట్టుకున్నాననే చెప్పవచ్చు. అయితే వారిద్దరికి రెండు నెలల క్రితం పెళ్లయిన విషయం తెలియగానే మళ్లీ నా మనసు కృంగుబాటుకు గురయ్యింది. ఎందుకో విపరీతమైన ఆక్రోశం పెల్లుబుకుతోంది. ఒక్కొక్కసారి నేరుగా వెళ్లి అతని కత్తితో పొడిచేద్దామన్నంత కోపం వస్తోంది. మరొక సారి మోసపోయిన నేను బ్రతికి ఉండటం కంటే ఆత్మహత్య చేసుకుని తనువు చాలించాలనిపిస్తోంది. అయితే ఎక్కడో ఒక మూల మాత్రం ఆశావాదం పెంచుకుని, అతనికంటే గొప్పవాడిని పెళ్ళాడి, వారికంటే గొప్పగా జీవించి చూపాలన్న ఆలోచన మెదలుతోంది. ఈ దశలో నేను ఏమి చేయాలి. నామనసు ఎలా మార్చుకోవాలో చెప్పండి.

**- ప్రియాంక, చిత్తూరు.**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



అమ్మా, మీ మానసిక వేదన అర్థమయ్యింది. మీది కల్మషం లేని ప్రేమ అనడంలో సందేహం లేదు. అయితే మీరు తొందరపడి ప్రేమలో పడ్డారని మాత్రం చెప్పక తప్పదు. మానిషికి అవసరాలు, ఆశలు, కోర్కెలు, వ్యామోహాలు ప్రభావితం చేస్తుంటాయి. ప్రేమ జనించడం, విఫలమవడంలో కూడా వీటి ప్రభావం ఉంటుంది. కోర్కె, అవసరం, మోహం, ఆశలాంటి అంశాలు ప్రేమకు అంతర్లీన ప్రేరకాలుగా ఉంటాయి. మనం అందరు అనుకున్నట్టు మనసును అర్థం చేసుకోవడం, భావాలు పంచుకోవడం అంత సులభం కాదు. మనిషికి అవసరాలు, స్వార్థం నిరంతరం వెంటాడుతుంటాయి. మోహం, తపన, కోర్కెలు మనసును మార్గం తప్పిస్తుంటాయి. ఎంతటి స్థితిప్రజ్ఞులైనా ఒక్కోసారి మనసు చలించి దారి తప్పుతుంటారు. అన్నింటికంటే మోహం ప్రమాదకారిగా పరిణమిస్తుంటుంది. అందుకే మన పెద్దలు సామాజిక ధర్మాలు, ఆచారాలు, నైతిక విలువలను రంగరించి వివాహ వ్యవస్థను రూపొందించారు. అన్ని విధాలా ఆలోచించి ఆచి తూచి పెళ్లి చేసుకుంటే మంచిదని చెపుతున్నారు. స్వయంవరం ప్రాచుర్యంలో ఉన్న కాలంలో కూడ అన్ని వివరాలు సేకరించి సమర్థుడైన వ్యక్తి వరించే స్వేచ్ఛ ఉండేది. అప్పటిలో యువరాణులు తమ స్వేచ్ఛను వివేకంతో కాచివడబోసి నిర్ణయం తీసుకునేవారు. తరువాత జీవితకాలం వారి బంధాన్ని కొనసాగించేవారు. ఇప్పుడు స్వేచ్ఛకు రెక్కలు వచ్చాయి. కోర్కెలు, ఆశల మాయలోపడి ప్రేమ అన్నభ్రమలో పడేస్తున్నది. మీరు కూడా ఒక విధంగా ఎంచుకోవడంలో పొరపడ్డారు. ఇలాంటిది జీవితంలో సహజమే కాబట్టి అతని కోసం తపించడం మాని ప్రేమభ్రమ వీడి జీవితంలో గెలవడానికి ప్రయత్నించండి. ❑

# సాయి సర్వాంతర్యామి

**ఆధ్యాత్మికం**





**సాయిబాబా బోధనా** పద్ధతే వేరుగా ఉంటుంది. ఒక్కొక్క భక్తునిది లేదా సందర్శకునిది ఒకొక్క మనస్తత్వం. సాయిని దర్శించే ఆ భక్తులు, సందర్శకులు వివిధ కోరికలతో వస్తుంటారు. సాయివారికి మేలు చేసి పంపేవారు. విషయం ఏమిటంటే ఆ భక్తుల పుర్వాపరాలు సాయి అడగరు. అంటే రోగం తెలుసుకోకుండానే వైద్యం చేసినట్లు. ఆయా సందర్భాలలో సాయి మాటలు వేరుగా ఉంటాయి. గుప్తే అనే ఒక వ్యక్తి జనవరి 14న 1912లో షిరిడీకి వచ్చాడు. సాయిని దర్శించటానికి. ఏదైనా కోరిక ఉన్నదో లేదో తెలియదు. జనవరి 15న సాయి బాబా ద్వారాకామాయిలో ఒక పెద్ద కథను చెప్పారు. అందులో అనేక సంఘటనలు ఉన్నాయి. తలా తోక తెలియలేదు. అక్కడే ఉన్న కలెక్టరుకు, తరువాత తెలిసింది. అవన్నీ గుప్తే జీవితంలో జరిగిన సంఘటనలే అని. యం.జి. ప్రధాన్ బొంబాయి నివాసి. ఆయన మొదటి సారిగా షిరిడీ వచ్చి సాయిని దర్శించుకుని ద్వారకామాయిలో కూర్చున్నాడు. అతని తోటలో పండిన రామా ఫలాలు, సీతా ఫలాలను సాయికి సమర్పించాడు. సాయి 'ఎవరీ తెలివి తక్కువ వాడు? కొడుకు పోయినందుకు బాధపడుతున్నాడు? చనిపోవటమంటే భూమిలో కలసి పోవటమే కదా! శరీరము ఎప్పటికైనా మట్టిలో కలిసిపోవలసిందే! దానికి దుఃఖించటమెందుకు?' అన్నారు. సాయి అక్కడున్న భక్తులతో ప్రధాన్ తోటలో ఏ ప్రదేశంలో ఎన్ని సీతాఫలం, రామాఫలం చెట్లు ఉన్నాయి, ఆతని కుమారుని మరణం, ఆతని దుఃఖం గురించి చెప్పాడు. ఇన్ని వివరాలు తెలియ చెప్పటానికి సాయి బొంబాయి వెళ్లలేదు. లేదా ఆ వివరాలన్నీ ప్రధాన్ సాయికి చెప్పలేదు. అసలు మొదట సారిగా షిరిడీకి వచ్చిన ప్రధాన్ నోరే తెరవలేదు. ఇవన్నీ సాయికి ఎలా తెలిసాయి? ఇదీ సాయి బోధనా పద్ధతి. కథలన్నీ కంచికి చేరతాయి. ప్రతి సందర్శకుని విషయాలన్నీ సాయికి తెలుస్తాయి. ఎందుకంటే సాయి సర్వాంతర్యామి. వివరించి గాథలను, బాధలను సాయికి చెప్పనక్కరలేదు. అంటే, సాయి మనలను చూస్తూనే ఉన్నాడు, చూస్తూనే ఉంటాడు అది తెలుసుకోవాలి అందరూ..

**-యం.పి.సాయినాథ్**



# మాస్టర్ బ్లాస్టర్ కొత్త అవతారం

**ముంబయి:** టీమిండియా దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కొత్త అవతారమెత్తాడు. తన సోదరుడు నితిన్ టెండూల్కర్ కుమార్తెపెళ్లి సందర్భంగా సచిన్ సాంప్రదాయ దుస్తుల్లో మెరిశాడు. గోధుమ కలర్‌షేర్వాణీధరించిన సచిన్ ఎర్రతల పాగాతో రాజవంశీయుడిగా కనిపించాడు. ఇదే న్యూస్ సచిన్ స్వయంగా ట్వీట్‌చేసాడు. వెడ్డింగ్.. షాదీ సెలబ్రేషన్ అంటూ హ్యాష్‌ట్యాగ్ జతచేసాడు. నా అన్న నితిన్‌కూతురు పెళ్లి అందుకే ఈ డ్రెస్‌తో పాటు ఫేటాను ధరించానంటూ ట్వీట్‌చేసాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్‌యువరాజ్‌సింగ్ సరదాగా స్పందించాడు. సచిన్‌ను టీజ్‌చేస్తూ ఓయ్ సచిన్‌కుమార్ హే అంటూ పేర్కొన్నాడు.

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్ 2 సూర్యకుమార్





**దుబాయ్:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ మిస్టర్ 360 సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానం అందుకోలేకపోయాడు. బుధవారం ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో సూర్య 805 పాయింట్లతో తన రెండోస్థానం నిలబెట్టుకోగలిగాడు. ఇక పాక్ కెప్టెన్ బాబర్ ఆజామ్ 818 తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సత్తాచాటిన సూర్యకుమార్ యాదవ్ పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజమ్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానంలోకి వెళతాడని అందరూ అంచనావేసారు. కాని వెస్టిండీస్‌తో చివరి టి20లో ఆతనికి టీమిండియా మేనేజ్‌మెంట్ రెస్ట్ ఇచ్చింది. దాంతో 805 పాయింట్లతో సూర్యకుమార్ యాదవ్ రెండోస్తానంలోనే నిలవాల్సి వచ్చింది. మహ్మద్ రిజ్వాన్, ఎయిడెన్ మార్క్‌రమ్, డేవిమలన్ వరుసగా 3,4,5 ర్యాంకుల్లో కొనసాగారు. వెస్టిండీస్‌తో ముగిసిన ఐదు టి20ల సిరీస్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్ ఆరుస్థానాలుపైకి ఎగబాకి 19వ స్థానంలోనిలిచాడు. చివరి టి20లో అయ్యర్ 40 బంతుల్లోనే 64 పరుగులుచేసాడు. ఈ సిరీస్‌లో మొత్తంగా 115 పరుగులు సాధించిన టీమిండియా యువ వికెట్‌కీపం బ్యాటర్ రిషబ్‌పంత్ 66వ స్థానంనుంచి 59వ ర్యాంకుకు చేరాడు. భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లి 528 పాయింట్లతో 32వ స్థానానికి పడిపోగా కెఎల్‌రాహుల్ 555 పాయింట్లతో 25వ స్థానంలోనిలిచాడు. ఇక భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 599 పాయింట్లతో 16వ స్థానంలో కొనసాగుతున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా లెగ్‌స్పిన్నర్ రవిబిష్ణోయ్ దుమ్మురేపాడు. వెస్టిండీస్‌తో టి420 సిరీస్‌లో ఎనిమిది వికెట్లు తీసిన ఆతడు ఏకంగా టాప్50లోకి చేరాడు. 481 పాయింట్లతో కెరీర్‌బెస్ట్ 44వ ర్యాంకు సాధించాడు. సిరీస్‌లో రెండోమ్యాచ్‌లో ఆరువికెట్లుతో రాణించినా విండీస్‌బౌలర్ ఒబెడ్‌మెకాయ్ 28వ స్థానంనుంచి 35వ స్థానానికి పడిపోయాడు. ఇక టీమిండియా పేసర్ హర్షల్‌పటేల్ విషయానికొస్తే ఒకస్థానం దిగజారి 28వ ర్యాంకుకు పడిపోయాడు. మరోఫాస్ట్‌బౌలర్ భువనేశ్వర్‌కుమార్ తొమ్మిదో ర్యాంకుకు దిగజారాడు. ఇలా ఉంటే ఆస్ట్రేలియా స్టార్‌జోష్ హేజిల్‌వుడ్ 792 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.



# నా కౌంట్‌డౌన్ మొదలైంది

## టెన్నిస్ తార సెరీనా విలియమ్స్

**న్యూయార్క్:** గెలిచితీరాలన్న లక్ష్యంతో టెన్నిస్‌కోర్టులో ప్రవేశించిన అమెరికా టెన్నిస్‌తార సెరెనా విలియమ్స్ 23 గ్రాండ్‌స్లామ్‌లను తన ఖాతాలో వేసుకుంది. అలా గెలుస్తూనే స్టెఫీగ్రాఫ్, క్రిస్ ఎవర్ట్, మార్టినా నవ్రాతిలోవా వంటి దిగ్గజాలను దాటేసింది. 2017లో రెండునెలల గర్భిణిగా ఆసీస్ ఓపెన్ సాధించింది. ఆమెకు 23వ టైటిల్‌గా ఆసీస్ ఓపెన్ నిలిచింది. మార్గరెట్‌కోర్టు దాటేందుకు యత్నించి అడుగుదూరంలోనే నిలిచింది. ఆసమయంలో ఆమె కుటుంబానికే ప్రాధాన్యం ఇచ్చింది. ఇపుడు ఈ 41 ఏళ్ల టెన్నిస్ దిగ్గజం ఆటకు వీడ్కోలు చెపుతోంది. వ్యక్తిగత జీవితం పిల్లలు ఈ రెండింటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాలని ఎప్పుడూ అనుకోలేదని, అది న్యాయం కాదని, కానీ నాకు ఇపుడు 41 ఏళ్లు. నేను ఏదో ఒకటి ఇవ్వాలి. నేనుగనుక ఒక అబ్బాయి అయితే ఇప్పుడే రిటైర్‌మెంట్‌గురించి ఆలోచించాల్సిన అవసరం ఉండేదికాదు. నాభార్య పిల్లల్ని కనేందుకు శారీరక శ్రమకు గురవుతుంటే నేను ఆటపై దృష్టిపెట్టి విజయాలు సొంతంచేసుకునేదాన్ని. టామ్‌బ్రాడీకంటే ఎక్కువ ఆడేదాన్ని. రిటైర్మెంట్ అన్న పదమే నాకు నచ్చదు. అది ఆధునిక పదంలా ఉండదు. వీడ్కోలుగురించి చాలారోజులుగా ఆలోచిస్తున్నా. జీవితంలో భిన్నదిశలో ప్రయాణించడానికి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వస్తుంది. ఆ సమయంలోనే చాలా కష్టంగా ఉంటుంది. నా కౌంట్‌డౌన్ మొదలైంది అంటూ తన వీడ్కోలుగురించి ఉద్వేగంగా స్పందించింది. రిటైర్మెంట్‌కు ఖచ్చితమైన గడువు చెప్పలేదు. యుఎస్ ఓపెన్‌లో పాల్గొంటానని చెప్పింది. ఇక కుటుంబపరంగాచూస్తే సెరెనా భర్త అలెక్సిస్ ఒహానియన్. ఆయన రెడిట్ సహ వ్యవస్థాపకుడు. 2017లో వారికి ఒక పాప ఒలింపియా జన్మించింది. టెన్నిస్ తర్వాత సెరెనా తన వెంచర్‌క్యాపిటల్ సంస్థపై ఫోకస్ పెట్టాలనుకుంటున్నది. దీనికి కింద మహిళలు, ఇతర వర్ణాలవారి వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది.

# ముంబయి ఇండియన్స్ రెండు విదేశీ జట్లకు పేర్లుఖరారు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో అత్యంత విజయవంతమైన టీమ్‌గా నిలిచినముంబయి ఇండియన్స్ ఇతర టి20 లీగ్‌ల్లో కొనుగోలు చేసిన రెండు జట్లకు పేరుపెట్టింది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ యుఎఇ క్రికెట్‌లీగ్‌తోపాటు దక్షిణాఫ్రికా లీగ్‌లోను ఫ్రాంచైజీలు కొనుగోలుచేసింది. ఈ రెండు జట్లకు ముంబై ఇండియన్స్ బ్రాండ్‌ప్రతిబింబించే పేర్లుపెట్టింది. యుఎఇలీగ్‌లో జట్టుకు ఎంఐఎమిరేట్స్, దక్షిణాఫ్రికాలో కొనుగోలుచేసిన ఫ్రాంచైజీకి ఎంఐకేప్‌టౌన్‌గా పేర్లుపెట్టింది. ఈసమాచారం ముంబై ఇండియన్స్ తన అధికారి ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటించింది. ఈరెండుజట్లకు స్వాగతం పలుకుతున్నామనే క్యాప్షన్‌తో ఒక ప్రకటన విడుదలచేసింది. ఫ్రాంచైజీల పేర్లతోపాటు అదే జెర్సీలను ఆటగాళ్లు ధరిస్తారని ప్రకటించింది. ముంబై ఇండియన్స్ జెర్సీ బ్లూ,గోల్డ్‌లతోకలిసిన దుస్తులే యుఎఇ, దక్షిణాఫ్రికా క్రికెట్ లీగ్‌లలో కొనసాగిస్తారు. నీతా అంబాని మాట్లాడిన వ్యాఖ్యలు కూడా ట్విట్టర్‌లో పోస్టుచేసారు. మా వన్‌ఫ్యామిలిలోకి సరికొత్త ఫ్రాంచైజీలు ఎంఐ ఎమిరేట్స్ ఎంఐ కేప్‌టౌన్‌ను స్వాగతించడం చాలా సంతోషాన్నిస్తున్నది.ఎంఐతో మాకు క్రికెట్‌కు మించిన అనుబంధం ఉంది. ఇక మా తాజా ఫ్రాంచైజీలు ఒకేనైతికతను అనుసరిస్తాయి. ముంబయి ఇండియన్స్ స్థాయిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళతాయని ఖచ్చితంగా నమ్ముతున్నానని ఆమె పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా క్రికెట్‌లీగ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కొనుగోలుచేసిన జోహాన్నెస్‌బర్గ్ ఫ్రాంచైజీకి జోహాన్స్‌బర్గ్ సూపర్‌కింగ్స్‌గా పేరుపెట్టింది. ఇదే అంశాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించింది.

# మీ ప్రేమతో నన్ను.. చంపేసేటట్టున్నారు!

## శిఖర్‌ధావన్ ఫన్నీ విడియో



**న్యూఢిల్లీ:** ఫన్నీ వీడియోలు తయారుచేయడంలో సీనియర్ క్రికెటర్ శిఖర్‌ధావన్‌కు మించినోళ్లు ఉండరు. ఎవరైనా తెలిసిన వాళ్ల ఇంటికి వెళితే వాళ్లచేసే అతిథి మర్యాదలు మామూలుగా ఉండవు. తిండిసమయంలో ఈ ప్రేమ మరింత ఎక్కువవుతుంది. మనం వద్దన్నా కూడా తినండి తినండి అంటూ వడ్డిస్తారు. తాజాగా ధవన్ ఇదే అంశాన్ని తీసుకుని ఒక ఫన్నీ విడియో తయారుచేసాడు. ధావన్ డైనింగ్ టేబుల్‌పై కూర్చుని ఉంటాడు. ఆతని ప్లేట్‌లో ఇప్పటికే రోటీలు, కర్రీలు, అన్నం కప్పు సలాడ్‌తో నింపేసారు. ధావన్ ఇంకా తినడం ప్రారంభించకముందే పక్కన ఇద్దరు సర్వర్లు వడ్డిస్తూనే ఉంటారు. ఈనేపథ్యంలో ధావన్ అరెభయ్యా ప్లేట్‌ఖాళీలేదు. కాసేపు ఆగండి అన్నాడు. కానీ ధావన్ మాటను లెక్కచేయని సర్వర్లు అరె మీ ప్లేట్‌లో చాలాఖాళీ ఉంది. ముందు మీరుతినండి అంటారు. దీంతో ధావన్ మీప్రేమ తగలయ్యా. తిండిపెట్టిపెట్టి నన్ను చంపేసేటట్లున్నారు అని కామెంట్‌చేసాడు. ప్రస్తుతం ఈ విడియో సోషల్‌మీడియాను షేక్‌చేస్తోంది.

# ఆసీస్ మహిళా కెప్టెన్ లాంగ్‌బ్రేక్

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియా మహిళా క్రికెట్‌టీమ్ కెప్టెన్‌మెగ్‌లానింగ్ సంచలన నిర్ణయం తీసుకుంది. నిరవధికంగా క్రికెట్‌కు బ్రేక్‌తీసుకోవాలని నిర్ణయించుకుంది. 30 ఏళ్ల మెగ్‌లానింగ్ తన నిర్ణయం వ్యక్తిగత కారణాలతో కూడుకున్నదేనని తన ప్రైవసీని మన్నించాలని అభ్యర్థించింది. ఆస్ట్రేలియా వుమన్స్ టీమ్‌కు అత్యధిక మ్యాచ్‌లు కెప్టెన్సీ వహించిన ప్లేయర్‌గా మెగ్‌లానింగ్ కొనసాగింది. ఆమెకు క్రికెట్ ఆస్ట్రేలియా మద్దతు ఇచ్చింది. తగినంతకాలం బ్రేక్‌తీసుకోడానికి కూడా అనుమతిచ్చింది. మెగ్‌లానింగ్ విరామం కావాలనికోరింది. ఆమెకు మేం మద్దతుగానిలుస్తాం. ఆమెకు కావాల్సినంత బ్రేక్ ఇస్తున్నాం. ఆమె గత దశాబ్దంలో ఆస్ట్రేలియన్ క్రికెట్‌కుఎనలేని సేవచేసింది. వ్యక్తిగతంగా జట్టుకెప్టెన్సీపరంగా అనేక విజయాలుసాధించింది యంగ్‌క్రికెటర్లకు రోల్‌మోడల్‌గా నిలిచింది. మెగ్‌కు అవసరమైన మద్దతు స్పేస్‌దొరికేలా మేం ఆమెకు చేయూతనిస్తామని క్రికెట్ ఆస్ట్రేలియా వుమన్‌క్రికెట్‌హెడ్‌షాన్ ఫ్లెగ్లర్ అన్నారు.అయితే మెగ్‌లానింగ్ ఎందుకుబ్రేక్ తీసుకుంటున్నదో మాత్రం చెప్పలేదు. యాషెస్ సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్, వన్డేప్రపంచకప్‌ట్రోఫీలుమెగ్లానింగ్ కెప్టెన్సీలోనే సాధించింది. మెగ్లానింగ్ టి20 ర్యాంకింగ్స్‌లో రెండోస్థానంలో ఉంది. వన్డేల్లో ఐదోస్థానంలో ఉంది.2010లో అరంగేట్రంచేసిన లానింగ్ 2014లో కెప్టెన్‌గా వచ్చింది. కెప్టెన్సీ సమయానికి ఆమెకు కేవలం 21 ఏళ్లే. అప్పటినుంచి లానింగ్ 171 మ్యాచ్‌లకు సారథ్యంవహించింది.

# వాణిజ్యం

# టెస్లాలో 6.9 బిలియన్ డాలర్ల షేర్ల అమ్మకం

**వాషింగ్టన్, ఆగస్టు 10:** అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్ఎక్స్, ప్రఖాత ఎలక్ట్రానిక్ కార్ల తయారీ కంపెనీ టెస్లా అధిపతిగా అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ ఇప్పుడు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ కష్టాల నుంచి గట్టెక్కడానికి టెస్లాలో తనకు ఉన్న వాటాల్లో కొంత మొత్తాన్ని అమ్ముకోవాల్సి వచ్చింది. దీనికి కారణాలు లేకపోలేదు. టాప్ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌తో న్యాయపోరాటం చేయాల్సి వచ్చినందున దానికి అయ్యే ఖర్చుల కోసమే ఈ షేర్లను విక్రయించినట్లు ఎలాన్ మస్క్ చెప్పారు. ఈ మేరకు తన అధికారిక ట్విట్టర్ అకౌంట్‌లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశారు. 6.9 బిలియన్ డాలర్ల విలువ చేసే టెస్లా షేర్లను విక్రయించినట్లు తెలిపారు. ట్విట్టర్‌తో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను అధిగమించడానికి దీన్ని వినియోగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. టెస్లాలో మొత్తంగా






ఎలాన్ మస్క్‌కు 155.04 మిలియన్ల షేర్లు ఉన్నాయి. అందులో ఈ మొత్తాన్ని విక్రయించాడు. టెస్లా షేర్లను అమ్ముకోవడం ఇది రెండోసారి. ఇదివరకూ ఆయన తన స్టేక్స్‌ను అమ్మాడు. దీనితో ఇప్పటివరకు టెస్లాలో తనకు ఉన్న వాటా విలువ 32 బిలియన్ డాలర్ల మేర తగ్గించుకున్నట్లయింది. 44 బిలియన్ డాలర్ల విలువ చేసే ట్విట్టర్ కొనుగోలు ఒప్పందాలను ఎలాన్ మస్క్ రద్దు చేసుకున్న విషయం విదితమే. ట్విట్టర్‌ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించినప్పటి నుంచీ ఎలాన్ మస్క్ దాని మీద అనేక రకాల కొర్రీలు పెడుతూ వచ్చారు. స్పామ్, ఫేక్ అకౌంట్ల వివరాలను అందచేయాలనీ ఆదేశించాడు. దీనిపై ట్విట్టర్ యాజమాన్యం నుంచి సరైన సమాధానం లభించినప్పటికీ, ఎలాన్ మస్క్ దాన్ని అంగీకరించలేదు. అవి తేలేంత వరకూ డీల్ ముందుకు వెళ్లదనీ ప్రకటిం చారు. కొద్ది రోజుల తర్వాత ఈ టేకోవర్ ఒప్పందాలను పూర్తిగా రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు.

## అన్నింటికీ ఇక ఒకే చార్జర్: కేంద్రం యోచన

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశంలో అనేక ఎలక్ట్రానిక్ కంపెనీల ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర గాడ్జెట్లు వినియోగంలో ఉన్నాయి. వటికి విద్యుత్ చార్జింగ్ తప్పనిసరి. అయితే ఒక్కో కంపెనీ ఒక్కో విధంగా చార్జర్‌లను రూపొందించడం తెలిసిందే. పైగా స్మార్ట్‌ఫోన్లకు, ట్యాబ్‌లకు, పవర్ బ్యాంకులకు, ఇతర ఎలక్ట్రానిక్ డివైస్‌లకు చార్జర్లు భిన్నంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర పరికరాలన్నింటికీ ఒకే చార్జర్ తీసుకురానుంది. దీనిపై చర్చించేందుకు కేంద్రం ఈ నెల 17న సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు వెల్లడించారు.



ఒక్కో డివైస్‌కు ఒక్కోచార్జర్ ఉండడం, తద్వారా దేశంలో ఇ-వేస్ట్ పెరిగిపోవడం వంటి సమస్యలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ఏక చార్జర్ విధానాన్ని తీసుకురానుంది. ఇటీవలే యూరోపియన్ యూనియన్ ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. 2024 నుంచి చిన్న ఎలాక్ట్రానిక్ పరికరాలకు కామన్ చార్జింగ్ ప్రమాణాలు అమలు చేయాలని సంకల్పించింది. అమెరికాలోనూ ఇలాంటి ప్రతిపాదనలే వినిపిస్తున్నాయి.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మిశ్రమంగా ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజులో అధిక భాగం అదే ధోరణి కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 35.78 పాయింట్లు నష్టపోయి 58,817.29 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 9.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. బలహీన డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.15 వద్ద ట్రేడయింది. టాటా స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్ సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగి సాయి. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, ఏసియన్‌పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో షుగర్ కంపెనీ లు ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఈ రంగంలోని షేర్లు ఇంట్రాడేలో బలరాంపూర్ చినీ మిల్స్ ఆరు శాతం, శ్రీ రేణుకా షుగర్స్ షేర్లు 7శాతం చొప్పున క్షీణించాయి.





## గోల్డ్ ఇటిఎఫ్‌ల్లో రూ.457 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** బంగారం ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (గోల్డ్ ఇటిఎఫ్)ల్లోకి పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ జులైలో నికరంగా రూ.457 కోట్లను గోల్డ్ ఇటిఎఫ్‌లు ఆకర్షించాయి. పోర్టుఫోలియో రీబ్యాలెన్సింగ్ ప్రణాళికలో భాగంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వంటి రక్షణాత్మక విభాగాల్లోకి మళ్లించడం కలిసొచ్చినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ యేడాది జూన్‌లో రూ.135 కోట్లు మాత్రమే వచ్చినట్లు మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ గణాంకాలు చెబుతున్నాయి. ఈ యేడాది జులై నాటికి గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి రూ.982 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 'యాంఫీ గణాంకాలను విభాగాల వారీగా పరిశీలిస్తే, బంగారాన్ని పెట్టుబడుల వైవిధ్య సాధనంగా చూసే



ధోరణి పెరిగింది. ఇన్వెస్టర్లు మార్కెట్ అస్థిరతలకు హెడ్జ సాధనంగా పరిగణిస్తున్నారు. వడ్డీరేట్ల పెంపు, రూపాయి పతనం వంటి అంశాలు గోల్డ్ ఇటిఎఫ్‌ల్లో పెట్టుబడులపై ప్రభావాన్ని చూపుతున్నాయి అని ఎల్‌ఎక్స్‌ఎంఇ వ్యవస్థాపకురాలు తెలిపారు.

## బ్యాంకు లాభాల్లో వృద్ధి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశంలోని మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.15,306 కోట్ల లాభాలతో మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. ఇది గతేడాది ఏప్రిల్-జూన్‌తో పోలిస్తే 9.2శాతం పెరిగింది. మొత్తం పన్నెండు బ్యాంకుల్లో ఎస్‌బిఐ, పిఎన్‌బిల లాభాలు తగ్గినప్పటికీ, మొత్తం బ్యాంకుల లాభాలు మెరుగ్గా నమోదయ్యాయి. ప్రభుత్వ బ్యాంకులు ప్రకటించిన త్రైమాసిక గణాంకాల ప్రకారం, గత యేడాది ఇదేసమయంలో 12 ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.14,013 కోట్ల లాభాలను నమోదు చేశాయి. వీటిలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియాలు తమ లాభాల్లో 7నుంచి 70 శాతం మధ్య తగ్గాయి. మిగిలిన తొమిది బ్యాంకులు 3నుంచి 117 శాతం వరకు లాభాలను నమోదు చేశాయి. ఇందులో అత్యధికంగా బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర 117 శాతం వృద్ధి సాధించగా, ఆ తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా 79 శాతం లాభాలను సాధించాయి. గతేడాది కంటే లాభాలు తగ్గినప్పటికీ, ఎస్‌బిఐ అత్యధికంగా రూ.6,068 కోట్ల లాభాలను చవిచూసింది. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎస్‌బిఐ వాటాయే 40శాతం కలిగి ఉంది. దీని తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా రూ.2,168 కోట్ల లాభాలను నమోదు చేసింది. మొత్తంగా 2021-22లో పన్నెండు ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు అంతకుముందు ఆర్థిక సంవత్సరం రూ.31,861 కోట్ల నుంచి రూ.66,539 కోట్లకు పెరిగాయి. ఇందులో సెంట్రల్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులు మాత్రమే నష్టాలను ప్రకటించాయి.





## ఐపిఒకు అవెలాన్ టెక్

**ముంబై, ఆగస్టు 10:** అవెలాన్ టెక్నాలజీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. దాదాపు రూ.1,025 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంట్లో రూ.400 కోట్లు తాజాగా ఇష్యూ కాగా, రూ.625 కోట్ల విలువైన షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. సమీకరించిన నిధుల నుంచి రూ.150 కోట్లను రుణాలు తిరిగి చెల్లించేందుకు ఉపయోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. జూన్ 2022 నాటికి కంపెనీకి రూ.312.27 కోట్ల రుణాలున్నాయి. మరో రూ.150 కోట్లను నిర్వహణ మూలధన అవసరాలకు వినియోగించనున్నారు.





ఐపిఒకి ముందు రూ.80 కోట్ల విలువైన ప్రైవేట్ ప్లేస్‌మెంట్ కూడా జరిగే అవకాశం ఉందని సంస్థ పేర్కొంది. జెఎం ఫైనాన్షియల్, డిఎఎం కేపిటల్ అడ్వైజర్స్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, నొమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ అండ్ సెక్యూరిటీస్ ఇండియా ఈ ఐపిఒకి లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. భారత్‌లోని సమగ్ర ఎలక్ట్రానిక్ తయారీ, సేవల కంపెనీల్లో అవెలాన్ టెక్ కూడా ఒకటి. అధిక విలువ కలిగిన ప్రెసిషన్ ఇంజినీరింగ్ ఉత్పత్తులకు కావాల్సిన సేవలను ఈ కంపెనీ అందిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.851.65 కోట్లు. క్రితం యేడాది నమోదైన రూ.695.90 కోట్లతో పోలిస్తే ఆదాయం గణనీయంగా పెరిగింది. నికర లాభాలు రూ.23.08 కోట్ల నుంచి రూ.68.16 కోట్లకు చేరాయి. ఎబిటా మార్జిన్ 9.58 శాతం నుంచి 11.6 శాతానికి చేరింది. ఆర్డర్ బుక్ విలువ రూ.857.87 కోట్ల నుంచి రూ.1,039.15 కోట్లకు పెరిగింది.

## ఇండోనేసియా కంపెనీలతో మస్క్ ఒప్పందం !

**వాషింగ్టన్, ఆగస్టు 10:** మైక్రో బ్లాగింగ్ దిగ్గజం ట్విట్టర్ నుంచి టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ న్యాయపరమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న విషయం విదితమే. అయితే సరే మస్క్ తన వ్యాపార కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో టెస్లా ఎలక్ట్రాక్ కార్ల లిథియం అయాన్ బ్యాటరీల్లో ఉపయోగించే నికెల్ కోసం ఇండోనేషియా ప్రాసెసింగ్ యూనిట్లతో 5 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలోని మొరోవాలీ కేంద్రంగా నికెల్ ప్రాసెసింగ్ కంపెనీలతో టెస్లా ఐదేళ్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండోనేషియా సీనియర్ కేబినెట్ మంత్రి తెలిపారు. టెస్లా లిథియం బ్యాటరీల్లో ఈ నికెల్ మెటీరియల్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎలాన్ మస్క్ ఇండోనేషియాలో టెస్లా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందా? అన్న ప్రశ్నలకు మంత్రి లుహూత్ పాండ్జెటన్ స్పందించారు. కార్ల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఆగస్టులో ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నట్లు వెల్లడించారు.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 103 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 125 |
| విత్ స్కిన్ | (with skin) | 181 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 206 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.